సంపుటము – I
నెం. 5

23 మార్చి, 1998,
సోమవారము,
(శక సం. 1920,
చైత్ర 12)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

	పేజీ నెం.
1. సభా కార్యక్రమము.	
వాయిదా తీర్మానముల అనుమతి గురించి ..	449
2. ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. ..	451
3. ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు. ..	472
4. ప్రకటన:	
శ్రీ బాలయోగి మరియు తదితరుల శాసనసభ సభ్యత్వానికి రాజీనామా – ఆమోదము. ..	497
5. జీరో అవర్ ..	497
6. అర్జీల సమర్పణ. ..	509

(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1998.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి:		శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ పి. చంద్రశేఖర్ శ్రీమతి కె. ప్రతిభాభారతి శ్రీ కర్రా సుబ్బారెడ్డి శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
కార్యదర్శి	:	శ్రీ ఎస్.డి.కమలాకర్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ శ్రీ ఎమ్.పెంచి. కేశవరావు
ఉప కార్యదర్శులు:	:	శ్రీ కె. తుల్జానందసింగ్ శ్రీ అహమద్ అతావుల్లా శ్రీమతి టి. అంజనీబాయి శ్రీ బి.వి. సత్యనారాయణ శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ ఖాజా మొయినుద్దీన్ శ్రీ ఆర్. భాస్కరన్ శ్రీ ఖైకూర్ రెహమాన్ అన్సారీ శ్రీ ఆర్. అంజయ్య శ్రీ సయ్యద్ అహమద్ శ్రీ ఎస్.వి. రామిరెడ్డి శ్రీమతి వి. జయకుమారి శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ పి. కాశిరాజు శ్రీ కె. హరినారాయణరావు శ్రీ పి. వెంకటరామారావు
షేష్ రిపోర్టర్	:	శ్రీ ఎస్. రాజ సదారామ్

సోమవారము, 23 మార్చి, 1998.

సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

సభా కార్యక్రమము
వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(ప్రతిపక్షానికి చెందిన సభ్యులందరూ లేచి ఒక్కసారిగా మాట్లాడడానికి ప్రయత్నించారు).

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి(ఖైరతాబాదు):- అధ్యక్షా, హైదరాబాదుకు కృష్ణానదీ జలాలను తీసుకువస్తామన్నారు. అడ్జర్న్‌మెంటు మోషను యిచ్చాం.

Mr. Speaker:- Yes, I have received your Adjournment Motion.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- హైదరాబాదుకు నీరు తేలేకపోతే చెప్పి పట్టుకోమన్నారు. వెంటనే డిస్కషన్ పెట్టండి. ఈ రోజే డిస్కషన్ పెట్టండి.

శ్రీ పి. నాగేశ్వరరావు(ఖమ్మం):- సార్, అడ్జర్న్‌మెంటు మోషను అనుమతించండి సార్.

Mr. Speaker:- Let me read out. I have received notice of Adjournment Motion from Sri P. Janardhan Reddy, Sri M. Kodanda Reddy, Sri Gade Venkat Reddy, Sri Kanna Lakshmi Narayana, Dr. D.L. Ravindra Reddy, Sri D.S. Redya Naik, Sri K.R. Suresh Reddy, Sri D. Nagender, Sri K. Ram Bhupal Reddy, Sri J.C. Diwakar Reddy, Sri Sompalli Sambaiah, Sri C.K. Jayachandra Reddy, Sri M. Sikhamani Sri T.Jeevan Reddy, Sri R. Venkat Reddy, Sri N. Venkata Ramaraju, Sri Gudibandi Venkat Reddy, Sri N. Varadarajulu Reddy, Sri K. Yanadi Reddy, Sri R. Damodar Reddy, Sri Devineni Rajasekhar. Sri G. Muddu Krishnama Naidu, Sri Gade Lingappa, Sri M. Narasimhulu,

Sri Kothakota Prakash Reddy, Sri P.V. Ranga Rao, Smt. N. Lakshmi Parvathi, Sri H. Appaiah Dora, Sri S. Madhusudhana Chary, Sri T.S.L. Naicker, Sri Asaduddin Owaisi and Sri Mumtaz Ahmed Khan with regard to diversion of Krishna Water to the Twin Cities to solve the acute drinking water problem It has been dis-allowed. You can discuss later.

Another Adjournment motion given notice of by Sri P. Nageswara Rao, Sri Ch. Rajeswara Rao, Sri K. Ramakrishna, Sri V. Satyanarayana, Sri Ch. Vittal Reddy, Sri M. Anjaneyulu, Sri D. China Mallaiah, Sri K. Subba Raju, Sri G. Yadagiri Reddy, Sri V. Appaiah, Sri G. Demudu and Sri M.B. Chowhan with regard to migration of several thousands of people from Ananthapur District due to prevailing severe drought conditions has been disallowed. You come under Rule 304. I will allow.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– రేపు క్వశ్చనవరు తర్వాత తీసుకోండి సార్·

మిస్టర్ స్పీకర్:– క్వశ్చనవరు తర్వాత జీరో అవర్ వస్తుంది· ఆ తర్వాత 304 Question No. 41(4683) is postponed at the request of the Member.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– వెంటనే డిస్కషన్ పెట్టండి సార్· షీటికి మాటిక్ ఫోస్టపోన్ చేస్తే ఎట్లా? ఈ రోజు కాకపోతే సెషన్ అయ్యేవరకూ డిస్కషన్‌కు రాదు· ఈ రోజే పెట్టండి·

Mr. Speakr:– It is already there on the Agenda. We fix a date and you can discuss it on that day. Today I can't.

శ్రీ డి· నాగేందర్(ఆసిఫ్‌నగర్):– నీళ్లకి యిబ్బంది అవుతోంది· నీరు తేకపోతే చెవి పట్టుకోమని మంత్రిగారు ఆనాడన్నారు·

మిస్టర్ స్పీకర్:– నేను చెప్పేది వినకుండా మాట్లాడితే ఎట్లా? మీకు మాట్లాడడానికి చాలా ఆపర్చ్యునిటీస్ వున్నాయి· స్పెషల్ డిస్కషన్ కావాలంటే రేపు పోస్ట్ చేస్తాను· Anyway, it has been decided in the BAC to take up the matter. Tomorrow I will allow it.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఈ రోజే పెట్టండి సార్·

Mr. Speaker:– Today I can't skip off the Question Hour.

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ పరిశోధన ప్రయోగశాలలు

42– *7093–సర్వశ్రీ పి· సుబ్బయ్య(పలమనేర్), షేతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం), రెడ్డి సత్యనారాయణ(మాడుగుల): మధ్యతరహా, పెద్దతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ పరిశోధనా ప్రయోగశాలలకు ఏ పనీ లేకపోయినా సిబ్బందిపై సాలీనా రూ·3·00 కోట్లు వెచ్చిస్తున్నారా;

(ఆ) అది నిరుద్యోగులకు పునరావాస కేంద్రంగా మారినదా;

(ఇ) అయినచో అందుపై ప్రభుత్వం తీసుకొనదలచిన చర్య ఏమి?

భారీ మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి(శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– (అ) లేదండీ·

(ఆ) లేదండీ·

(ఇ) ఈ ప్రశ్నకు,తావులేదు·

శ్రీ పి· సుబ్బయ్య:– అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం లేదన్నారు· అంటే ఇంజనీరింగు రీసెర్చి లేబరేటరీలు లేవా? ఒకవేళ వుంటే మేము అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలి· ఈ ప్రశ్న వేసిన ముఖ్య ఉద్దేశ్యం ఇంజనీరింగు రీసెర్చ్ లేబరేటరీస్‌లో ముఖ్యమైన పరికరాలు గతంలో కొన్నిలక్షల వీలువచేసేవి మాయం అయిపోయినట్లు అభియోగం ఉంది· 1992 నుంచి దానిమీద కరస్పాండెన్సు నడుస్తోంది· అందువల్లనే ఈ ప్రశ్న వేశాము· లేబరేటరీలో పరికరాలు మాయం అయినమాట వాస్తవమేనా? అయితే దానికి బాధ్యులైనవారిపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది? ఆ పరికరాలు ఏమయినాయి?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఈ విషయంలో పేపర్స్‌లో మూశాక ఎంక్వయిరీ వేయించిన మాట వాస్తవం· ఆ నివేదిక యింకా అందవలసివుంది· మార్చి నెలాఖరు వరకూ టైం బౌండు పీరియడ్ పెట్టుకుని అది రాగానే తగు చర్య తీసుకుంటాం·

శ్రీ ఎస్· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగు పరిశోధనా ప్రయోగశాలలు మొత్తం 13 వున్నాయి· ఇందులో అబ్జర్వర్సు ఒక లేబరేటరీ నుంచి మరొకదానికి బదిలీ అయ్యారు· అయిన సందర్భంలో వారు టూల్సు, యితర సామగ్రి అప్పగించి వెళ్లలేదు· యంత్రాలు టూల్సు అప్పగించకుండా వెళ్ళారు· నిజాంసాగరు, కిన్నెరసాని ప్రాజెక్టులో ఈ యొక్క యంత్రాలు అప్పగించలేదు· అందువల్ల గత 10 సంవత్సరాలుగా సిబ్బంది పనిలేకుండా కూర్చున్నారు· రూ·3 కోట్లు ఖర్చుచేస్తూ, వారికి పనిలేదంటే మంత్రిగారు లేదంటున్నారు· ప్లాడ్జిలిక్ లేబరేటరీ, ప్లాడ్రలాజికల్ లేబరేటరీలలో గత 10 సంవత్సరాల నుంచి నీళ్లు లేక పనిచేయడం లేదా? వేస్ట్ రీజినల్ రీసెర్చి వర్క్స్ ఎన్ని చేశారు? ఇందులో సెంట్రల్ గవర్నమెంట్‌వి ఎన్ని స్టేట్ గవర్నమెంటువి ఎన్ని? వారు

అక్కడ కూర్చుని క్షీతాలు తీసుకుంటున్నారు· మంత్రిగారు మాత్రం లేదంటున్నారు· గత 10 సంవత్సరాలుగా మొత్తం కొనుగోళ్ల వ్యవహారంపై ఎప్పుడైనా ఆడిట్ చేయించారా? చేయకపోతే దానికి కారణాలేమిటి?

9·10 ఉ· శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్ష, ఈ ల్యాబ్‌లో అనేకరకాలయిన పరిశోధనలు చేస్తున్నారు· గతంలో నోమశిల ప్రాజెక్టు కుడిఎడమ కాల్వల గురించి, స్వర్ణముఖి ప్రాజెక్టు ఆయకట్టుపైన, మొలవరం ప్రాజెక్టు శ్రీశైలం ప్రాజెక్టు మీద, పోలవరం వంటి అనేక ప్రాజెక్టులమీద, కృషిచేసి దేశంలోనే అత్యున్నతమయిన సంస్థగా పేరు పొందింది· ఏ ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టడానికయినా సాయిల్ టెస్టింగ్, మిషనరీ వంటి విషయాలలో అనుమానం వచ్చినాసరే ఈ ల్యాబ్స్‌కు రిఫర్ చేసి వారిచ్చిన సమాచారం ఆధారంగా తదుపరి కార్యక్రమాలు చేయడం జరిగేది· శ్రీరాంసాగర్ సంబంధించిన సిల్టేషన్‌లో, గాష్, నిజాంసాగరీకు సంబంధించిన సిల్టేషన్‌ల వంటి వాటి విషయంలో, వీరుచేసిన సూచనల ఆధారంగా వర్క్ తీసుకొన్నందున ఎ·పి·1·1, ఎ·పి· 111 ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు నుండి అనుమతి తీసుకోగలిగాము· ఇంకా కొన్ని ప్రమాదకరమయిన పరిస్థితులను కూడా నివారించుకోగలిగాము· ఇప్పుడు ఉన్న స్థితిలో ఆ ల్యాబ్ సక్రమంగా పనిచేయడం లేదని ప్రభుత్వం ఆలోచిస్తున్నది· దీనిమీద సమగ్రమయిన రిపోర్టు తెమ్మని చెప్పాము· దీనిని ఏ రకంగా ఆధునీకరించాలో, లేక ఏవిధంగా వాడుకోవాలో ప్రభుత్వ పరిశీలనలో వుందని తెలియజేస్తున్నాను·

శ్రీ ఆర్· వందేశేఖరరెడ్డి (వనపర్తి):– అధ్యక్ష, ఎ·పి· ఇంజనీరింగ్ రీసెర్చ్ ల్యాబ్‌లో పనిలేక చాలామంది ఉన్నారా అన్నదానికి లేదని అన్నారు· అందులో ఎంతమంది ఉద్యోగస్థులు ఉన్నారు? వారికి ఎడ్వకేట్ వర్క్ ఉందా? వారు ఇతర శాఖల పనులు కూడా అంగీకరిస్తున్నారా? ఉదాహరణకు గత సంవత్సరం వనపర్తి మునిసిపాలిటీకి సంబంధించి సాయిల్ టెస్టింగ్‌కు పంపితే ఇప్పటికి సంవత్సరం దాటింది· ఆ ఉద్యోగస్థులకు పనిలేదని పత్రికలలో వార్తలు వస్తున్నాయి· వారిని అడిగితే చాలినన్ని పరికరాలు లేవని అంటున్నారు· దీనిని ఇన్‌డిపెండ్ స్థాపించేయాలి· ఈ సంస్థకు మంచిపేరు ఉన్నదని అంటున్నారు· ఇప్పుడు చెడ్డపేరు రావడానికి కారణం ఏమిటి? ఇందులో ఎంతమంది ఎంప్లాయీస్ ఉన్నారు? దీనిపై ఎంత ఖర్చు చేస్తున్నారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్ష, 444 మంది ఎంప్లాయీస్ ఉండవలసి ఉండగా 297 మంది ఉన్నారు· ఇందులో వర్కింగ్ చార్జ్‌డ్ ఎంప్లాయీస్ ఎక్కువగా వున్నమాట వాస్తవం· ప్రధానపోస్టులు ఖాళీగా వున్నమాట కూడా వాస్తవం· ఇరిగేషన్ శాఖకు సంబంధించి మాత్రమే కాక ఇతర సంస్థల కార్యక్రమాలను కూడా తీసుకొంటున్నారు· దీనికి రూ·2·26 కోట్లు వార్షిక ప్రణాళికలో ఖర్చు చేస్తున్నాము· రూ·1·24 కోట్లు వార్షికేతర ప్రణాళికలో ఖర్చు చేస్తున్నామని తెలియజేస్తున్నాను·

శ్రీ రెడ్డి సత్యనారాయణ:– అధ్యక్ష, ఈ ఇంజనీరింగ్ రీసెర్చ్ ల్యాబ్‌లో అసలు పని లేదని అంటున్నారు· పరికరాలు కూడా ఎత్తుకొని పోయారని స్పష్టంగా తెలుస్తున్నది· పరికరాలు రాబట్టడానికి గట్టి చర్యలు తీసుకొంటారా? పరికరాలు వెంటనే తెప్పించే ఏర్పాట్లు చేస్తే దీనిని ఉపయోగించే చర్యలు తీసుకొంటారా? ఈ సంవత్సరం ఇరిగేషన్‌కు ఎక్కువ డబ్బు కేటాయించాము కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని దీనిని పునరుద్ధరిస్తారా?

శ్రీ కె· రామకృష్ణ(అనంతపూర్): అధ్యక్షా, మంత్రిగారు పూర్తి వివరాలు ఇచ్చారు· ఈ సంస్థలోని పరికరాలే కాకుండా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లోని అవుట్ డేటెడ్ మెషినరీ విలువ ఎంత? వీటి నిర్వహణ మెయింటెనెన్స్‌కు ఎంత ఖర్చు చేస్తున్నారు? ప్రభుత్వం ఒక పాలసీగా తీసుకొని వీటిని వేలంవేసి ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఉపయోగిస్తే ఎంత డబ్బు రావడానికి అవకాశం ఉందో తెలియజేస్తారా?

శ్రీ పి· జనార్దన్‌రెడ్డి:– అధ్యక్షా, పి·డబ్ల్యు·డి· సి·ఎం·సి· ధవళేశ్వరంలో ఉన్న వర్క్‌షాప్‌లను మూసివేయాలని నోటీసు ఇచ్చినందున కార్మికులు ఆందోళన చేస్తున్నారు ఇన్‌డెఫినిట్ నిరాహార దీక్షకూడా చేస్తున్నారు· ఈ మూడు కాకుండా ఇరిగేషన్‌కు సంబంధించిన పరికరాలు వేసే ఫ్యాక్టరీలు అంటే గేట్లు, బుల్‌డోజర్లు, క్రేన్లు తయారు చేసేవి చాలా ఉన్నాయి· వారు కూడా ఆందోళన చేస్తున్నారు· హైదరాబాదులోని పి·డబ్ల్యు·డి· వర్క్‌షాప్‌ను ఎత్తివేసి కమర్షియల్ కాంప్లెక్స్ కట్టి ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్మాలనే ప్రయత్నంలో వున్నారని తెలిసింది· దీనిపై మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– రెడ్డి సత్యనారాయణగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా బాధ్యులయిన వారిపై రివోర్టు రాగానే తగువర్య తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను· రామకృష్ణగారు అడిగిన దానికి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ మెషినరీ విషయంలో ఇప్పటివరకు జరిపిన వేలంలో రిలీజయిన ఎమవుంట్, చేయాల్సిన విధానం గురించి వారికి సమగ్రంగా సమాచారం అందజేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను· జనార్దనరెడ్డిగారికి సంబంధించి ఈ ప్రశ్నకు జీరో అవర్లో స్పష్టంగా చెప్పడం జరిగింది· ఏ వర్క్‌షాప్ క్లోజ్‌చేయడంలేదు· ఏ ఉద్యోగస్థుడినీ తీసివేయడం లేదు· ఎక్కడ పనిఉందో అక్కడకు రీస్ట్రక్చరింగ్ చేస్తున్నాము· ఎక్కడ పని ఉంటే అక్కడ వాడుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను·

విజయనగరం జిల్లాలోని షేపురుపల్లి మున్నగు గ్రామాలలో రక్షితనీటి సరఫరా పథకాలు

43–

*6625–శ్రీ గెడ్డ బాబూరావు(షేపురుపల్లి): పంచాయత్‌రాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విజయనగరం జిల్లాలోని షేపురుపల్లి, గరివిడి, గుర్ల గ్రామాలకు రూ·2·2 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించి 1·8·1994, శంకుస్థాపన చేసిన రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ఇప్పుడు విరమించిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు పథకానికి రూ·70 లక్షల విరాళమివ్వమని ప్రజలను అడిగిన విషయం వాస్తవమేనా;

(ఇ) తక్కువ వ్యయంతో ప్రత్యామ్నాయ త్రాగునీటి సరఫరా పథకాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఈ) అయినచో, అది ఎప్పటికి పూర్తవుతుంది?

పంచాయత్‌రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి(డా· కోడెల శివప్రసాదరావు):– (అ) లేదండి

(ఆ) వాస్తవ పరిపాలనా మంజూరులో గ్రామపంచాయతీ విరాళం రూ 50 లక్షలు·

(ఇ) ప్రత్యామ్నాయ గ్రామీణ నీటిసరఫరా క్రింద రూ·2·10 కోట్ల అంచనా వ్యయంతో షేపురుపల్లి, గరివిడి, కొండపాలెం, గెడ్డపువలస గ్రామాలకు వర్తింపచేస్తూ సమగ్ర రక్షిత నీటిసరఫరా పథకాన్ని మంజూరు చేయడమయింది

(ఈ) ఈ పథకాన్ని 1999, సెప్టెంబరునాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకోవడ మయింది·

శ్రీ టి· భద్రయ్య(పాలకొండ):– అధ్యక్షా, తమద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను· ఇందులో విజయనగరం జిల్లా, చీపురుపల్లి, గరివిడి, గార్ల గ్రామాలకు రూ· 2·2 కోట్ల అంచనా ఖర్చుతో ప్రతిపాదించిన రక్షిత మంచినీటి పథకానికి 1·8·1994 తేదీన శంకుస్థాపన చేసి వదిలివేసిన విషయం వాస్తవమా అంటే లేదని అన్నారు· రక్షిత మంచినీటి పథకం మంజూరు కాలేదా? శంకుస్థాపన చేశారా అంటే లేదని అన్నారు· వదిలి వేశారా అంటే లేదని అన్నారు· వదిలివేయకపోతే ప్రత్యామ్నాయంగా రక్షిత మంచినీటి పథకం ఇప్పుడు మంజూరు చేశారా? ముందువి విడిచిపెడితే ఇది కొత్త మంచినీటి పథకం అవుతుంది· 70 లక్షల మేరకు ప్రజలనుండి మీరు కంట్రిబ్యూషన్ అడిగారా? అని అంటే లేదని 50 లక్షలు గ్రామపంచాయతీని అడిగామని అన్నారు· దీనివలన మొట్టమొదట ఈ స్కీము ఉన్నట్లు అర్థం అయింది· శంకుస్థాపన చేసినట్లు అర్థం అయింది· గుజ్రాల్ గారి ప్రభుత్వం రద్దయిన తరువాత కేంద్రమంత్రి ఎర్రన్నాయుడుగారితో నేను కూడా ఆ రక్షిత మంచినీటి పథకం శంకుస్థాపనకు హాజరయిన విషయం మీదృష్టికి తెస్తున్నాను· ముందువున్న మంచినీటి పథకం ఇప్పటికి 4 సంవత్సరాలయినా పూర్తికాలేదు· రూ·2·2 కోట్లతో గతంలో మంజూరయిన పథకాన్ని రద్దు చేస్తూ ఇప్పుడు కూడా రూ·2·10 కోట్లతో మంజూరు చేస్తున్నారా అనేది అర్థం కావడం లేదు· వేసిన ప్రశ్నకు సరైన సమాధానం మంత్రిగారు ఇవ్వలేదని భావిస్తున్నాను·

డా·కోడెల శివప్రసాదరావు:– గౌరవసభ్యులు ఒకటి గమనించాలని కోరుతున్నాను· వారు వేసిన ప్రశ్నతో, శంకుస్థాపన చేసి వదిలివేశారు అన్నది వాస్తవం· ఒరిజినల్‌గా రూ·1·1 కోట్ల ఎస్టిమేట్‌తో 4 గ్రామాలకు చంపావతి రివర్ వాటర్‌ని సోర్స్ తీసుకొని శంకుస్థాపన చేశాము· తరువాత చంపావతి రివర్ వాటర్ సోర్స్ సరిపోదని రూ·1·5 కోట్లతో మరొక వాటర్ సోర్స్ ప్రతిపాదించిన తరువాత శంకుస్థాపన చేశాము· ఆ గ్రామాలకు ఉండే ఆదాయాన్ని బట్టి ఈ స్కీములో కంట్రిబ్యూషన్ అడుగుతాము· వారు రూ· 50 లక్షల కంట్రిబ్యూషన్ ఇస్తామని మొదట అన్నారు· తరువాత ఇవ్వలేమని చెప్పారు కాబట్టి కొంత ఆలస్యం జరిగింది· ఇటీవల డిసెంబరు 97న స్టేట్ లెవెల్ ఎడ్వయిజరీ కమిటీ మీటింగ్ పెట్టి రూ·2·2 కోట్లతో మంజూరుచేశాము· ఇది సెప్టెంబరు 99 వరకు పూర్తిచేస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను·

కడం ప్రాజెక్టుకు గండి

44–

*4601–శ్రీ కె· ఆర్· సురేష్‌రెడ్డి(బాలకొండ):– పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపగలరా:

(అ) 1996–97లో కడం ప్రాజెక్టుకు గండిపడిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, నష్టపు అంచనా ఎంత, ఆ ప్రాజెక్టు, కాలువల వ్యవస్థల నిర్వహణకై తీసుకున్న చర్యలెవ్వి?

పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి(శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– (అ) లేదండి· వరదల వల్ల వరద గేట్లకు కడం ఎడమల కాలువకు సిపెట్ 1·60, సిపెట్ 5·25 వద్ద మాత్రమే కొంత నష్టం వాటిల్లింది·

(ఆ) అంచనావేసిన నష్టం రూ·73·50 లక్షలు· దెబ్బతిన్న వరదగేట్లను, కాలువను రెండింటిని బాగుచేయడమైనది·

9·20 ఉ· శ్రీ కె·ఆర్· సురేష్‌రెడ్డి:– స్పీకర్ సర్, కడం ప్రాజెక్టు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు – ఇవన్నీ నిర్లక్ష్యానికి అదర్శంగా మిగిలిపోయిన ప్రాజక్టులు· The Kadam Project is one of the most neglected projects. It was set up in most backward areas. ఇది ఆదిలాబాదు డిస్ట్రిక్ట్‌కు సంబంధించిన ప్రాజక్టు· ఇటువంటి ఇబ్బందులు రావడం ఇది మొదటిసారి కాదు· అనేక సందర్భాలలో కెనాల్స్ బ్రీచ్ కావడం, it has almost become a tradition. ఈరోజు my question to the Government is that ఫ్లడ్ గేట్స్ బ్రీచ్ అయ్యాయని అన్నారు· అందుకుగల కారణాలు ఏమిటి? మెయిన్‌టినెన్స్ గ్యాంటుకూడా ఆ ప్రాజెక్టుతకు లేని కారణంగా ఆ గేట్లు కొలాప్స్ అయిన మాట వాస్తవమేనా? రెండవ ప్రశ్న కడం ప్రాజెక్టుకు సంబంధించిన క్యాచ్‌మెంట్ అంతా డీప్ ఫారెస్టు ఏరియా· ఆ ఇన్‌ఫ్లోస్ మానిటర్ చేయడానికి ఎటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేని మాట వాస్తవమేనా? రాబోయే రోజులలో ఇన్‌ఫ్లోస్ మానిటర్ చేయడానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తారా? ఈ ప్రాజక్టు బ్రీచ్ అయినపుడు, కెనాల్స్ బ్రీచ్ అయినపుడు ఆ కమాండ్ ఏరియా క్రింద ఆదిలాబాదు, కరీంనగర్ జిల్లాలలో చాలాచోట్ల పంట నష్టం జరిగినమాట వాస్తవమేనా? వారికి ఇంతవరకూ పంట నష్టానికి నష్టపరిహారం ఇవ్వనిమాట వాస్తవమేనా? ఇవ్వకపోతే నష్టపరిహారం చెల్లిస్తారా?

ఈ కెనాల్–బ్రీచ్ అయిన తరువాత ఆ రోజు సి·ఎల్·పి· డెలిగేషన్ జనార్ధనరెడ్డిగారి నాయకత్వంలో ఆ ప్రాజెక్టును విజిట్‌చేయడం జరిగింది· ఆ తరువాత ముఖ్యమంత్రిగారిని కలిసి సి·ఎల్·పి· తరఫున ఆ ప్రాజెక్టుకొరకు సమగ్రమైన పథకాన్ని తయారుచేయాలని ఒక నివేదిక కూడా ఇవ్వడం జరిగింది· దానిపైన ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, అనుకోని వరదలవల్ల డ్యాం మొత్తమంతా ఓవర్‌ఫ్లో అయింది· తద్వారా క్రెస్ట్ గేట్స్ కెనాల్స్ బ్రీచ్ అయిన మాట వాస్తవం· అన్ని టీమ్స్ కంటే ముందు ముఖ్యమంత్రిగారు వెళ్ళినమాట వాస్తవం· గతంలో ఆ ప్రాజక్టు నిర్లక్ష్యాలకు గుర్తైన మాట కూడా వాస్తవం· ఇది 1958లోని ప్రాజక్ట్· ఇది బ్రీచ్ పడేదాకా నిర్లక్ష్యం చేసినమాట కూడా వాస్తవం· ఏ ప్రభుత్వాలున్నా, ఏ పాలకులున్నా దాని ముఖము కూడా చూడని మాట వాస్తవం· ఫస్ట్ టైమ్ కెనాల్స్ కాని, క్రెస్ట్ గేట్స్‌కాని ఎంత నష్టం జరిగిందో పరిశీలించి రైతులను ఆదుకున్న మాట వాస్తవం· ఇన్‌ఫ్లోస్‌కు సంబంధించి, మానిటరింగ్ వుందా లేదా అనేది అడిగారు· దానిని పరిశీలించి యంత్రాంగాన్ని ఏర్పాటుచేస్తాము· నష్టపోయిన రైతాంగానికి రిలీఫ్ మిజర్స్ కూడా గౌరవసభ్యులకు తెలియజేస్తాను·

శ్రీ కె·ఆర్· సురేష్‌రెడ్డి:– ఇప్పుడు ఏదైతే నష్టం జరిగిందో దాని అంచనాల గురించి చెప్పారు· రాబోయే రోజులలో ఈ నష్టాలు జరగకుండా కెనాల్ సిస్టమ్ మాడర్నైజ్ చేయడంలో దానికి ఎంత నిధులు కేటాయించారు, ఏ హెడ్ క్రింద కేటాయించారు, ఎప్పటిలోగా పూర్తిచేస్తారు?

శ్రీ బి· జీవన్‌రెడ్డి(జగిత్యాల):– గౌరవ మంత్రిగారు ప్రాజక్టు క్రెస్ట్ గేట్ల రిపేర్లగురించి కాని, కాల్వల మరమ్మతు గురించి కాని నిధులను కేటాయించడం జరిగిందని చెప్పడం జరిగింది· కాని మెయిన్‌గేట్లు తెరవకపోవడంవల్ల సడెన్ ఓవర్‌ఫ్లోతో గోదావరిలో నీరు పెరగడంతో ఆదిలాబాదు, కరీంనగర్ జిల్లాలలోని రైతాంగం కోట్లాది రూపాయల పంట నష్టపోవడం జరిగింది· రైతులకు సకాలంలో సరియైన సహాయక చర్యలు అందకపోవడం వల్ల న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది· హైకోర్టులో వారి పిటిషన్ పెండింగులో వుంది· గేట్లను సరైన సమయంలో ఎత్తకపోవడంవల్ల కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాలలో నష్టపోయిన పంటల గురించి అంచనాలు వేశారు· అవి మీ దగ్గర వున్నాయి· దయచేసి రైతులను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను·

శ్రీ జక్కా వెంకయ్య(అలూరు):– అధ్యక్ష, ఈ క్రెస్ట్ గేట్లను ఓపెన్ చేయనందు వల్ల తెగిపోయిందని అన్నారు· ఇట్లానే ఆంధ్రరాష్ట్రంలో అనేక ప్రాజక్టుల క్రెస్ట్ గేట్లున్నాయి· వాటినన్నిటినీ ఇప్పటికైనా అత్యవసర పరిస్థితులలో ఎత్తడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందా? క్రెస్ట్ గేట్లు లేనప్పుడు దానికి బాధ్యత ఎవరు అనేది తేల్చాలి· ఆదిలాబాదు జిల్లా ప్రాంతంలో ఎంత పంట నష్టం జరిగింది· రైతులకు ఎంత నష్ట పరిహారం ఇచ్చారు? గవర్నమెంటువల్ల నష్టపోయారు కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి· రైతులకు ఎంత నష్టపరిహారం ఇచ్చారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– క్రెస్ట్ గేట్లకు సంబంధించిన ఈ వ్యవహారంలో ఎంక్వైరీ చేశాము· బాధ్యులైన ఆఫీసర్లను సస్పెండ్ చేశాము· రిపేర్లకు నిధులను శాంక్షన్ చేశాము· పనులు పూర్తి చేశాము· నీరు ఇచ్చాము· పంట పండించుకున్నారు· జీవన్‌రెడ్డిగారు అడిగినదానికి రిలీఫ్ మెజర్స్‌కు సంబంధించి, రెవిన్యూ శాఖపరంగా ఏమి చర్యలు తీసుకున్నారో, వాస్తవాలు నా దగ్గర లేదు· రెవిన్యూ మినిష్టర్‌గారిని అడిగి ఏమేమి రిలీఫ్ ఇచ్చారో, రిలీఫ్ అందిందో లేదో అదే వారిని అడిగి తెలుసుకుంటాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్ష, క్రెస్ట్ గేట్లు సమయానికి ఎత్తకపోవడంవల్ల, నీరు ఓవర్‌ఫ్లో అయి పంట నష్టం జరిగింది· జనానికి కూడా నష్టం జరిగింది· ఎమర్జన్సీ క్రెస్ట్ గేట్లు ఎత్తడానికి ఇప్పుడైనా ప్రొవిజన్ పెట్టారా? ఎందుకంటే దానివల్ల ప్రజలకు ఎంతో ఇబ్బంది కలుగుతోంది· ఇప్పటికి రు·73·50 కోట్లు అంచనా వేయడం జరిగిందని ఆన్సర్ ఇచ్చారు· ఇందులో ఎంత ఖర్చుపెట్టారు? ఈ విధంగా రైతులు ఇబ్బంది పడిన తరువాత దానిమీద ప్రభుత్వానికి మేము రిప్రజంటేషన్ ఇచ్చినా చర్యలు తీసుకోకుండా ఊరుకోవడం జరిగింది· రైతులు ఎంత నష్టపోయారు? ఉద్యోగులను సస్పెండ్ చేశామని అంటున్నారు· ఎంతమందిని సస్పెండ్ చేశారు, బాధ్యులైన అధికారులెవరు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– జక్కా వెంకయ్యగారు మాట్లాడుతూ అటువంటి పరిస్థితులు మరెక్కడా రాకుండా· మాడమని చెప్పారు· ఆ రకంగానే జనరేటర్లను మెయిన్‌టెనెన్స్ కాని, క్రెస్ట్ గేట్ల గ్రీజింగ్, కలరింగ్ చేయించడానికి రు·132·00 కోట్ల మీడియం మరియు మేజర్ ప్రాజక్టులకే కేటాయించాము· ఈ వేసవికాలంలోనే ప్రాజక్టులన్నింటికీ – జనరేటర్ల గ్రీజింగ్, మెయిన్‌టినెన్సు చేయమని నిధులను కేటాయించాము· పనులు పూర్తి అవుతున్నాయి· సుధీష్‌రెడ్డిగారు దీనికి సంబంధించి శాశ్వత పరిష్కారం

కావాలని అడిగారు· ఇది కొత్త ప్రాజక్టు కాదు కాబట్టి ఎ·ఐ·బి·పి·వారు ఒప్పుకోలేదు· ఎ·పి·ఆర్·ఇ·పి· క్రింద ఆ ప్రాజక్టును పెట్టడం జరిగింది· ప్రభుత్వం ఆ దిశలో పయనిస్తోంది·

జనార్ధనరెడ్డిగారు రైతులకు ఇచ్చిన రిలీఫ్ గురించి అడిగారు· ఆ విషయం రెవిన్యూ మినిస్టర్ గారితోమాట్లాడి వర్యలు తీసుకుంటాము·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– సస్పెండ్ అయిన అధికారులెవరో చెప్పండి·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఎస్·ఇ· నుంచి క్రిందిస్థాయి ఉద్యోగులందరిని బాధ్యులుగా నిర్ణయించి సస్పెండ్ చేయడం జరిగింది·

Mr. Speaker:– Question No. 45(4260) is postponed at the request of the Member.

మల్కాజ్‌గిరి పురపాలక సంఘ పరిధిలో పట్టణేతరుద్యమ్మెన లేఔట్లు

46–

*4998–సర్వశ్రీ డి· విజయరామారావు(గజ్వేల్), షేతంశెట్టి వెంకటేశ్వరరావు, పి· చందర్‌రావు(కోదాడ్), సి· కృష్ణయాదవ్(హైమాయత్‌నగర్), ఇ· పెద్దిరెడ్డి(ఖుర్శం కె· టిక్షం (బూర్గంపహాడ్), వై· కిష్టారెడ్డి(కల్వకుర్తి), బి· జనార్ధన్(జిన్నారం), ఎస్· విశ్వనాధం (బుగ్గారం), పి· కనకసుందరరావు(తాడేపల్లిగూడెం):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మల్కాజ్‌గిరి పురపాలక సంఘం సఫిల్‌గూడలోని సర్వే నెం· 303/1, 344, 345లు అదే గ్రామంలోని సర్వేనెం· 49,50,51,55లు, మౌలాలీలోని సర్వే నెం·342/1, మల్కాజిగిరిలోని సర్వేనెం· 472, మల్కాజిగిరిలోని సర్వే నెం· 249, 250లలోని భూములను పట్టణేతరుద్యంగా లేఔట్లుగా మార్చిన విషయం వాస్తవమేనా; అయినచో వివరములేవి;

(ఆ) సదరు సర్వే నెంబర్లలో పట్టణ భూగరిష్ఠ పరిమితి శాసనాలను పాటించారా; అయినవో, దానికి సంబంధించిన వివరాలు ఏవి?

మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి (శ్రీ బి· సత్యనారాయణమూర్తి): (అ) అవునండీ, సదరు సర్వేనెంబర్లలోని కొంత ప్రాంతంలో రాళ్లుపాతి కొన్నిప్లాట్లకు సరిహద్దులను ఏర్పాటుచేశారు· కొన్నిపాట్లలో సింగిల్‌రూం నిర్మాణాలు వెలిశాయి· వైన పేర్కొన్న సదరు సర్వేనెంబర్లలోని ప్లాట్లను కొనుగోలు చేయరాదని వైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ పత్రికా ప్రకటనద్వారా ప్రజలను హెచ్చరించింది· పాతి ఉన్న రాళ్లను తొలగించడానికి, అనధికార నిర్మాణాలను తొలగించడానికి మునిసిపాలిటీ వర్యలు చేసుకోవడం ప్రారంభించింది·

(ఆ) సదరు సర్వే నెంబర్లలో వైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ ఎటువంటి లేఅవుట్లను ఆమోదించలేదు· అందువల్ల, ఈ దశలో వైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ మునిసిపాలిటీ పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టాలను పాటించే ప్రశ్న ఉత్పన్నంకాదు·

Dr. G. Vijayarama Rao:- During the period of upgradation of Malkajgiri Gram Panchayat in 1991, the then Executive Officer handed over 199 lay-outs to the Municipal Corporation for regularisation as per the HUDA norms. Most of the lay-outs were subjected to the HUDA norms. There were no civic amenities likek parks, roads, drains etc. Therefore, I would like to know from the Hon'bl Minister for Municipal Administration whether all these survey numbers were also included among the 199 lay-outs submitted to the HUDA by the then Gram Panchayat. In recent times, many people are resorting to duplicate lay-outs in Malkajgiri Municipality and some of them have even constructed houses. Later, regarding dupe lay-outs, tha authorities of Malkajgiri Municipality have made a complaint with the police authorities after rejecting them. The Police authorities have also booked several cases against the municipal officials. In this connection, I would like to know from the Government, whether all these survey numbers are also included in the complaint, if so, by what date they will be cleared?

9:30 ఉ· శ్రీ బి· సత్యనారాయణమూర్తి:– గౌరవసభ్యులు విజయరామారావుగారు చెప్పినట్టు మల్కాజ్‌గిరిలో 11 అన్ అధరైజ్డ్ లేఅవుట్స్ గుర్తించడం జరిగింది· వాస్తవంగా 137 లే అవుట్స్ మునిసిపాలిటీలో 85 లే అవుట్స్, గ్రామపంచాయతీలో వచ్చాయి· వారు అడిగిన 5 కూడా రెగ్యులరైజ్ చేయలేదు· వారు మొత్తం అడిగారు మల్కాజ్‌గిరిలో 5 లే అవుట్స్ మాత్రమే గుర్తించడం జరిగింది· మిగతా అమోదించలేదు· చర్య ఏమి తీసుకున్నారని వారు ప్రశ్నించారు· మొత్తం 137 లేఅవుట్స్‌లో 53 రెగ్యులరైజ్ చేయడం జరిగింది·

శ్రీ పి.హెచ్· వితల్‌రెడ్డి (వర్ధన్నపేట):– అసలు ఒరిజినల్ పట్టాదారు ఎవరు? పట్టణ భూగరిష్ట పరిమితి క్రింద ఈ భూములను తీసుకున్నారా లేదా? ఆ వివరాలు స్పష్టంగా చెప్తమనండి· ఇది ఒక సఫిలీగూడాకే పరిమితం కాదు· అనేక ప్రాంతాలలో ఇలా ఉన్నాయి· అసలు అనుమతి లేకుండా లేఅవుట్స్ వేస్తున్నారు· అందులో భవన నిర్మాణాలు చేస్తున్నారు· వారి మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు·

శ్రీ బి· సత్యనారాయణమూర్తి:– భూగరిష్ట పరిమితి పట్టణంక్రింద అన్నారు· యు·ఎల్·సి· క్లియరెన్స్ లేకుండా మేము లేఅవుట్ డిక్లేర్ చేయము· యు·ఎల్·సి· క్లియరెన్స్ తీసుకున్న తరువాత మాత్రమే అవి రెగ్యులేట్ చేయడం జరుగుతుంది· పట్టాదారు ఎవరని అడిగారు· సర్వే నెం· 303 లేఅవుట్‌లో శ్రీమతి యశోద, సర్వే నెం· 314, 315లో శ్రీ నారాయణమూర్తి అండ్ అదర్స్ సర్వే నెం· 342లో లక్ష్మినారాయణ అండ్ అదర్స్, సర్వే నెం· 49,50,51,55లో రాజయ్య అండ్ అదర్స్ సర్వే నెం· 249,

250 లో మాన్సూర్ బేగమ్ అండ్ అదర్స్, సర్వే నెం· 420/3 లో లక్ష్మీనారాయణ అండ్ అదర్స్, అన్‌ఆథరైజ్డ్ లేఅవుట్స్ వేసినవారిమీద చర్యల గురించి వారు అడిగారు· ఈ విషయంలో వెంటనే పత్రికలద్వారా ప్రకటనలు వేస్తున్నాము· మా డిపార్ట్‌మెంట్ ద్వారా అక్కడున్న రాళ్ళు అన్నింటిని తొలగించడం, అక్కడ మళ్ళీ నిర్మాణాలు జరగకుండా నిరోధించే చర్యలు తీసుకోవడం జరుగుతుంది·

శ్రీ ఎం· కోదండరెడ్డి(ముషీరాబాద్):– అధ్యక్ష్, పంచాయత్ లేఅవుట్ కాని, మునిసిపాలిటీ లేఅవుట్‌కాని మంజూరు చేసేటప్పుడు విధిగా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిశీలనకు పోవాలి· వారి అనుమతి కావాలి· అనేక సందర్భాల్లో సమన్వయం లోపించడం వల్ల మున్సిపాలిటీలకు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీవారి దృష్టికి రాకుండా ఉంది· అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో మున్సిపాలిటీలూ దానినే లెక్క చేయడం లేదు· దానిని అసలు వారు ఖాతరు చేయడం లేదు· ఈ విషయంలో అనేక సందర్భాల్లో సూచనలు చేశాము· ఈ విషయంలో మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే, హైదరాబాదు మెట్రోపాలిటన్ ఏరియా చుట్టుపక్కల ఉన్న మున్సిపాలిటీలకు సంబంధించి, మల్కాజ్‌గిరి మున్సిపాలిటీకి సంబంధించి ఎన్ని లేఅవుట్స్ గతంలో ఇచ్చినవి పెండింగ్‌లో ఉన్నాయి? అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఎన్ని క్లియరెన్స్ ఇచ్చింది· ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ ఎం·ఎ· గఫూర్(కర్నూల్):– మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో "పాతికున్న రాళ్లను తొలగించడానికి, అనధికార నిర్మాణాలు తొలగించడానికి మున్సిపాలిటీ చర్యలు తీసుకోవడం ప్రారంభించింది" అని అన్నారు· అసలు ఎప్పుడు నోటీసుకు వచ్చింది· ఇప్పుడు ఇర్రెగ్యులర్‌గా వేసిన లే అవుట్స్ తెలియకుండా వేశారని అన్నారు· అసలు ఎప్పుడు వారి నోటీసులోకి వచ్చింది· రాళ్లను తొలగించడానికి ఎంత సమయం కావాలి· అసలు తొలగించడం జరుగుతుందా? ఇది కేవలం మల్కాజ్‌గిరి సమస్య కాదు· మొత్తం అన్ని అర్బన్ ఏరియాస్‌లో టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టరేట్‌వారు అందరూ కరప్టెడ్· ఎవరు ఏ ప్లాట్ ఎలా కావాలంటే అలా అప్రూవ్ చేసే మెకానిజం అవకాశం అక్కడ ఉంది· మంత్రిగారు దయచేసి దానిని సంస్కరించే విధంగా ఒక ఫ్లాన్స్‌షేలో పంచాయత్‌లతో, అర్బన్ ఏరియాలతో మాస్టర్‌ప్లాన్ చేయడానికి దానిని భవిష్యత్తుగా అమలుచేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి(కార్వాన్):– ఈ ల్యాండ్ సీలింగ్ వారి అనుమతి తీసుకున్నప్పుడు హుడాలో కొన్ని ప్లేస్ లేఅవుట్స్ శాంక్షన్ అయినా, సెక్రటేరియట్‌లో ఉన్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో సదరు ప్లేస్‌లో క్లియరెన్స్ కాకుండా ఉన్నాయి· దాదాపు వందలాది ప్లేస్‌లు అలా ఉన్నాయి· ఈ విధంగా ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్‌కి కారకులుగా ప్రభుత్వం బాధ్యత వహించాలి· కాబట్టి ప్రభుత్వంలో ఉన్న పెండింగ్ ప్లేస్‌లు ఉంటే సెక్రటేరియట్‌లో క్లియర్ చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది?

శ్రీ బి· సత్యనారాయణమూర్తి:– కోదండరెడ్డిగారు మాట్లాడుతూ వి వి మున్సిపాలిటీలలో ఎన్నెన్ని అన్ అథరైజ్డ్ లేఅవుట్స్ ఉన్నాయని అడిగారు· ఎల్·బి·నగర్‌లో 16 అన్ అథరైజ్డ్ లేఅవుట్స్, మల్కాజ్‌గిరిలో 11, రాజేంద్రనగర్‌లో 13, ఆల్వాల్‌లో 24, శేరిలింగంపల్లిలో 15, కుతుబుల్లాపూర్‌లో 18, కాప్రాలో 10, ఉప్పల్‌కలాన్‌లో 10, కూకట్‌పల్లిలో 20 అంటే మొత్తం 9 మున్సిపాలిటీలలో 135 అన్‌అథరైజ్డ్ లేఅవుట్స్‌ని గుర్తించడం జరిగింది· గ్రామపంచాయత్‌లలో 85 ఉన్నాయి· మొత్తం లేఅవుట్స్‌లో ఎంత మంది మీ వద్దకు వచ్చారని వారు అడిగారు· ఎన్ని రెగ్యులరైజ్ చేశారని అడిగారు· 80 మంది మావద్ద అన్ అథరైజ్డ్‌గా గుర్తింపు పొందిన తరువాత హుడాని అప్రోచ్ అయ్యారు·

అందులో 53 దరఖాస్తులు పరిశీలన చేసి ఏదయితే మాస్టర్ ప్లానులో రూల్స్ ప్రకారంగా, యు·ఎల్·సి· క్లియరెన్స్ చేసుకొని ప్లాన్ ప్రకారంగా ఉన్నాయో 53 దరఖాస్తులను పరిశీలన చేయడం జరిగింది· గఫూర్‌గారు మాట్లాడుతూ, అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్నారు· లేఅవుట్స్ రెగ్యులరైజ్ చేయడంలో ఇబ్బందులున్నాయని అన్నారు· వాటిపై ఏమి చర్యలని అడిగారు· వాస్తవంగా ఎవరయితే అన్‌అథరైజ్డ్ లేఅవుట్స్ వేసి రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి వెళ్ళి, మా దృష్టికి తీసుకురాకుండా అమ్మకాలు జరపడం జరుగుతోంది.. అక్కడ అమాయకులు మోసపోవడం జరుగుతోంది· ఈ విషయంలో ముఖ్యమంత్రిగారి వద్దే సమావేశమయినప్పుడు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌ని మా డిపార్ట్‌మెంట్ సరదు యాక్ట్‌ని అమెండ్ చేయవలసిందిగా కోరడం జరిగింది· హుడాలో లేఅవుట్ ప్లానింగ్ అస్తవ్యస్తంగా ఉందని అన్నారు· దానిమీద ముఖ్యమంత్రిగారు ఒక పాలసీని అసెంబ్లీలో ప్రవేశపెడతారు· దానిని త్వరలో ఫైనలైజ్ చేస్తాము· డిస్క్రిషనరీ పవర్స్ లేకుండా ఒక పద్ధతి ప్రకారంగా నేరుగా అప్రూవల్ తీసుకునే విధంగా త్వరలో ప్రవేశపెడుతున్నాము· బద్దంబాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ, సెక్రటేరియట్‌లో పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ విషయం ప్రస్తావించారు· వాస్తవంగా 247 దీనికి సంబంధించిన ఫైల్స్ ఉండగా, గత రెండు మాసాలలో 200 ఫైల్స్ క్లియర్ అయినాయి· 40 ఫైల్స్ యు·ఎల్·సి· సర్టిఫికెట్ కోసం, క్రింది క్లారిఫికేషన్స్ కోసం ఉన్నాయి· ఎల్·ఎస్·ఐ ఫైల్స్ కొద్దిగా పెండింగ్‌లో ఉన్నాయి· ఈ రోజు 4 గంటలకు ముఖ్యమంత్రిగారితో సమావేశం ఉంది· సమావేశం తరువాత పాలసీ ప్రకారంగా త్వరలో ఆ పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయడం జరుగుతుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను·

9·40 ఉ· | శ్రీ పి· కనకసుందరరావు:– మల్కాజ్‌గిరి చుట్టుప్రక్కల అక్రమ లే అవుటులు ఉన్నాయని మంత్రిగారు ఒప్పుకొంటూ వీటికి సంబంధించి చర్యలు తీసుకొనే నిమిత్తం ఒక చట్టాన్ని తీసుకురావడం జరుగుతుందని చెప్పారు· ఆ చట్టాన్ని ఈ సమావేశాల్లో తీసుకువస్తారా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను·

శ్రీ డి· నాగేందర్(ఆసిఫ్‌నగర్):– అధ్యక్షా, జంటనగరాలలోనూ, చుట్టుప్రక్కల మునిసిపాలిటీలలో అక్రమ లే అవుట్‌ల గురించి మంత్రిగారు చాలా లెంథీగా సమాధానం చెప్పారు· కానీ నిర్దిష్టంగా ఎటువంటి చర్యలు తీసుకొంటారో తెలియజేయలేదు· ఒక నోటి మాదిరిగా లెంథీ స్పీచ్ ఇచ్చారు·

(అంతరాయం)

ఈ అక్రమ లే అవుట్‌ల విషయంలో ఎటువంటి చర్యలు చేపడతారు? ఏ రకంగా ఇటువంటివి రాకుండా అరికడతారు? మంత్రిగారు కాంక్రీట్‌గా సమాధానం చెప్పాలి· ఇక్కడ ఉన్న సభ్యులందరూ నమ్మేవిధంగా చెప్పమని కోరుతున్నాను·

శ్రీ పి· రామస్వామి(మహారాజ్‌గంజ్):– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ అక్రమ లే అవుట్స్ విషయమ్మీద యాక్షన్ తీసుకొంటామని చెప్పారు· కాని ఎవర్నైతే అమాయక ప్రజలు మోసపోయారో వారి గురించి ఆలోచించడం లేదు· వారి గురించి ఏమి పరిష్కారం చేస్తారో తెలియజేయమని అడుగుతున్నాను·

శ్రీ బి· సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ కనకసుందరరాజుగారు మాట్లాడుతూ ఈ చట్టాన్ని ఎప్పుడు తీసుకువస్తారని అడిగారు· ఈ చట్టవిషయమ్మై రెవిన్యూ శాఖవారిని సంప్రదించి రెవిన్యూ మంత్రితో మాట్లాడాల్సిన అవసరం ఉంది· ఇల్లీగల్ లే అవుట్స్ గురించి నాగేందర్ చెప్పారు· వారు కూడా మాకు సూచనలు ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను· ఇల్లీగల్ లే అవుట్లను రిజిస్టర్ చేయవద్దని రిజిస్ట్రేషన్ శాఖ వారిని కోరాము· అంతేకాక మా కమీషనర్, ఇల్లీగల్ లే అవుట్లు కల ప్రాంతాలలోని బోర్డులను, రాళ్లను తీసివేయడం జరుగుతోంది· ఇల్లీగల్ లేఅవుట్లు కల సర్వే నెంబర్ల లోని స్థలాన్ని కొనవద్దని ప్రజలకు చెపుతున్నాము· ఇంకా చట్టాన్ని అమెండ్‌చేయాల్సిన అవసరం ఉంది· అక్రమ లే అవుట్లు చేసేవారిపై రాబోయే రోజుల్లో చట్టపరమ్మైన చర్యలు తీసుకోవాలని మా శాఖ ఆలోచిస్తోంది· కట్టదిట్టమ్మైన చర్యలు తీసుకొని అక్రమ లే అవుట్లు భవిష్యత్తులో రాకుండా చేస్తామని తెలియజేస్తున్నాను·

శ్రీ పి· రామస్వామి:– అధ్యక్షా, అనాధరైజ్డ్‌గా ఈ అక్రమ లే అవుట్‌లు సృష్టించి స్థలాలు అమాయక ప్రజలకు అమ్మారు· ప్రజలు కొనుగోలు చేయడం జరిగింది· మరి వీరి సంగతి ఏమిటి? తెలియజేయాలని కోరుతున్నాను·

శ్రీ బి· సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, రెసిడెంట్స్ అందరూ కలిసి ఒక అసోసియేషన్‌గా ఏర్పడి వారు రెగ్యులరైజ్ చేయమని వస్తే రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది· ఈ అసోసియేషన్ రూల్స్ ప్రకారంగా వాడావార్ని దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నాను·

శ్రీ ఎన్· నర్సింహారెడ్డి(నల్గొండ):– అధ్యక్షా, కొంతమంది ఫార్మ్‌హౌస్ పేరిట పర్మిషన్స్ తీసుకొని లే అవుట్స్ వేసి స్థలాలు అమ్ముతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ఇంతకుముందు మంత్రిగారు మాట్లాడుతూ ఎన్నో చర్యలు చేపట్టి అక్రమ లే అవుట్ల విషయంలో చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు· ఈ తీసుకొన్న చర్యలద్వారా ఏమ్మైనా ప్రగతి సాధించారా? చెప్పాలని కోరుతున్నాను·

శ్రీ బి· సత్యనారాయణ మూర్తి:– ఫార్మ్ హౌస్‌ని లే అవుట్లుగా మారిస్తే కూడా అది అనాథరైజ్డ్ లే అవుట్ అవుతుంది· లే అవుట్ నార్మ్స్ మరియు ఫార్మ్ హౌస్ నార్మ్స్ వేరు వేరు· నేను ఇంతకు ముందు చెప్పిన 131 అక్రమ లే అవుట్స్‌లో వారు చెప్పేది కూడా ఇంక్లూడ్ ఉంటుందని అనుకొంటున్నాను· యు·ఎల్·సి· క్రింద వచ్చేవి మా పరిధిలోకి రావు· యు·ఎల్·సి· క్లియరెన్స్ ఉంటేనే మేము లే అవుట్స్‌కి పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను·

Mr. Speaker:– Question No. 47(6390) will be taken-up later.

TAX EXEMPTION TO CHOCOLATE COMPANY

48-

*7041-(Z)-Q.-Sarvasri P. Janardhan Reddy, M. Kodanda Reddy, Gade Venkata Reddy (Parchur), D.L. Ravindra Reddy (Mydukur), Kanna Lakshmi Narayana(Pedakurapadu), J.C. Diwakar reddy (Tadipatri), D. Nagender, E. Pratapa Reddy (Atmakur) and N. Venkata Rama Raju(Kaikalur):- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact that the Government have been given tax exemption of Rs.5 crores to a Chocolate Company in the State during 1995-97;

(b) if so, the name of the Chocolate Company; and

(c) the reasons therefor?

Minister for Major Industris (Sri Basheeruddin Babu Khan (a) No, Sir, Sales Tax deferment, (not exemption) was granted

(b) M/s. Lotus Chocolate Company Limited located in Medak District.

(c)The production of Cocoa is picking up in the country. Keeping in view the State and Central Government's Policy of encouraging agro-based and food processing industry, and also keeping in view of the export potential of such products, the State Level Committee and the Commissioner of Industries recommended to the State Government grant of industrial incentives to such industries. The Government then decided to extend the State incentive to Cocoa based industry with the condition that such products should have I.S.I. certification/AGMARK/FPO mark. Thus Cocoa based industries with above specification, including Lotus Chocolate Company Limited became eligible for Sales Tax deferment.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్ర ఆర్థికపరిస్థితి కొంత బాగాలేదన్న ఉద్దేశ్యంతో కిలో రెండు రూపాలయ రీయ్యం ధరను పెంచడం జరిగింది· జన్మభూమి పనుల నిమిత్తం ప్రజలనుండి కాంట్రిబ్యూషన్ వసూలుచేయడం జరుగుతోంది·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– పాయింట్‌కి రండి. ప్రశ్న వేయండి.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:– 1995-97లో రాష్ట్రంలోని ఒక చాక్‌లెట్ కంపెనీకి ప్రభుత్వం రూ.5.00 కోట్ల పన్ను మినహాయింపు ఇచ్చిన మాట వాస్తవమా? అని ప్రశ్నిస్తే మినహాయింపు కాదు అన్నారు. అయితే పన్ను విధించడాన్ని ఎన్ని సంవత్సరాలకు నిలిపివేశారు? అలా ఎన్నికోట్ల రూపాయలకు మినహాయింపు ఇవ్వడం జరిగింది. ఈ చాక్‌లెట్ ఫ్యాక్టరీ మాజీ ఎం.పి. శ్రీమతి శారదదని తెలిసింది? అది వాస్తవమా? దేశంలో కోకో ఉత్పత్తి పుంజుకొంటున్నదన్నే, వ్యవసాయాధారిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహించాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ విధానాన్ని దృష్టిలో ఉంచుకొని అట్టి ఉత్పత్తుల ఎగుమతి అవకాశాలను కూడా దృష్టిలో ఉంచుకొని అట్టి పరిశ్రమలకు పారిశ్రామిక ప్రోత్సాహకాలను మంజూరు చేయవలసినదిగా రాష్ట్రస్థాయి కమిటీ, పరిశ్రమలశాఖ కమీషనర్ రాష్ట్రప్రభుత్వానికి సిఫారసు చేశారని సమాధానంలో తెలిపారు. అలా ఎన్ని పరిశ్రమలకు కమీషనరు సిఫార్సు చేశారు? ఎంతమందికి సిఫార్సుచేస్తే ఎన్ని పరిశ్రమలకు ఇటువంటి సేం ఇవ్వడం జరిగింది? అసలు ఎగ్జమీప్షన్ ఇవ్వడానికి ప్రావిజన్ ఉందా? ఈ చాక్‌లెట్ ఫ్యాక్టరీ మాజీ ఎంపి. శ్రీమతి శారదగారిది అవునా కాదా? తెలియ జేయాలని కోరుతున్నాను.

Sri Basheeruddin Babukhan:– Speaker Sir, the original promoter of that company is Mr. Vijaya Raghavan Nair of Hyderabad and Smt. Sarada as mentioned by the Hon'ble Member, is also one of the Shareholders to the extent of 25%. Presently the company is being run by Sri Doraiswaamy, N.R.I.. who is residing in Malasia. As the company was running in huge financial losses, it was taken over by Sri Doraiswamy in the eyar 1977. In terms of incentives an amount of Rs.15.00 lakhs under NSII scheme was given to many industries. As per the recommendation made by the State Level Committee comprising of Managing Directors of APDIDC, APIDC, APSFC, IDBI, the Lotus Chocolate Company Limited was brought from negative list to positive list and accordigly in the year 1995, exemption for deferment of Sales Tax, to the tune of Rs.5.20 crores have been given. This is one of the units which comes under food processing.

Keeping in view the State and Central Government's Policy the then Rajive Gandhi Government had set up a separate Minister for Food Processing for encouraging agro based and food processing industry and also export potential of such products. Keeping in view the recommendation made by the State Level Committee in the year 1991 the Government has

brought the Lotus Chocolate Company Limirted from ineligible list to eligible list. The deferment of sales tax comes around Rs.5.20 crores and this has to be collected from that industry after expiry of 10 years period from the date of giving of exemption.

Sri Gade Venkat Reddy:- The answer given by the Minister is that the Industries Department has recommended in the year 1991 and after evaluation in the year 1995, an exemption was given to this industry. Our allegation is that the exemption of deferment of Sales Tax to the tune of Rs.5.20 crores was given to this industry just because Smt. Sharada, Ex-M.P. was the promoter of this industry. When you said that this company was sick, how can the Government give such an exemption to such a sick industry like this? How far it is justifiable? Only to help your people you have given this exemption. It is very irregular. When are you going to collect this amount from them? I would like to know.

Sri Basheeruddin Babukhan:- The deferred of Sales Tax can be collected from that industry afrer expiry of 10 years, from the date of issue of deferment orders. I am sorry, that this unit is not a sick unit, it is running huge financial losses, therefore they could not sustain.In view of the State and Central Governments' Policy to encourage agro-based and food processing industries in the country and also in view of the recommendation made by the State Level Committee the Government has brought this unit from ineligible list to eligible list in the year 1993 and the Government took some time and issued orders for deferment of sales tax. It is not a loss to the Government. It does not also go to the account of the Company, they have to repay back to the Government after ten years period. In order to encourage agro-based industries, various schemes have been formulated and G.Os. have been issued modifying the Government schemes.

9-50 ఉ· | డా·డి·ఎల్· రవీంద్రారెడ్డి:- సార్, ఇది చాలా ముఖ్యమైన విషయము·

I would likr to know that how many Cocoa based industries were given exemption or deferment of Sales Tax. The Hon'ble Minister in his answer said that the State Level Committee on Promotion of Industries has recommended. My question is

when this Committee met? When has it recommended? Lastly Sir, when did the Commissioner of Industries recommend for deferment of Sales Tax. రాష్ట్రంలో దాదాపు 1400 కొట్ల రూపాయల సేల్స్‌టాక్స్ రూపేణా ప్రజలపై వేయబడింది· ఏ ఏ పరిశ్రమలకు ఎంతెంత కట్టాలనీ చెప్పినదీ మాకు వారు తెలియజేయాలి· వారినీ ఆ విషయం చెప్పమనండి· 1400కోట్ల రూపాయలు పేద వాడిపై సేల్స్ టాక్స్ రూపేణా వేయడం, ఏ విధంగా ఎంతెంత వేశారన్నది సభముందు వుంచ మనండి·

Mr. Speaker:- I cannot prolong the same question any longer. Please take your seat.

Dr. D.L.Ravindra Reddy:- Otherwise, let the information be placed before the House, Sir.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఆ విషయాలకు సంబంధించి అంశాలను టేబుల్‌మీద పెట్టి మనండి·

(Interruptions)

Sri Kanna Lakshminarayana:- Let the Hon'ble Minister takek his own time to place the information before the House.

Sri Basheeruddin Babukhan:- Speaker Sir, this particular industry has registered with the District Industries Centre in the year June,1991. With a view to avail incentives under various schemes, the company has registered and the process started thereafter and they have applied for deferment of Sales Tax in December, 1992. The whole process took a lot of time. To promote such industries in the State, the Government took a decision to give exemption. I am not blaming any Government. Not only this particular company, there are many more industries like this who availed such incentives from the Government. If the Hon'ble Members desire to know the names of other industries which were exempted from deferment of Sales Tax, I am ready to supply them a written statement.

Mr. Speaker:- You please supply the list of industries which have availed such incentives, to the Members.

(Interruptions)

The Minister has sufficiently answered. What more you need. He has categorically told evrything.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇండస్ట్రీస్‌కొరకు 1991లో అప్లై చేశారు. 1993లో పొడక్షను వచ్చింది. మరి మంత్రిగారు 1991 నుంచి పొడక్షను మొదలైంది అంటున్నారు. ఇది ఎలా సాధ్యమవుతుంది. మంత్రిగారు హౌస్‌ను తప్పుతోవ పట్టిస్తున్నారు. 1400 కోట్ల రూపాయల సేల్స్‌టాక్సును వేయడం జరిగింది అంటున్నారు. మీ ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్ ప్రభుత్వం, ప్రజల గవర్నమెంట్, ప్రజలవద్దకు పాలన, జన్మభూమి అంటూ యిన్ని రకాలుగా చెపుతున్నది. అలా అంటూ కిలో రెండు రూపాయల బియ్యం పథకం 3.50 రూపాయలకు పెంచారు. మద్యపాన నిషేధం అంటూ పెట్టి, డబ్బులు లేవంటూ, ఆర్థిక యిబ్బందులు అంటూ దానిని ఎత్తివేశారు. ఆర్థిక ఇబ్బందులు అంటున్నారు. ప్రజలచేత పనులు చేయించుకుంటున్నారు. ఏది ఏమైనా ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు వారికి కావలసిన ఎం.పి.లకు, ఎం.ఎల్.ఏ.లకు వారి బంధువులకు ఎగ్జంప్షన్స్ యిప్పించుకుంటున్నారు. ఇంకా రెండున్నర సంవత్సరాలకాలం ఉంది. నా మనవి ఏమంటే ఈ రోజు 1400కోట్ల రూపాయలు అన్యాయంగా పేదలపై పన్నులుగా వేస్తున్నారు. ఏ విధమైన పద్ధతిలో చేశారో, దాని జి.ఓ.ను సభకు యివ్వమనండి. హౌస్‌లో పెట్టమనండి.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– మీరు ఎగ్జంప్షన్ ఎప్పుడు యిచ్చారు?

Sri Basheeruddin Babukhan:- The Government do not have any motive behind it. The whole procedure started in 1991. Then it was not our Government, but it was the other Government. After expiry of 10 years period, the amount will be paid back to the Government in lumpsum.

10.00 గం. The Government is a continuous process. They have given permission. After all it is not something given away; that is the money to be returned. It is a deferment of payment. Nothing is lost by the Government. It is something done to encourage the industry to have investment in our State.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, 1991లో అప్లికేషన్ పెట్టినారు. 1992లో కమిటీ మీట్ అయి శాంక్షన్ చేశారు. 1993లో స్టార్టు అయినది అన్నారు. We are not disputing it. Deferment of payment of sales tax was given in the year 1995. పాయింటు ఏమిటంటే That is the crux of the problem. How the Government gave deferment of the payment of sales tax in 1995? ఏ ప్రాబ్లమ్ లేకుండా 1991లో అప్లికేషన్ పెట్టినారు 1993లో స్టార్టు అయినది అంటే What are the reasons? సెపరేట్ క్వశ్చన్ అన్నారు మీరు. ఇది ప్రభుత్వ దృష్టికి రావాలని మనవిచేస్తున్నాను.

It is in C. & A.G. Report that Rs.1200 to 1400 crores exemption were given in respect of sales tax. 1995లో ఏ కారణాలవల్ల డెఫర్‌మెంటీ ఇవ్వవలసివచ్చిందో చెప్పమనండి. That is the main issue. 1991లో రీడిస్ట్రిక్షన్, 1992లో అప్లికేషన్, 1993లో స్టార్టు అయినది. 1995లో ఎందుకు ఎగ్జెంప్షన్ ఇవ్వాలండీ? What are the reasons? What made them to give exemption of sales tax?

Mr. Speaker:- Under what circumstances the incentive was given? That is the question put.

Sri Basheeruddin Babukhan:- Sir, in the main answer I have given the reasons. It is only to encourage the food processing industry that is given.

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- హౌస్‌లో లీస్టు పెడతామని అన్నారు కదా?

Sri Basheeruddin Babukhan:- Sir, I have already pointed out. First of all eligibility was given to such industries in the State. There are so many industries which were eligible.

(Interruptions)

Mr. Speaker:- You can discuss it white discussing Industries Demand or you can raise it in so many other ways. I have no time.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ లోటస్ చాక్‌లేటు కంపెనీకి సుమారు 1400 కోట్ల రూపాయలు సేల్స్‌టాక్స్ నిలుపుదల చేయడం జరిగింది. వ్యాపార్ కమిటీ రికమెండ్ చేసింది అంటున్నారు. వ్యాపార్ కమిటీకి ఏ విధంగా చేసింది? ఏమి రికమెండ్ చేసింది? మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఎగ్జెంప్షన్ పద్ధతి తప్పు అని చెబుతున్నాను. ఛీసిఫీద హౌస్ కమిటీ వేయండి. అన్ని విషయాలు బయటకు వస్తాయి. ఏ విధంగా ఇచ్చారో? ఎందుకు ఇచ్చారో అన్నీ బయట పడతాయి.

Mr. Speaker:- Minister for Majoro Industries, are you for House Committee?

Sri Basheeruddin Babukhan:- No, Sir. There is no question of appointment of House Committee. I have made the Government's position very clear. How it hass started, where it has gone, why we do it and under what criteria we give everything is given.

(Interruptions)

Mr. Speaker:- Hereafter single supplementary. Already it is 10.00 a.m. Please cooperate with the Chair. Question No. 6890.

(Interruptions).

I will close the Question Hour. It is already 10.00 a.m. If you want, I will close the Question Hour. The Hon'ble Minister is not for the House Committee. I don't permit. Already I have crossed 10.00 a.m.

(Interruptions)

You will get several opportunities. Please take your seats. They have not agreed for the House Committee. Please save the time. You are all Floor Leaders. Why do you waste the time of the House? I will close the Question Hour then.

(Interruptions)

Now, Zero Hour. I have to close according to my time. You can raise at the appropriate time.

(Interruptions)

Minister for Major Industries, are you for any enquiry?

Sri Basheeruddin Babukhan:- No, Sir. I have given every bit of information. This is not the only industry which gets incentive, Sir.

(Interruptions)

Mr. Speaker:- No, I cannot help. Government is not willing. You can raise during the discussion on the Demands. You cannot prevent the Question HOur. Please take your seats. If the Government is not coming forward, I cannot help. You cannot stick on to only one issue. Please take your seats.

(Interruptions)

What is your protest? But don't go into the details.

10-10 ఉ. | శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా ఈ రోజు మేము వేసిన ప్రశ్నలో సిన్నేటి, తెలుగుదేశం పార్టీ ఎక్స్ ఎం.పి.కి సంబంధించిన లోపస్ ఫాక్‌లెట్ కంపెనీకి ప్రభుత్వం రూ.5 కోట్లు మినహాయింపు ఇచ్చిందని చెప్పటం జరిగింది.

ఈ రోజు రాష్ట్ర ప్రజలు త్యాగంచేయటానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు· పేదల కోసమంటూ మీరు ప్రత్యేకంపెట్టిన రూ·2·00ల కిలోబియ్యం పథకం రూ·3·50 చేశారు· సంపూర్ణ మద్య నిషేధాన్ని ఎత్తివేశారు·

Mr. Speaker:- What is this? It is not Budget discussion. I cannot permit. Do whatever you want to do. I cannot permit like this.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- వ్యాటెస్ట్ చేసే అధికారం మాకు ఉంది కదా!

Mr. Speaker:- You speak on the question. You protest on the question.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ప్రజలను పీడించి వసూలుచేసిన డబ్బు ముఖ్యమంత్రి తనకు కావలసిన వారికి, తెలుగుదేశం పార్టీకి కావలసిన వారిని, పార్టీ ఎం·పి·లకు వారికి బంధువులకు ఇస్తూపెద్దయెత్తున అవకతవకలకు పాల్పడుతున్నారు· రూ·1400 కోట్లలో కూడా అవకతవకలు జరిగాయి అని ఫేర్‌మ్యాన్నప్పటికీ హౌస్ కమిటీ వేయనందుకు నిరసనగా, ఈ ప్రభుత్వం ప్రజల డబ్బు· లూటీచేస్తున్నందుకు నిరసనగా మేము మా పార్టీతరపున వాకౌట్ చేస్తున్నాము·

(అనంతరం కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌరవసభ్యులు వాకౌట్ చేశారు·)

Mr. Speaker:- Do you want to say anything, Minister for Major Industriess?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, this is a very funny thing. They want the State to take the retrograde step instead of industrialising the State, creating employment and generating wealth. They are coming against even the schemes that they formulated when they were in the Government. This is very funny.

Sri Basheeruddin Babukhan:- Speaker Sir, it is very unfortunate that the Congress Members have left the House in protest. They have every right to protest. But there is nothing that the Government has to hide. It is a very small company with Rs.6.7 crores. Today we have companies running above Rs.100 crores also. We give incentives. There is nothing extraordinary in this. This is happening since 1971. Besides this is a joint venture of APIDC. They have also recommended because they are also interested to see that the company survives and gets profits. APIDC also gets something on their

investment. All this is to promote the industry, but not just because Mrs. Sharada is one of the directors. She is not the main Director. I already said one Mr. Vijayaraghava Nair is the main promoter.

శ్రీ పి. నాగేశ్వరరావు(ఖమ్మం):– గత ప్రభుత్వంవారు ఏదో చేశారు కాబట్టి మేము కూడా ఇప్పుడు అదే చేస్తామని చెప్పడం సబబు కాదు. నష్టాలలో ఉన్న కంపెనీకి రూ.5 కోట్లు నిలుపుదల చేయటంపై ఇక్కడ కాగ్ రిపోర్ట్ కూడా ఉంది. ఈ విధంగా నిలుపుదలలు చేయటంవలన ప్రభుత్వ ఆదాయం ఎంతో పోతుందని ఆ రిపోర్ట్ చెబుతున్నాయి. ఇది అనుమానానికి దారితీస్తుంది. కనుక అపార్థాలకు, అనుమానాలకు తావివ్వకుండా అపోజిషన్ లీడర్స్‌తో వారి వద్ద ఒక మీటింగ్ పెట్టిస్తే బాగుంటుంది.

శ్రీ పి. రామయ్య(నిడుమోలు):– పన్ను మినహాయింపు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ఇచ్చుకుంటూ పోయేదా. అందులో యూనిఫార్మిటీ ఏమైనా ఉందా? ఈ విధగా నిలుపుదల చేసినటువంటి కేసులు ఇంకా ఎన్ని ఉన్నాయి? లిస్ట్ మాకు ఇవ్వండి. ఎవరికి ఏ రూల్ ప్రకారంగా చేశారు? ఇవన్నీ అపార్థాలకు, అనుమానాలకు దారితీసే విధంగా ఉంది కాబట్టి ఫోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి(కార్వాన్):– మన రాష్ట్రం పేద రాష్ట్రం. ఒక పేద రైతుకు రూ.5,000 అప్పుఇచ్చి అతని వద్దనుండి ఆ డబ్బు ముక్కుపిండి వసూలు చేయటం వలన వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఏ ప్రభుత్వంలో అయినా రాయితీలు ఏ విధంగా ఇస్తున్నారో తెలియచేయాలి. ఆ డబ్బు వసూలు చేయటానికి ఆర్థిక మంత్రి అశోక్ గజపతిరాజుగారిని ఒక అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయమనండి, అప్పుడు మేము కూడా సలహాలు ఇస్తాము.

శ్రీమతి ఎన్. లక్ష్మిపార్వతి(పాతపట్నం):– ప్రతిపక్ష నాయకులు ఒక అభియోగం లేక వాస్తవం సభ దృష్టికి తేసుకువచ్చారు. దానిని ఫ్యూష్ చేయటానికి సిద్ధంగా ఉన్నారు. రూ.14 కోట్ల ప్రజాధనాన్ని వసూలుచేసి ప్రభుత్వం రూ.5 కోట్లు మినహాయింపు ఇవ్వటం జరిగింది. ప్రతిపక్ష సభ్యులమందరం దానిమీద వాస్తవం తెలియాలి అని కోరుతున్నాము. చిత్తశుద్ధి ఉన్నప్పుడు కమిటీవేయటంలో తప్పేమిటి? ప్రతిపక్ష నాయకులతో ఒక కమిటీవేసి విచారణ జరిపించండి.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి(వనపర్తి):– టాక్స్ కలెక్షన్ ఇంతవరకు ఎంతమందికి నిలుపుదల చేశారు అనవసరమైన విషయాలద్వారా కన్‌ఫ్యూజ్ కాకుండా ఒక పాలసీ ఉంది కాబట్టి అది అందరికీ అర్థమయ్యే విధంగా ఎక్స్‌ప్లెయిన్ చేసే రీతిలో వర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Sri Basheeruddin Babukhan:- Sir, there is a misunderstanding. Hon'ble Member, Smt. Lakshmiparvathi has said that we are collecting sales tax, depriving people of their money by way of collection of tax and then passing it on to a company like Lotus. In deferment of sales tax, no tax is collected by the company....

శ్రీ పి. రామయ్య:– డ్రెవర్ చేస్తున్నారండి. ఆన్సర్ చెప్పటం లేదు.

Mr. Speaker:- Do you want to have a meeting of the Floor Leaders?

Sri Basheeruddin Babukhan:- Sir, as my colleague has just now said, if the Chair so desires, they can discuss the whole incentives policy. They are welcome to do that. Number of companies are enjoying this incentive.

Mr. Speaker:- Do you want to have a meeting?

Sri Basheeruddin Babukhan:- If you so desire, then I don't have any objection.

Mr. Speaker:- It is left to the Government.

Sri Basheeruddin Babukhan:- Sir, they cannot discuss one company. The entire gamut of companies and incentives and also deferment of sales tax should be discussed. If they want that, they can discuss.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, there is confusion on this issue. We are not going to hide anything. I have no objection to invite them for a meeting. There is no problem on that score. We will discuss the whole gamut of incentives. There is no problem on that. We will take care of their advice. We will also request their cooperation for the development of the State. There is no problem. We will have a meeting Sir.

Mr. Speaker:- Q.No. 49(6890) and 50(6169) Postponed at the request of the concerned Member.

పోలీస్ కంప్లెంట్ అథారిటీ ఏర్పాటు

47–

*6390–సర్వశ్రీ పి. బ్రహ్మయ్య(రాజంపేట), కె. భీరశివారెడ్డి(కమలాపురం):– హోంశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపగలరా:

(అ) పోలీసు అత్యాచారాలపై విచారణ జరుపడానికి ఒక పోలీసు కంప్లెంట్ అథారిటీని ఏర్పాటు చేయవలసిందిగా కేంద్రప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో పోలీసులు ప్రజల పట్ల అనుచితంగా ప్రవర్తించడం, అమానుషమైన దౌర్జన్యాలకు పాల్పడడం, వేధించడం, అవినీతికి పాల్పడడం, ప్రజల ఫిర్యాదులపై ప్రతిస్పందించకపోవడం, ఎఫ్.ఐ.ఆర్.ను సక్రమంగా నమోదుచేయకపోవడం లాంటి సందర్భాలలో, పి.సి.ఏ.కు విన్నవించుకొనడానికి ప్రజలను అనుమతిస్తారా;

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్(చాంద్రాయణగుట్ట):- స్పీకర్ సర్, మీద్వారా స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారికి మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో ఇప్పటివరకు నలభై వేల టీచర్ పోస్టులు భర్తీ చేశారని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. దానిలో 753 ఉర్దూ టీచర్లు, పండిట్స్ పోస్టులను భర్తీ చేశారు. అండర్ ది స్కీమ్ ఆపరేషన్ బ్లాక్‌బోర్డు క్రింద నలభైవేల టీచర్ల పోస్టులు భర్తీ చేస్తున్నారని, ఆ ప్రకటనలో ఉర్దూ టీచర్ల వేకెన్సీలు లేవని అన్నారు. దాని గురించి ఎంక్వైరీ చేయగా ఉర్దూ చదవటానికి పిల్లలు ఎవరూ ముందుకు రావటం లేదని, అందుకని అపాయింట్‌మెంట్ చేయడం లేదని చెప్పారు. ఇది సత్యదూరం. మనరాష్ట్రంలో ఎనిమిది జిల్లాలలో ఉర్దూ సెకండ్ లాంగ్వేజ్‌గా ఉన్నది. మన రాష్ట్రంలో కొన్నివేల ఉర్దూ టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. హైదరాబాదులోనే మూడువేల ఉర్దూ టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అండర్ ది స్కీమ్ ఆఫ్ ఆపరేషన్ బ్లాక్‌బోర్డు 15వేల ఉర్దూ పోస్టులను భర్తీచేయాలి. పిల్లలు లేకుంటే ఎంకరేజ్ చేయాలి. పిల్లలంతా తెలుగు మీడియమ్‌కు వెళతున్నారని ఆఫీసర్లు, టీచర్లు క్విట్ చేస్తున్నారు. ఉర్దూ స్కూల్స్‌క్విట్ చేసి కనీసం పదిహేనువేల ఉర్దూ పోస్టులను భర్తీ చేయాలని మీద్వారా స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారిని కోరుకుంటున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- గతంలో నలభైవేల టీచర్‌పోస్టులు భర్తీచేశాము. 39,904 టీచర్ పోస్టులను ఈ మధ్యనే నోటిఫికేషన్ జారీచేయడం జరిగింది. ఇప్పటివరకు పదిహేనువేల వంద ఉర్దూ టీచర్ల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఆల్‌రెడీ 873 ఉర్దూ పోస్టులను భర్తీ చేయడం జరిగింది. మిగతా ఖాళీలను త్వరలో భర్తీ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లో 15వేల వేకెన్సీలు ఉన్నాయి. వాటిని ఫిలప్ చేస్తారా, లేదా?

శ్రీ కె·ఇ· ప్రభాకర్:- గౌరవసభ్యులు 15వేలు అడుగుతున్నారు· అంత సాధ్యం కాదని, వారిని పిలిపించి త్వరలోనే ఈ విషయం పరిశీలిస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను·

Mr. Speaker:- Whatever possible he will do.

Sri Asaduddin Owaisi (Charminar):-Sir, in the Twin Cities we have an historical Mecca Masjid which is a big Masjid not only in the State of Andhra Pradesh but also in South India. To lookafter this mosque, some employees are appointed. But the condition in which they are working is pathetic despite my bringing their problems to the notice of this August House several times previously and numerous representations to the Government. In fact, assurance was given in this August House by the Minister concerned also to redress their problems, but to no effect, Previously this mosqaue was under the control of the Endowments Department. Now it has been given to Minority Welfare Department. The maximum wage a Class-IV employee in this mosque is only ₹.150/- per month. The Watchman gets ₹.400-500 per month. They have to perform duties all the 24 hours. . The Superintendent of Mosque Sri Khateef, who plays an important role, gets only ₹.1300/- per month. He has been working for the last thirteen years. I would like to know why the Labour Act does not apply to them. Their services are not being regularised. When the Government is committed to the welfare of the minorities, why it does not pay to these employees according to the Minimum Wages Act. Let their salariess be enhanced according to their seniority. A seniority list could be prepared and according to which their scales and pay may be fixed. This is the fifth time I am raising this issue in this August House. I want to have a categorical answer.

Sri Basheeruddin Babukhan:- The proposal for regularisation of their services and enhancement of their salaries has been mooted by the Minority Welfare Department and it is pending consideration before the Finance Department. Once it is approved by it, they will automatically get their benefits.

Sri Asaduddin Owaisi:- Now he says that the matter is still pending with the Finance Department. He has given the same answer on the earlier occasions also.

Sri P. Ashok Gajapathi Raju:- I have noted down. I will look into the matter.

Sri Asaduddin Owaisi:- Sir,he is just making promise only. Let it be upheld even now, because he has to uphold the dignity of the House.

Mr. Speaker:- Whatever decisioin the Government takes, should be communicated to them immediately.

Sri Basheeruddin Babukhan:- Yes, we will do.

10-50 a.m. | శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి(పాతపట్నం):- అధ్యక్షా, మీరు చాలా జాగ్రత్తగా వినాలి. ఈ విషయం చాలా ఆసక్తిగానూ, ప్రభుత్వానికి ఒక పరీక్షగానూ ఉంటుంది. ఎందుకంటే ఎవరికి ఏ సమస్య వచ్చినా మనం కోర్టులను ఆశ్రయిస్తాం. న్యాయమూర్తులు మనకు తగిన పరిష్కారాన్ని సూచిస్తుంటారు. అదే విధంగా ప్రభుత్వం తప్పుచేసినా కోర్టును ఆశ్రయిస్తే ప్రభుత్వాన్ని కూడా కోర్టు మందలించి సరైన దారిలో పెడుతుంది. అలాంటిది హైకోర్టు జడ్జి మరొక మెజిస్ట్రేటుకు అన్యాయంచేస్తే ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందో మాడాలి. ఇది మామూలు విషయం కాదు. విశాఖపట్టణం సెషన్స్ జడ్జిగా పనిచేసి రిటైర్ అయిన షేరభర్వంగారి కొడుకు మార్కాపురంలో మెజిస్ట్రేట్‌గా పనిచేస్తున్నారు. ఆయన పేరు సి.వి. నాగార్జునగారు. వారి దగ్గరికి రెండుకేసులు వచ్చాయి. అవి చీటింగ్ కేసులు. ఒకరు పోస్ట్‌డేటెడ్ చెక్స్ ఇస్తే అవి బౌన్స్ అయితే సంబంధిత వ్యక్తులు కేసులు పెట్టడం జరిగింది. కృష్ణంరాజు అనే అతను క్యూర్ థెరపిటిక్స్ లిమిటెడ్ అన్న కంపెనీకి ఛైర్మన్ మరియు ఎం.డి.గా ఉన్నారు. ఆయనమీద సి.సి. 120/97 మరియు 122/97 నెంబర్లతో రెండు కేసులు బుక్ అయ్యాయి. ఆ కేసు సరిగ్గా 29.7.97వ తేదీన ఈ మెజిస్ట్రేట్ ముందు విచారణకు వచ్చేది వుండగా 28వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు కోర్టుకు ఒక ఫోన్ వచ్చింది. అక్కడ సివిల్ బెంచ్‌క్లర్క్ సాయిబాబా అనే వ్యక్తికి హైదరాబాదునుంచి రామకృష్ణంరాజు అనే ఆయన ఫోన్ చేశారు. ఫోన్‌చేసి నేను హైకోర్టు జడ్జిని, మీ మెజిస్ట్రేట్‌గారి ముందు ఒక కేసు రాబోతున్నది. నేను వారితో మాట్లాడాలి అంటే మెజిస్ట్రేటుకు ఫోన్ ఇవ్వడం జరిగింది. ఫోన్‌లో వారు ఏమి చెప్పారంటే 'నేను రామకృష్ణంరాజుని, ఫలానా డేట్‌లో ఐడీషియల్ ఎకాడమీకి గెస్ట్ లెక్చరర్‌గా వచ్చినప్పుడు మీరు నన్ను మాశారు. మీరు నన్ను గుర్తుపట్టి వుంటారు. రేపు మీ దగ్గరికి రెండు కేసులు వస్తున్నాయి. సాయంత్రం మీరు బెంచ్ దిగిన తరువాత తిరిగి నేను 5 గంటలకు ఫోన్‌చేసి కేసుల విషయం మాట్లాడతాను. కాబట్టి మీరు క్రిందికి వచ్చి ఫోన్ లిఫ్ట్‌చేయండి' అని చెప్పడం జరిగింది. ఆ మెజిస్ట్రేట్ బెంచ్ దిగిన తరువాత 5 గంటలకు క్రిందికి వచ్చాక సరిగ్గా 5 గంటలకు ఫోన్ వచ్చింది. ఫోన్ చేసిన

వ్యక్తి "నేను హైకోర్టు జడ్జిగా వున్నాను· రేపు మీరు విచారించబోయే కేసులు ఎవరివో కావు· ఆయన స్వయంగా నా అల్లుడు· ఆయన 3 చెల్లని చెక్కులు ఇచ్చినమాట వాస్తవం· అది మేము ఒప్పుకొంటున్నాం· అయితే కోర్టులో విచారణ జరిపితే శిక్ష పడుతుంది కాబట్టి ఏదోవిధంగా ప్రక్కకు మళ్ళించండి' అని చెప్పడంతో జుడిషియల్ ప్రొసీడింగ్స్‌లో ఇలాంటి అడ్డంకులు వస్తే ఇబ్బంది అని ఆయన భయపడి, ఆయన న్యాయమూర్తి గనక న్యాయాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి చెబితే కేసు బుక్ చేయడం జరిగింది· అక్కడి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ కేసు బుక్‌చేశారు· రామకృష్ణంరాజు మొదటి ముద్దాయిగా, ఆయన అల్లుడు కృష్ణంరాజు రెండవ ముద్దాయిగా ఐ·పి·సి· సెక్షన్ 419 ఆర్/డబ్ల్యు 416 మరియు ఐ·పి·సి· సెక్షన్ 205 క్రింద, కోర్టు ధిక్కార చట్టంక్రింద, సెక్షన్ 2(సి) సెకండ్ అండ్ థర్డ్ క్రింద ఆ ఇద్దరిమీద ఎఫ్·ఐ·ఆర్· వ్రాయడం జరిగింది· అయితే ఆ కేసు ఏమైందో, ఇంతవరకు ఫైనల్ బయటికి రాలేదు· ఇంతవరకు ఇన్వెస్టిగేషన్ చేయడంగాని, వారిని పిలిపి విచారించడంగాని జరగలేదు· అందువల్ల ధీనిమీద హోం మినిస్టర్‌గారు సమాధానం చెప్పాలి· ఇక మెజిస్ట్రేట్ అయిన సి·పి·నానారావుగారికి ఈ కేసు విషయంలో పొలిటికల్‌గా అనేక బెదిరింపులు రావడంతో ఈ కేసును ఒంగోలుకు ట్రాన్స్‌ఫర్ చేయమని ఆయన రిక్వెస్టు చేయడం జరిగింది· అంతేకాక ఆయన రెండు నెలలు మెడికల్ లీవ్ పెట్టి తిరిగి జాయిన్ కావడానికి వస్తే ఆయన స్థానంలో మరొకరిని నియమించి, ఇటు హైకోర్టులోగాని, అటు మార్కాపురం కోర్టులోగాని ఆయనకు పోస్టింగ్ ఇవ్వకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారు· ధీని వెనక ఏ పొలిటిషియన్ హస్తం ఉంది? ప్రభుత్వం ఆ మెజిస్ట్రేట్‌కు ఏ విధంగా న్యాయం చేస్తుంది? పాపం రోజూ ఆయన, ఆయన ముసలి తండ్రి ఇద్దరు కూడా అవేకమంది దగ్గరకు తిరుగుతుంటే ఎవరు కూడా వారికి న్యాయం చేయడం లేదు· బాధ్యత కలిగిన పదవిలోవున్న ఒక న్యాయమూర్తికి – ఎన్·టి·ఆర్·కే అన్యాయం చేసిన ఈ ప్రభుత్వం న్యాయం చేస్తుందని మాకు నమ్మకం లేదు· అయినా ఆశ చావక మేము అడుగుతున్నాం· ఆ మెజిస్ట్రేట్‌కు అన్యాయం జరగకుండా ప్రభుత్వం ఏవిధమైన చర్య తీసుకొంటుందో ఎఫ్·ఐ·ఆర్·వ్రాసి బుక్ అయిన కేసులో ఏవిధంగా ఎంక్వయిరీ చేసి తగు చర్య తీసుకొంటుందో ప్రభుత్వం తగిన సమాధానం చెప్పాలి·

Mr. Speaker:- Any reaction from the Government?

శ్రీ ఎ· మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యురాలు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాము· దానిమీద ఏమి చర్యలు తీసుకోబోతున్నారో వారికి తెలియజేస్తాము·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- ఎప్పుడు తెలియజేస్తారు?

శ్రీ ఎ· మాధవరెడ్డి:- రాష్ట్రంలో రెండు లక్షల కేసులు వున్నాయి· లక్షలాది కేసులు ఉంటాయి· మీరు చెప్పగానే నాకు గుర్తు వస్తుందా?

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- అది మీ దృష్టికి వచ్చింది· మీరు ప్రక్కన పెడితే వారికి ఎట్లా న్యాయం జరుగుతుంది?

మిస్టర్ స్పీకర్:- ఆ పరిష్కుయిలర్స్ ఇచ్చారు కదా?

శ్రీ ఎ· మాధవరెడ్డి:- ఆ పరిష్కుయిలర్స్ తీసుకొని తప్పకుండా వారికి న్యాయం చేస్తాము·

శ్రీ డి. అమ్యతరామయ్య(హరిశ్చంద్రాపురం):- అధ్యక్ష్, శ్రీకాకుళం జిల్లాలోని కవిటి మండలంలో ముద్దవానిపాలెం అనే గ్రామం ఉంది ఈ గ్రామంలోకి హఠాత్తుగా సముద్రపు నీరు వచ్చింది లోగడ ఈ విషయమ్మీద పిటిషన్ కమిటీకి పిటిషన్ ఇస్తే ఎంక్వయిరీ చేయడం కూడా జరిగింది అయినప్పటికీ ఇప్పటివరకు కూడా ఆ గ్రామానికి ఆర్థికసహాయం చేయడంగాని, సముద్రపు నీరు గ్రామంలోకి రాకుండా అడ్డుకొనేందుకు ప్రభుత్వం తరపున ఎలాంటి సహాయం చేయలేదు అందువల్ల సముద్రపు నీరు గ్రామంలోకి రాకుండా ప్రభుత్వం వెంటనే తగిన చర్య తీసుకొని ఆదుకోవాలని మంత్రిగారికి ద్వారా మనవిచేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Noted Sir. The subject matter is noted.

శ్రీ కె. వీటీనాయుడు(పాడేరు):- అధ్యక్ష్, ఇది చాలా ఇంపార్టెంట్. విశాఖ పట్టణంలోని ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోగాని, జూనియర్ కళాశాలలోగాని ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు గత 4, 5 సంవత్సరాలుగా భేనందువల్ల అనేకమంది గిరిజన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమ్మీద విద్యార్థులు అనేక పర్యాయాలు ధర్నాలు నిర్వహించడం జరిగింది. లోగడ కూడా అసెంబ్లీలో ఈ విషయమ్మీద అనేక పర్యాయాలు ప్రస్తావించడం జరిగింది. ఉన్నత విద్యా శాఖా మంత్రిగారు దయతో నేను చెప్పేది నోట్ చేసుకోవాలి. పాడేరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత మూడేళ్లనుంచి ప్రిన్సిపాల్‌గాని, స్టాఫ్‌గానీ లేరు. అట్లాగే పాడేరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా 8మంది లెక్చరర్స్ లేరు. పాడేరులోని ఎ.పి. రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్‌లో కూడా 8 మంది సిబ్బంది వుండవలసి వుండగా ఆరుగురు వున్నారు. ఈ రకంగా అనేకమంది సిబ్బంది లేకపోవడంవల్ల విద్యాప్రమాణాలు దెబ్బతింటున్నాయి. అదేవిధంగా అరకు, పాంతపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా లెక్చరర్స్ లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇక సాంకేతిక విద్యాశాఖా మంత్రిగారు కూడా పాలిటెక్నిక్ విషయం నోట్ చేసుకోవాలి. పాడేరులో గతంలోఎన్.టి.రామారావుగారి టైంలో ఒక పాలిటెక్నిక్ కాలేజీని ఏర్పాటుచేశారు. అయితే ఏడు సంవత్సరాలనుంచి అక్కడ 14 మంది లెక్చరర్లు లేకపోవడంవల్ల కాలేజీ మూతపడే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి విద్యా శాఖా మంత్రిగారు, సాంకేతిక విద్యాశాఖా మంత్రిగారు కళాశాలల్లో సిబ్బంది నియామకం విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

11-00 ఉ. | శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- ఖాళీల గురించి వివరాలు ఇచ్చారు. అవి నోట్ చేసుకున్నాము అధ్యక్ష్.

శ్రీ పైడి అప్పయ్యదొర(టెక్కలి):- అధ్యక్ష్, ఇప్పటికే యీ విషయం రెండుసార్లు మనవి చేయడం జరిగింది. ఇది టెక్కలి నియోజకవర్గానికి సంబంధించింది. సగర్యలగడ్డ అని ఒక గడ్డ ఉంది. ఇంతకుపూర్వం కూడా యీ విషయం మనవిచేశాను. అప్పుడు ఫిష్ విషయంగారు మా శ్రీకాకుళం జిల్లా మంత్రిగారు మరియు మాధవరెడ్డి (హోం మంత్రిగారు) గారిని తీసుకువచ్చారు. అప్పుడు పునాదిరాయి వేయడం జరిగింది.

5 లక్షల ఖర్చుతో కట్టినచో ఆ బ్రిడ్జి ద్వారా 30 గ్రామాలకు రవాదారి సౌకర్యం కల్పించ బడుతుంది. అది లేకపోవడం చేత 30గ్రామాలకు చెందిన ప్రజలు చాలా ఇబ్బంది పడు తున్నారు. దానిమీద దువ్వ బాలకృష్ణగారు నిరాహారదీక్ష చేస్తే మేము తప్పకుండా చేస్తామని చెప్పి అప్పుడు ఉన్న చీఫ్ విప్‌గారు వారికి హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం నుంచి ఆర్డర్ కూడా తీసుకువచ్చారు. యీ బ్రిడ్జి కడుతున్నాము అని రూ. 30 లక్షల ఎస్టిమేషన్‌తో ఆర్డర్ తెచ్చారు. తరువాత ఆ ఎస్టిమేషన్ 50 లక్షలు అయింది. యీ విధంగా పునాదిరాయి వేసి, రెండున్నర సంవత్సరాలు గడచిపోయింది. అసెంబ్లీ ఎన్నికలు కూడా దగ్గర పడుతున్నాయి. బాధ్యతాయుతమ్మైన మంత్రులు పునాదిరాళ్లు వేసిన తరువాత ఇంత వరకు కూడా యీ బ్రిడ్జి పునాధిరాయి సమాధిరాయిలాగా ఉంది. గతసారి కూడా త్వరలో చర్య తీసుకుంటున్నామని శ్రీ మాధవరెడ్డిగారు కూడా చెప్పారు. నా సమక్షంలో అప్పుడు ఉన్న క్లేంద్ర మంత్రిగారు కూడా చెప్పడం జరిగింది. కానీ ఇంతవరకూ ఏ కారణం చేతనో జరగలేదు. ప్రజలు ఒక విషయం అనుకుంటున్నారు. ఎవరు పునాధిరాళ్లు వేసినా, అవి సమాధి రాళ్లుగా అయిపోయే పరిస్థితులు నా ప్రాంతంలో వున్నాయి. యీ విధంగా ఎన్నికలు వచ్చినప్పుడు పునాధిరాళ్లు వేయడం, ఎన్నికలు అయిన తరువాత మర్చిపోవడం బాధ్యతాయుతమ్మైన మంత్రులకు తగదని తమద్వారా మనవిచేస్తున్నాను. ఇప్పటికైనా ఆ ప్రజలయొక్క కష్టాలను నివృత్తి చేయడానికి అవసరమ్మైన చర్యలు తీసుకొనవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి. సోమారామ్:– అధ్యక్షా, గౌరవసభ్యులు ఇప్పుడు ఏది అయితే సభాదృష్టికి తెచ్చారో, – ఆ ప్రాజెక్టు లేకపోవడంవల్ల 20–25 గ్రామాలకు రవాదారి కట్ అయిన మాట వాస్తవం. దానికి గతంలో రూ.30 లక్షలు మంజూరు చేశారు. కాస్టు పెరిగిన తరువాత ఎస్టిమేషన్ రూ.50 లక్షల వరకు పెంచడం జరిగింది. అడ్మినిస్ట్రేటివ్ క్లియరెన్సు, టెక్నికల్ క్లియరెన్సు ఇచ్చారు. అతి త్వరలో వర్కు ప్రారంభించబడుతుందని తమద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ వై. కిష్టారెడ్డి:– ఇది ప్రధానమ్మైన సమస్య. తమరి అనుమతితో దాదాపుగా 2 సంవత్సరాలనుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. లో ఓల్టేజీ ఓవర్‌లోడుతో రైతులు బాధపడుతున్నారు. ఒవ్వేటి పథకంద్వారా డబ్బులు కట్టినా కూడా ట్రాన్స్‌ఫారములు ఇవ్వడం లేదు. ప్రభుత్వపరంగా కొన్ని ఇవ్వడం జరిగింది. అనేక పర్యాయాలు శాసన సభ్యుడిగా గౌరవమంత్రులకు, జిల్లాకలక్టర్లకు, ఎ.పి.ఎస్.ఇ.బి. వారికి, ఎం.డి.లకు కూడా రైతులకు సంబంధించిన కుటుంబాలవారు కూడా అనేకసార్లు విజ్ఞప్తిచేయడం జరిగింది నా నియోజకవర్గంలో 150 ట్రాన్స్‌ఫార్మర్లకు 50 ట్రాన్స్‌ఫార్మర్లు మాత్రమే మెటీరియల్ ఇవ్వడంజరిగింది. ఇంకా 100 ట్రాన్స్‌ఫారాలకు మెటీరియల్ ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఇది ప్రధానమ్మైన సమస్య. ఓవర్‌లోడ్ వల్ల మరియు మెటీరియల్ అందక ట్రాన్స్‌ఫారములు కాలిపోవడం వల్ల పంట చేలు ఎండిపోయి రైతులు అపారమ్మైన నష్టాన్ని, కష్టాలను అనుభవిస్తున్నారు. యీ విషయాన్ని జిల్లాపరిషత్తులో ప్రభుత్వానికి తెలియచేయడం జరిగింది. ఇది చాలా బాధాకరమ్మైన, హృదయవిదారకమ్మైన పరిస్థితి అక్కడ కొనసాగు తున్నది. దయచేసి వీలైనంత త్వరలో మెటీరియల్ ఇవ్వాలి. రైతుల కష్టాలు బాధలు

తీర్చడానికి ప్రయత్నం చేయాలని మీద్వారా హృదయపూర్వకంగా మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వి. అశోక్‌గజపతిరాజు:- గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. We will attend to it.

అర్జీల సమర్పణ

శ్రీ సి. రామచంద్రారెడ్డి(వాయల్పాడు):- అధ్యక్షా, ఇది చిత్తూరు జిల్లా వాయల్పాడు నియోజకవర్గం రైతులకు సంబంధించిన విషయం. నా నియోజకవర్గంలో రైతులు టమోటాలను విస్తారంగా పండిస్తున్నారు. కాని, గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల కేజీకి 5 పైసలు, 10 పైసలు, 20 పైసలకు అమ్ముడుపోయే పరిస్థితి ఉంది.

(పిటిషన్‌ను స్పీకర్‌గారికి అందజేయడం జరిగింది).

Mr. Speaker:- If the Petitions are in accordance with the rules they will be referred to the Petitions Committee. Otherwise, we will return.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి(నల్గొండ):- వరంగల్లు, కాకతీయ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల వుంది. అందులో బి.సి.లు 1995-96లో అడ్మిషన్స్ తీసుకుని చదువుతున్నారు. బి.సి.లయొక్క ఫీజు రియంబర్సు చేయడం లేదు. మూడు సంవత్సరాల నుంచి ఆగిపోయాయి.

(పిటిషన్‌ను స్పీకర్‌గారికి అందజేయడం జరిగింది.)

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్):- ఎస్.ఎస్.సి.కి సంబంధించిన విషయం ఇది. మొన్నటి ఎస్.ఎస్.సి. ఎగ్జామినేషన్స్ సందర్భంలో మధ్యరాత్రి వరకు టైమింగ్స్ ఎనౌన్సు చేయడం జరిగింది. ప్రత్యేకంగా ఒకే స్కూలులో చదివే విద్యార్థులను కూడా డివైడ్ చేయడం జరిగింది. దానివల్ల స్కూల్సును వెతుక్కోవడంలో ఎంతో ఇబ్బంది కలుగుతోంది...

Mr. Speaker:- No discussion on Petition.

శ్రీ డి. నాగేందర్:- నేను కాంట్రవర్సీ చేయడం లేదు.

Mr. Speaker:- Regarding Petitions no discussion is allowed.

శ్రీ డి. నాగేందర్:- హాలుటికెట్స్‌ను బస్‌పాసుగా ఉపయోగించవచ్చని చెప్పడం జరిగింది. కాని పర్మిట్ చేయడం లేదు. విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. దానిపై చర్య తీసుకోవాలి.

Mr. Speaker:- You send it.

(The Petition was submitted to the Hon'ble Speaker.)

శ్రీ కె· సుబ్బరాజు(విజయవాడ – పడమర):– విజయవాడలో ఎ·పి·ఎస్·ఆర్·టి·సి· కార్మికులకు సంబంధించిన పిటిషన్ 1972లో కొంత స్థలాన్ని కొన్నారు· యు·ఎల్·సి·కి సంబంధించి వందలాది మంది కార్మికులు ఇంతకుముందు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది· కార్మికవర్గం అంతా ఆందోళన చెందుతున్నారు····

(పిటిషన్‌ను స్పీకర్‌గారికి అందజేయడం జరిగింది)·

సభాసమక్షములో ఉంచిన పత్రములు

Mr. Speaker:- All the papers are deemed to have been laid on the Table of the House.

(1) 76th Annual Report and Accounts of M/s. Singareni Collieries Co., Ltd., for 1996-97:

"A copy of the 76th Annual Report and Accounts of M/s. Singareni Collieries Company Limited for the year 1996-97 together with Audit Report and the Comments of the Comptroller and Auditor General of India as required under Section 619-A(2) of the Indian Companies Act, 1956."

(2) 38th and 39th Annual Reports and Accounts of A.P. State Warehousing Corporation for 1995-96 and 1996-97:

"A copy in each of the 38th and 39th Annual Reports and Accounts of the Andhra Pradesh State Warehousing Corporation, Hyderabad for the years 1995-96 and 1996-97 respectively as required under Section 31(11) of the Warehousing Corporations Act, 1962."

గిరిజన సంక్షేమ సమితి నివేదిక సమర్పణ

Mr. Speaker:- Report of the Committee on Welfare of Scheduled Tribes is deemd to have been presented.

"A copy of the Second Report of the Committee on Welfare of Scheduled Tribes."

11·10 ఉ·

మిస్టర్ స్పీకర్:– 304···

శ్రీ ఆర్· చంద్రశేఖర్‌రెడ్డి:– అధ్యక్షా, దీనిలో ఇంతకు ముందు జరిగిన ఇన్సిడెంట్ కూడా ఒకే రకమైనది కనుక రెండూ కలిపి తీసుకోండి·

Mr. Speaker: That has been received by us. It is a different matter.

Sri R. Chandrasekhar Reddy:- The incident is one and the same. క్లోస్‌డ్‌ఫోన్ చేసి రెండూ కలిపి తీసుకోండి. Both can be clubbed.

Mr. Speaker:- At the admission stage we cannot club. I have discussed with the persons who have given another notice under Rule 304.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- రూల్ 281 క్రింద ఒక నోటీసు ఇచ్చారు I am making request to you.

Mr. Speaker:- No. They said it is a different one. I will post it separately.

Sri R. Chandrasekhar Reddy:- He will certainly, have opportunity to present his case. Earlier incidednt should also be taken into consideration, for whcih notice under rule 304 is given. This may be postponed and both can be clubbed.

Mr. Speaker:- Noi. If that is there, you will get opportunity.

ప్రకటన

కోత తీర్మానముల ప్రతిపాదన గురించి

Mr. Speaker:- I am to announce to the House that the Cut-Motions to the Demands for Grants for 1998-99 will be received upto 5.00 P.M. on Thursday, the 26th March, 1998.

రూలు-304 నియయము క్రింద పస్తావించబడిన అంశము
ప్రకాశంజిల్లా,కందుకూరులో జరిగిన దహనకాండ,
లూటీ గురించి

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మొన్న పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలమీద కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేశారని ముఖ్యంగా బలహీన వర్గాలమీద, మైనారిటీలమీద అధికారపక్షం వారు దాడిచెయ్యడం, ఇళ్ళు తగలబెట్టడం, దోచుకోవడం, ఆస్తులు దోచుకోవడం వంటికి రాష్ట్రమొత్తం మీద ఎన్నో జిల్లాలలో జరిగిన సంఘటనలలో విజయనగరంలో కొన్ని, కర్నింనగర్‌లో కొన్ని, గుంటూరు, విజయవాడ, రాయలసీమ

రూలు-304వ నియమము క్రింద ప్రస్తావించ బడిన అంశము: ప్రకాశం జిల్లా కందుకూరులో జరిగిన దహనకాండ, లూటీ గురించి.

తెలంగాణాలలో అదేరకంగా ప్రకాశం జిల్లాలోని కందుకూరులో జరిగాయి. కందుకూరులో జరిగిన ముఖ్యమైన సంఘటన మీ దృష్టికి తెస్తున్నాను. 25.2.98న కాంగ్రెస్ కార్యకర్తల మీద రాత్రి గం. 11.00 ప్రాంతంలో ఎటాక్ చేశారు. ఇళ్లు తగలబెట్టడం, మహిళలమీద అత్యాచార ప్రయత్నం చెయ్యడంవంటి సంఘటనలు జరిగి, సుమారు రు.3 కోట్ల ఆస్తి నష్టం జరపడం, దోచుకోవడం జరిగింది. దానిమీద ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదు. ఏమీ మాట్లాడలేదనే విషయం మీదృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా 25.2.98న చిడిపోతుల లక్ష్మయ్యనాయుడు వోలేటివారిపాలెం ఎం.పి.పి. అధ్యక్షుడు, రాత్రి 8 గంటల ప్రాంతంలో బజాజ్ షో రూమ్ ముందు కూర్చుని ఉంటే ఆరుగురు కొత్త వ్యక్తులు వచ్చారు. ముగ్గురు వ్యక్తులు వెనక, ముగ్గురు ముందు ఉండి సర్వీస్ రివాల్వర్‌తో కాల్చి చంపారు. వారు వెళ్లేటప్పుడు జనశక్తి జిందాబాద్, విజయసారధి అమర్‌వై, కట్టా కృష్ణమూర్తి అమర్‌వై అని నినాదాలు చేశారు. హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చెయ్యండి. తగిన చర్యలు తీసుకోండి. అభ్యంతరం లేదు. ఈ హత్యా రాజకీయాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. నేను మీద్వారా మనవిచేసేది లక్ష్మయ్యనాయుడు ఇంతకు ముందు రెండు మర్డర్‌కేసులలో ఎక్యూజ్డ్‌గా ఉన్నాడు. విజయసారధి అనే దళిత నాయకుడిని మర్డర్ చెయ్యడంలో ఇతని హస్తం ఉందని పోలీసులు కేసు పెట్టారు. కట్టా కృష్ణమూర్తి అనే దళిత నాయకుడి హత్యలో హస్తం ఉది. గత కొంతకాలంగా జనశక్తి-నక్సలైట్స్ అతడిని పెచ్చరిస్తున్నారు. విజయసారధిని, కట్టా కృష్ణమూర్తిని మర్డర్ చేశారని, అందుకు ప్రతీకారం తీసుకుంటామని చెప్పడం జరిగింది. వారు చంపిన తరువాత నోగన్స్ ఇస్తూ, జనశక్తి జిందాబాద్ అంటూ వెళ్లడం జరిగింది. 8 గంటల ప్రాంతంలో జరిగింది. హాస్పటల్‌కు తీసుకువోయారు. తెలుగుదేశం కార్యకర్తలు అక్కడ గుమికూడారు. ఇటువంటి సంఘటనలు జరిగినా, కాంగ్రెస్‌వారి మీద ఎటాక్ చెయ్యడం ఎప్పుడూ జరగలేదు. రాత్రి గం. 11.00 ప్రాంతంలో కందుకూరు ఎం.ఎల్.ఎ. శివరాంకు ఫోన్ చేస్తే వచ్చారు. బలరామకృష్ణమూర్తి కూడా వచ్చి, అక్కడ తెలుగుదేశం కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేసి, ఎవరయితే కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారో వారి ఇళ్లను లూటీ చేయండి. ఎటాక్‌చెయ్యండి, కాలపెట్టండి అని రెచ్చకొట్టి పంపారు. ఇతనిని మర్డర్‌చేసిన జనశక్తి షీపుల్స్‌వార్ గ్యాంగ్ నర్సంపేట దళం అని ఫోన్ చేసి చెప్పడం జరిగింది. వందలాది మంది ఇళ్లమీద పడి ధ్వంసం చేయడం జరిగింది. కాంగ్రెస్ కార్యకర్తల ఇళ్లమీద దాడిచేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు చేశారని, కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని, కాంగ్రెస్‌పార్టీ నాయకులైన కౌన్సిలర్, ఎక్స్‌కౌన్సిలర్ ఇళ్లమీద దాడిచేసి, దయాదాక్షిణ్యం లేకుండా, రాత్రి గం. 11.00 నుంచి గం. 1.00 వరకూ రెండు, మూడు గంటలపాటు ఇష్టం వచ్చినట్లు లూటీ చెయ్యడం, ఇళ్లు కాల్చడం, చేతికి వచ్చిన డబ్బు దోచుకువోవడం జరిగింది. మహిళలను వేధించడం వంటి చర్యలు ఎన్నో జరిపారని మీ దృష్టికి తెస్తున్నాను. కాంగ్రెస్ పార్టీని సపోర్ట్ చేసేవారినిచెప్పి, ముసలివారిని, స్త్రీలను కూడా బాధపెట్టడం, వారి ఇళ్లమీదపడి దోచుకోవడం, పాన్ డబ్బాలు పెట్టుకున్న వారి మాద, స్మెకిల్ స్టాండ్ పెట్టుకున్న వారిమీద, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారి ఇళ్లమీద పడి, అల్మారాలు పగలకొట్టి, నగలు దోచుకోవడం జరిగింది. కల్లూరి కొండయ్య షాపును తగలబెట్టి, అతనే

వస్తువులు తీసుకుపోయి, ట్రాక్టరును కాలబెట్టారు. మెట్టపల్లి శివాజీ ప్రెసిడెంట్ కౌన్సిలర్ ఇంటిమీద ఎటాక్ చేశారు. అల్మారాలు పగలకొట్టి డబ్బు దోచుకున్నారు. భయానక పరిస్థితిని సృష్టించారు. మానిశెట్టి వెంకటి సుబ్బారావు ఇల్లు కాల్చారు. పెట్రోలు పోసి కాల్చి, వస్తువులు, నగలు దోచుకున్నారు. కె. రమణారెడ్డి ఇంటిని లూటీచేసి, టి.వి. పగలకొట్టి, అల్మారా తగలపెట్టారు. లక్షల రూపాయల విలువ గల ఆస్తిని లూటీ చేశారు. జి.వి. ప్రసాద్ అనే అడ్వకేటు కాంగ్రెస్ సానుభూతిపరుడు. మాజీ ఎం.ఎల్.ఎ. మహీధర రెడ్డి ఆఫీసు ఉందని, ప్రత్యేకించి ఆ అడ్వకేటు యొక్క కేసులకు సంబంధించిన పత్రాలు, లైబ్రరీ బుక్స్ కాల్చివేశారు. రు. 2 లక్షల విలువ గల బుక్స్‌ను కాల్చివేశారు. మారుతీ కారును తగలపెట్టారు. బజాజ్ షోరూమ్ వద్ద పెట్రోలు బంక్ ఉంది. ట్యాంకర్‌ను కాల్చారు. రమణారెడ్డి కూతురి వివాహం ఉంది. నగలు, కేరెలు తెచ్చిపెట్టుకున్నారు. నగలు దోచుకున్నారు, షేరెలను కాల్చేశారు. ఈ విధంగా అతడు రోడ్డుపాలు అయ్యేట్టు చేశారు. మాగుంట రాఘవరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ తరఫున గ్రామాలకు డ్రింకింగ్ వాటర్ సప్లయి చెయ్యడానికి ట్యాంకరు పెడితే, దానిని కాల్చివేశారు. బూజు వాజి అనే కాంగ్రెస్ లేడీ కౌన్సిలర్ ఉంది. ఆమె నెయ్యి, వ్యాపారం చేసుకుంటుంది. నెయ్యి షాపును తగలెట్టారు. ఇల్లు లూటీ చేశారు. రు.75 లక్షల నష్టం జరిగిందని, 87 కేసులు పెట్టడం జరిగిందని గవర్నమెంట్ చెప్పింది. హోం మినిస్టర్‌గారు అంటే తెలుగుదేశం పార్టీకే కాదు. కాంగ్రెస్ కార్యకర్తలయినా, ఎవరయినా రాష్ట్ర ప్రజలందరికీ హోం మినిస్టరే అనేది వారు గమనించాలి. తెలుగుదేశం పార్టీలో ఉండే ముఖ్యమంత్రిగారు, మంత్రులు గమనించాలి. హోంమినిస్టర్‌గారు ఈ సంఘటన జరిగిన సందర్భంగా లక్ష్మయ్య నాయుడు ఇంటికి వెళ్లారు. ఇళ్లమీద పడి లూటీలు చెయ్యడం, తగలబెట్టడం జరిగింది.

11-20 ఉ. | మహిళలమీద అత్యాచారాలకు ప్రయత్నం చేశారని చెప్పడం జరిగింది. నగలు దోచుకోవడం జరిగింది. సుమారు రు. 5 కోట్ల ఆస్తి నష్టం జరిగింది. లూటీ

చేయడం జరిగిందని చెప్పినా చర్య తీసుకోలేదు. ముఖ్యమంత్రిగారికి చెప్పాము. డి.సి.సి. ప్రెసిడెంటుగారు, ఎక్స్ ఎం.ఎల్.ఎ. తిరుపతి రెడ్డి, మాధవరెడ్డిగారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. డి.సి.సి.బి. ప్రెసిడెంట్, రామయ్యగారు ఎక్స్ ఎం.ఎల్.ఎ. కొండారెడ్డి, తిరుపతినాయుడు, సి.వి. శేషు హోం మినిస్టర్‌గారికి మెమోరాండం ఇచ్చినా వారు ఆ ప్రాంతం విజిట్ చేయలేదు. సుమారు 150 ఇళ్లు దోపిడీ చేయడమే కాదు. లూటీ చేయడం ఇళ్లు తగలబెట్టడం విచ్చలవిడిగా ఇష్టం వచ్చినట్లు రాజ్యమేలడం జరిగింది. ఆ అర్ధరాత్రి రక్షణ లేకుండా పోయింది. చిట్టచివరకు పోలీస్ ఎస్.పి. వచ్చి చూసిన తరువాత వారు యాక్షన్ తీసుకోవడం జరిగింది. ఫైర్ ఇంజన్లను కూడా రానివ్వకుండా చేశారు. ఈ విధంగా దౌర్జన్యం జరుగుతుంటే హోం మినిస్టర్‌గా ప్రజలందరినీ చూడవలసిన బాధ్యత వారికుండగా వెళ్లి ఎందుకు చూడలేదని మీద్వారా ప్రశ్నిస్తున్నాను. ఈ సంఘటన జరిగిన రెండు, మూడు గంటలకల్లా హోం మినిస్టర్ శివరామ్‌గారు బటరామ్‌కృష్ణమూర్తి, హోం మినిస్టర్‌గారితో మాట్లాడి లక్ష్మయ్యనాయుడు ఈ విధంగా

వనిపోయాడని షేనిషీగ ఏం చేయాలని అంటే షీరితరపున ఏం ఇన్‌స్ట్రక్షన్స్ వచ్చాయో తెలియదు కాని హోంమినిస్టర్‌గారు వచ్చిన తరువాత కూడా ఆ ఇళ్లు మాడకష్టోవడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది. బాధాకరంగా ఉంది. నేను షీద్వారా మనవిచేసేది 27వ హ్యాదరాబాద్‌నుండి వెళ్లి 28న నేను, గాదె వెంకటరెడ్డిగారు, ఎం. నర్సింలు, లింగప్పగారు, సాంబయ్యగారు, యానాది రెడ్డిగారు, సి.ఎల్.పి. తరపున డెలిగేషన్ వెళ్లి అక్కడ ఎస్.పి.తో, కలక్టర్‌గారితో మాట్లాడడం జరిగింది. జరిగిన సంఘటన తెలుసుకున్న తరువాత మా వెంట ఇప్పుడు ఎలక్టయిన శ్రీనివాసులు రెడ్డి ఎం.షి. గారు ఆ ప్రాంతం మాడడానికి మాతో రావడం జరిగింది. ఆ ప్రాంతం మాడడానికి ఎంతో భయంకరంగా ఉంది. ఎంతో బాధాకరమైన సిట్యుయేషన్ ఉంది. మహిళలు ఏడుస్తున్నారు. చిన్న చిన్న పిల్లలు వదిలి వెళ్లడం జరుగుతోంది. ఇంత దారుణం జరుగుతుంటే ఈ రాష్ట్ర హోంమంత్రి అక్కడకు వెళ్లి మాదిరాకపోవడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది. ఇటువంటి సంఘటనలో అక్కడ లక్ష్మయ్యనాయుడు చనిపోయిన దానికి షీవ్రంగా ఖండిస్తున్నాము. కొద్దిరోజుల నుంచి జనశక్తివారు కిడ్నయర్‌కటీగా స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. ఎవరైతే మర్డర్‌చేశారో దానికి బదులు మర్డర్ షేస్తామని పెచ్చరిస్తున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాని అమాయకులైన కాంగ్రెస్‌వారి ఇళ్లపైన దోపిడీ చేయడం, లూటీచేయడం జరిగింది. ఇళ్లు తగులపెట్టడం జరిగిన సంఘటనలను మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ఇన్ ది ఛైర్)

ఈ జరిపిన మర్డర్‌కు కాంగ్రెస్‌వారు బాధ్యులు అంటున్నారు. ఎవరు మర్డర్ చేశారో మీ పోలీసు మెషినరీ ఉంది. ఎంక్వయిరీ చేయండి. కాని ఊరికే కాంగ్రెస్‌వారిమీద బురద చల్లడం మంచి పద్ధతి కాదు. మషేధర్‌రెడ్డి, మాజీ ఎం.ఎల్.ఎ.ను అరెస్టుచేసిన తరువాత వదిలి వేయడం లేదు. అతనిమీద అనవసరంగా కేసులు పెట్టాలని ప్రయత్నం చేస్తే మేము వెళ్లి ఎస్.పి.గారితో, మాట్లాడిన తరువాత వదిలివేయడం జరిగింది. అచ్యుత్ కుమార్‌ను బ్యాలట్ పేపర్లకు సంబంధించి కేసులున్నాయని ఇతనిని ఇందులో ఇరికించాలని ప్రయత్నం చేస్తే ఎస్.పి.గారితో మాట్లాడిన తరువాత వదిలివేయడం జరిగింది. ఎవరయితే కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు పార్టీకి ఓటు వేశారో, కాంగ్రెస్ పార్టీ వెనుక నిలబడ్డారో వారిని భయభ్రాంతులను చేయాలని అక్కడి ఎం.ఎల్.ఎ. శివరామ్ షీటీ వెనుక ఉండి అటాక్ షేశారని అక్కడి ప్రజలు చెబుతున్నారు. పేర్లుచెబుతున్నా వారిని అరెస్టు చేయడం లేదు. బలరామకృష్ణమూర్తిని, శివరామ్‌ని అరెస్టుచేయలేదు. వందలాది మంది వచ్చి రు.5 కోట్ల ఆస్తులను లూటీ చేయడం జరిగింది. నగలు లూటీ చేయడం జరిగింది. షీనిమీద ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోకుండా షీనికి కాంగ్రెస్‌వారు బాధ్యులని చెప్పడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది. సుమారు రు. 5 కోట్లు విలువ గల ఆస్తి నష్టం జరిగింది. జరిగిన నష్టం గురించి సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌తో ఎంక్వయిరీ చేయించి ఎంత ఆస్తి నష్టం జరిగిందో అంతకూ నష్టపరిహారం చెల్లించాలని షీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చిన్న చిన్న వ్యాపారస్తులు, రోజు కూలీ చేసుకుని బ్రతికేవారు, ముస్లిమ్స్, వెశ్యులు, హరిజనులు, బలహీన వర్గాలవారు కాంగ్రెస్‌పార్టీకి అండదండగా ఉన్నవారిని

భయభ్రాంతులను చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లి ఒకరని వేయి నరికేశారు. కనీసం అతనినయినా హోం మినిస్టర్‌గారు మాశారో, లేదో నాకు తెలియదు. హోం మినిస్టర్‌గారు గెస్ట్‌హౌస్‌కి తరువాత లక్ష్మయ్యనాయుడు ఇంటికివెళ్లి మళ్లీ హైదరాబాదు తిరిగి వచ్చారు. ఇంత పెద్ద ఇన్సిడెంట్ అయిన తరువాత ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడి వారిని చూడకుండా రావడం సిగ్గుచేటు. ఎంతోమంది అన్ని బాధలు పడుతూ, ఇళ్లు తగులబడి ఆస్థి నష్టపోతే, వారిని కూడా మంత్రిగారు ఓదార్చినట్లయితే మంచిపని చేసినట్లు ఉండేది. మంత్రిగారు ఒకే పార్టీకి సంబంధించి ఉండకూడదు. ఆ విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. దీనిపైన సిట్టింగ్ హైకోర్టు జడ్జిని నియమించి న్యాయవిచారణ జరిపించాలనీ శివరామ్, ఎం.ఎల్.ఎ.ను, బలరామకృష్ణమూర్తిని అరెస్టు చేయాలని, జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలని తమరిద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, టి.డి.పి. మండల ప్రజాపరిషత్తు ప్రెసిడెంటు లక్ష్మయ్యనాయుడును ఎవరైతే హత్య చేశారో వారిని ఇంతవరకూ పోలీసువారు అరెస్టు చేయకపోవడం చాలా శోచనీయం. ఇలాంటి దారుణ హత్య జరిగిన దానికి తీవ్రంగా ఖండిస్తున్నాము. ఏ పార్టీ అయినా హత్యా రాజకీయాలకు పాల్పడకూడదు. అందరూ కూడా ఏకగ్రీవంగా దీనిని బలపరచిన విషయం కూడా మీకు తెలుసు. హంతకులు ఎవరో తెలియకుండా కాంగ్రెస్‌పైన నిందారోపణ చేయడం ఎంతవరకూ సమంజసం? ఎలక్షన్స్ అయినప్పుడు బలహీన వర్గాలవారు కాంగ్రెస్‌కు ఓటు వేశారని, టి.డి.పి. వారికి ఓటు వేయలేదని ఇలా చేయడం సబబు కాదు. ఇలా బలహీనవర్గాల పైన మూకుమ్మడిగా దాడిచేయడం, ఆస్తిపాస్తులను దోచుకోవడం భీభత్సం సృష్టించి స్వైర్యంవిహారం చేసిన సంఘటనతో, లక్షలాది రూపాయలు కొల్లోవడం జరిగింది. ఈ రకంగా జరుగుతున్న దానిని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. ఇక ముందు రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా వర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. ఎప్పుడూ కూడా ఏ పార్టీనాయకుడు చనిపోయినా ప్రత్యర్థులపైన దాడిచేయడం కొనసాగుతోంది. ఇది మంచి పద్ధతి కాదు. ఇది మన ప్రజాస్వామ్య పద్ధతిలో తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉంది. హోంమినిస్టర్ లక్ష్మయ్యనాయుడు ఇంటికి వెళ్లి పరామర్శించడం తప్పుకాదు. వారి కుటుంబాన్ని పరామర్శించవచ్చు. అయితే బలహీనవర్గాలు, దళితులు ఉన్న ప్రదేశానికి వెళ్లవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉండగా అలా వెళ్లకపోవడం భావ్యం కాదు. కేవలం మీపార్టీయొక్క కార్యకర్తలకు సానుభూతి తెలియజేశారనే నిందారోపణ ఉంటుంది.

11.30 ఉ.

కాబట్టి సంఘటన ఎక్కడ జరిగినా, ఏ వర్గాలలో జరిగినప్పటికి కూడా ఆ వర్గాలను స్థానికంగా అక్కడి గ్రామాలను సందర్శించడం సముచితం కాదు. కాబట్టి వారు స్థానికంగా అక్కడి గ్రామాలను సందర్శించడం. కాబట్టి వారు తప్పకుండా అక్కడకు వెళ్లవలసిన పరిస్థితి ఉండెను. కానీ వెళ్లలేకపోయారు. అదేగాకుండా సున్నితమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దళిత వర్గానికి చెందిన అంబేద్కర్ విగ్రహం యొక్క చేతిని కొంతమంది విరగ్గొట్టడానికి మనందరం ఖండించవలసిన అవసరం ఉన్నది. కనీసం ఆ విగ్రహం దగ్గరకువెళ్లి దానినీ చూశారా అని నేను హోంమంత్రిగారిని అడుగుతున్నాను. ఈ సంఘటన జరిగి నెల రోజులు అవుతున్నా ఇది కాంగ్రెస్‌వారి చర్య అని

రూలు-304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము: ప్రకాశం జిల్లా కందుకూరులో జరిగిన దహనకాండ, లూటీ గురించి.

చెప్పి చేతులు దులుపుకొంటున్నారు. అతనిని చంపింది జనశక్తి వాళ్లు అనే విషయం కాంగ్రెస్‌వాళ్లు స్పష్టంగా చెబుతున్నారు. కానీ హత్యకు కారకులయిన హంతకులను ఎందుకు ఇంతవరకు పట్టుకోలేకపోతున్నారు? ఎందుకు వివరణ ఇవ్వలేకపోతున్నారనేది అనుమానాస్పదంగా వున్నది. అందుచేత ఇలాంటి శక్తులను ప్రోత్సహిస్తున్న పరిస్థితులు ఏర్పడుతున్నట్లు అనుమానం కలుగుతున్నది. కాంగ్రెస్‌పార్టీ, తెలుగుదేశం పార్టీ ఒక దగ్గర బి.జె.పి. పార్టీ ఈ రకంగా ప్రత్యర్థులను ఎన్నుకొని అక్కడున్న పార్టీ కార్యకర్తలను ఓటర్లను భయభ్రాంతులను చేసి ఈ రకంగా బలంవున్న వాళ్లు, అధికారపార్టీలో ఉన్నవాళ్లు, దౌర్జన్యాలు చేయడాన్ని అరికట్టవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఈ రకంగా కొనసాగుతూ ఉంటే బలహీనవర్గాలకు రక్షణ ఎవరు కల్పిస్తారు? ఈ విషయంలో ఇప్పటికయినా మంత్రివర్యులు స్పష్టమైన జవాబు చెప్పాలి. ఇక్కడ హత్యకు కారకులు ఎవరనేది పోలీసు అధికారులు తేల్చే పరిస్థితిలో లేరు. కాబట్టి వాళ్లు ఇప్పటివరకు హంతకులను పట్టుకోలేకపోతున్నారు కాబట్టి దీనిపైన జుడీషియల్ విచారణ చేయించాలి. 70 లక్షల రూపాయల విలువచేసే నష్టం జరిగిందని చెబుతున్నారు కానీ అక్కడ కోట్ల రూపాయల విలువచేసే ఆస్తి నష్టం జరిగిందనేది అందరికి తెలిసిన విషయమే. ఎక్కడబడితే అక్కడ షీదులవెంట స్వైరవిహారం చేయడం ఎంతవరకు సమంజసం? ఇదంతా కాంగ్రెస్ వాదులు చేశారని చెప్పుకుంటున్న సందర్భాలలో జుడీషియల్ విచారణ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఇందులోఒకే పార్టీకి సంబంధం ఉన్నవాళ్లు కాదు. అన్ని పార్టీల వాళ్లు ఉంటారు. అందుచేత ఈ రకంగా దాడి చేయడానికి కొంతమందిని ఆసరా తీసుకొని సంఘవిద్రోహ శక్తులు మధ్యలో వచ్చి ప్రవేశించారనేది ఇవాళ తేల్చవలసిన అవసరం ఉన్నది. నష్టపోయిన వారికి సంబంధించి దాదాపు 87కేసులు రిజిస్టర్ చేశామని చెబుతున్నారు. కానీ రిజిస్టర్ చేయడంవరకే చెప్పుకోవడం జరుగుతున్నది. మరి ఆస్తులు కోల్పోయిన వాళ్లకు నష్టపరిహారం చెల్లించారా? నష్టపరిహారం విషయంలో కూడా కలెక్టర్‌చేత వెంటనే సర్వే చేయించి నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నాను. మండలాధ్యక్షులు లక్ష్మయ్యనాయుడుగారి హత్యకు కారకులు ఎవ్వరన్నది తెలియక పోయినా హత్యగావింపబడ్డారు కాబట్టి అతని కుటుంబ సభ్యులకు 5 లక్షల ఉపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతున్నాను. అదేరకంగా తీవ్రంగా బుల్లెట్‌గాయాలు తగిలి బాధపడుతున్న సహచరుడికి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా యివ్వాలని కోరుతున్నాను. అదేరకంగా ఈ పూర్వాపరాలు స్పష్టంగా సమగ్రంగా తెలుసుకోవాలంటే జుడీషియల్ విచారణ చేయిస్తేనే బాగుంటుందని మా పార్టీ తరపున కోరుతున్నాను. ఇకముందు ఇలాంటి హత్యా రాజకీయాలకు, తావుయివ్వకుండా ఎవ్వరయినా, ఏ పార్టీ కార్యకర్తలయినా చనిపోతే భేదభావం సృష్టించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. లక్ష్మయ్యనాయుడుగారి విషయంలో పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలం అయింది. యుద్ధప్రాతిపదిక మీద సత్వరమే అక్కడ చర్యలు తీసుకొన్నట్లయితే ఇంత అన్యాయం జరిగేది కాదు. అందుచేత ప్రభుత్వం దీనిపైన వివరణ యివ్వాలని కోరుకొంటూ చివరగా మరొకసారి వారికి నష్ట పరిహారం చెల్లించాలని, అదేరకంగా జుడీషియల్ విచారణ జరపాలని కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మాధవరెడ్డిగారు స్టేట్‌మెంట్ ఇవ్వండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్ష, ····

(అంతరాయం)

శ్రీ ఎం· నరసింహులు(ఆలేరు):– అధ్యక్ష, ····

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్ష, ···

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– అధ్యక్ష, నరసింహులుగారు మాట్లాడుతారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఫ్లోలేదు· క్లారిఫికేషన్స్‌కు అవకాశం యిస్తాను·

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– రెండు నిమిషాల సమయం యివ్వండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నరసింహులు తెలుగుదేశం పార్టీ అండీ· మీకు ఆయనతో ఏమిటి సంబంధం?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– నరసింహులుగారు మాట్లాడడానికి స్పీకర్‌గారు కూడా ఒప్పుకొన్నారు సర్·

శ్రీ ఎం· నరసింహులు:– అధ్యక్ష, ····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కాంగ్రెస్ వాళ్లు ఏదో అడుగుతున్నారు· మధ్యలో మీరు ఎందుకు లేస్తారు నరసింహులుగారు కూర్చోండి·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్(డోర్నకల్):– నరసింహులుగారికి సమయం యివ్వండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– సమయం యివ్వండి సర్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మాధవరెడ్డిగారు మాట్లాడండి·

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– ఇది ఏరకంగా సమంజసం?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– స్పీకర్‌గారు చెప్పిన ప్రకారమే చేస్తున్నాను· క్లారిఫికేషన్స్‌కు ఇస్తున్నాను·

(అదే సమయంలో, కన్నా లక్ష్మీనారాయణగారు, రెడ్యానాయక్‌గారు, జీవన్‌రెడ్డిగారు పోడియం వద్దకు వెళ్లి నరసింహులుగారు మాట్లాడడానికి సమయం ఇవ్వాలని అడగసాగారు)·

నరసింహులుగారు సిగ్నెటరీ కాదు· నరసింహులుగారి మీద మీకు ఎందుకు ప్రేమ? గాదె వెంకటరెడ్డిగారికి రెండు నిమిషాలు సమయం ఇస్తాను· ఆయన మాట్లాడుతారు· నరసింహులుగారి తరఫున మీరు ఎందుకు వకాల్తా పుచ్చుకొంటారు? దయచేసి మీ, మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి· వెంకటరెడ్డిగారు మాట్లాడండి·

రూలు-304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము: ప్రకాశం జిల్లా కందుకూరులో జరిగిన దహనకాండ, లూటీ గురించి.

(శ్రీ కన్నా లక్ష్మినారాయణగారు, రెడ్యానాయక్‌గారు, శేషన్‌రెడ్డిగారు వారి, వారి స్థానాలకు వెళ్ళి కూర్చోవడం జరిగింది).

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయులైన జనార్ధన్‌రెడ్డిగారు చాలా విషయాలు వివరంగా చెప్పడం జరిగింది. నేను ఒక విషయం మాత్రం మనవిచేయాలని అనుకొంటున్నాను. I want to refer to the reply that is given by the Governmet. లక్ష్మయ్యగారిని జనశక్తి, నర్సలైట్స్ చంపారని రాష్ట్రం మొత్తం మరియు పత్రికలు ఘోషిస్తూ ఉన్నాయి. వాళ్ళే స్వయంగా పోలీసులకు, ప్రెస్ వాళ్ళకు చెబుతూ ఉన్నారు. In the reply it is stated like this: 'It was suspected that the murder was at the behest of the local Congress(I) leaders. స్టేట్‌మెంట్ ఏదయితే ఉన్నదో అది తీవ్రమైన విషయం అని మనవిచేస్తున్నాను. నిజంగా కాంగ్రెస్ వాదులే హత్యచేసి వుంటే మరి యింతవరు ఎందుకు అరెస్టు చేయలేదు? ఇతనిని హత్య చేసింది జనశక్తి, నర్సలైట్స్ అని పోలీసు డిపార్ట్‌మెంట్ మరియు రాష్ట్రం మొత్తం ఒప్పుకొంటూ వుంటే ప్రభుత్వ విధానం ఎలా వున్నదంటే ఇది కాంగ్రెస్ వాదులే చేశారనేది దారుణమైన విషయం. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. అందువల్ల గవర్నమెంట్‌ది కందుకూరి విషయంలో ఏ విధంగా పార్షియల్‌గా బిహేవ్ చేస్తుందో, ముఖ్యమంత్రిగారు కావచ్చు, హోంశాఖ మంత్రిగారు కావచ్చు, ఇంకొకరు కావచ్చు, దీనిని బట్టి అర్థం చేసుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీలోనే పూర్తిగా కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్స్ వున్నవి. కనుక మొత్తంమీద లూటీలు కానీ, సామాన్లు తగులబెట్టడం కానీ కందుకూరు పట్టణంలో వరుసగా ఏదయినా ఇలా జరిగితే ఎలా? ఒక బజారు, ఇంకొక బజారు అని గాకుండా, కాంగ్రెస్ వాదులని గాకుండా ఇళ్ళు దోపిడీ చేయడం కానీ, సామాను తగులబెట్టడం కానీ, డబ్బు తీసుకు వెళ్ళడం గానీ, బంగారం కాజేయడం కానీ, ఇవన్నీ చేశారంటే....

(అధికారపక్షం నుంచి అంతరాయం)

ఇది వారికి సంబంధం లేదు. They happened to be Congress workers and leaders.

11.40 పి.

(Interruptions)

ఇది పద్ధతి కాదు.

(ఇంటరప్షన్స్)

ఇది మంచి సాంప్రదాయం కాదు.

(ఇంటరప్షన్స్)

వారిని కంట్రోల్‌లో ఉంచండి.

(శ్రీ డి. ఆంజనేయులునుండి అంతరాయం)

అధ్యక్షా, నేను మాట్లాడుతూ వుంటే మధ్యలో యిదేమిటి? ఏమిటండీ యిది?

(అధికార పార్టీ, కాంగ్రెస్‌పార్టీ సభ్యులనుండి యింటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- షేమ్‌షేమ్ షేక్ యువర్ షీట్స్.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, ఏమిటండీ వారి విధానం?

శ్రీ డి. నరేంద్రకుమార్(షాద్‌నగర్):- ఇంతకుముందు వారు ఏమి చేశారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. ఆంజనేయులు(కొండపి):- అధ్యక్షా, ఏమిటి వారు మాట్లాడేది?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఆంజనేయులూ, కూర్చో, ఇది పద్ధతి కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆంజనేయులుగారూ, కూర్చోండి. మీరు యిక్కడ ఎందుకు వోటాడుకోవడం?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- కాంగ్రెస్‌వారి యొక్క యిళ్లే దోపిడీకి గురి అయ్యాయి. I am speaking from the statement supplied by the Government. అధ్యక్షా, నేను ప్రభుత్వం యిచ్చిన స్టేట్‌మెంట్ చదువుతున్నాను.

(ఇంటరప్షన్స్)

గవర్నమెంట్ స్టేట్‌మెంట్ పార్షియల్‌గా, పార్టీజాన్‌గా ఉంది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- షేమ్‌షేమ్ కూర్చోండి. దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, నేనేమీ కొత్త విషయాలు చెప్పడం లేదు. నేను గవర్నమెంట్ యిచ్చిన స్టేట్‌మెంట్ చదువుతున్నాను. I am speaking about that. 'It was suspected that the....'

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఏమిటి యిదంతా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- షేమ్‌షేమ్ కూర్చోండి.

Sri Gade Venkat Reddy:- "There was an immediate upsurge of emotions among his followers who gathered in large numbers and later went on attacking properties of several people who were supposed to be Congress-I followers." నేను ఇదంతా చదువుతూ ఉంటే ఆ పార్టీవారు బాధపడితే ఎలా? నేను మనవిచేస్తున్నాను. This is a statement supplied by the Government. It is a statement that is given

only to help the Telugu Desam people and the local leaders of Telugu Desam only. It is a partisan statement. మరొక విషయం మనవిచేస్తున్నాను· కోట్లరూపాయల నష్టం జరుగుతే· రు·75 లక్షల నష్టం జరిగి నట్లుగా ఎస్టిమేట్ చేయడం అనేది దారుణంగా ఉంది·

(ఇంటరప్షన్స్)

ఐ·ఎ·ఎస్· ఆఫీసర్‌ను ఎవరినయినా పంపించి ఎసెస్ చేయమనండి· వంగవీటి మోహన రంగారావు హత్య సందర్భంగా, రాజీవ్‌గాంధీ హత్య సందర్భంగా వివిధంగానయితే కాంపెన్‌సేషన్ పే చేశారో, అదే విధంగా ఈ సందర్భంగా కూడా కాంపెన్‌సేషన్ పే చేయవలసిందిగా కోరుతున్నాను· నష్టపోయినవారందరూ షికర్ సెక్షన్స్‌కు చెందినవారు· బంకుల్లో సిగరెట్లు అమ్ముకునేవారు· కిళ్లీలు అమ్ముకునేవారు· స్మాకిళ్లు రిపేరే చేసే దుకాణాల వారు· కాబ్లీలర్స్, షికర్‌సెక్షన్స్‌వారు వున్నారు· వారికి యిన్‌షీడియట్ రిలీఫ్‌గా ఐదువేల రూపాయల్, పదివేల రూపాయల్ యివ్వండి· గవర్నమెంట్ వారి రెస్పాన్సిబిలిటీ రావాలి· నేను స్పెసిఫిక్‌గా చెబుతున్నాను· We are condemning wholeheartedly the attack on Sri Lakshmiah Naidu and the murder. We are not supporting the murder. You take action whatever you like against the culprits, the real culprits - అనేమాట మనవిచేస్తున్నాను· I am sending a petition against those who are responsible for the attack by those whose properties were lost. Let it be enquired by a judicial authority and compensation paid. I am sending the papers to you, Sir.

(Papers were sent to the Hon'ble Deputy Speaker).

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, నర్సింహులు గారికి అవకాశం యివ్వాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హోంశాఖ మంత్రిగారి రిప్లయ్ తరువాత క్లారిఫికేషన్స్ సందర్భంగా అవకాశం యిస్తాను·

(ఇంటరప్షన్స్)

ప్లీజ్ కూర్చోండి· తరువాత అవకాశం యిస్తాను· మాధవరెడ్డిగారూ, రిప్లయ్ యివ్వండి·

హోంశాఖ మంత్రి (శ్రీ ఎ· మాధవరెడ్డి):- అధ్యక్షా, 25·2·98వ తేదీ సాయంకాలం దాదాపు (20·00) 8 గంటలకు ప్రకాశంజిల్లా, ఓలేటివారిపాలెం, (బి·డి·పి) మండల ప్రజాపరిషత్తు ప్రెసిడెంటు శ్రీ చిడిపోతుల లక్ష్మయ్య నాయుడు, కందుకూరు పట్టణం బజాజ్ షోరూము ముందు ఇతరులతో కలసి కూర్చుని వున్నారు· ఆ సమయంలో కొంతమంది అపరిచిత వ్యక్తులు అక్కడికి వచ్చి, శ్రీ లక్ష్మయ్య నాయుడుపైన ఆయన

సహచరులలో ఒకరిపైన కాల్పులు జరిపి ఆ ప్రదేశం నుండి పారిపోయారు. శ్రీ లక్ష్మయ్య నాయుడు వెంటనే మరణించాడు. ఆయన సహచరుడికి తగిలిన బులెట్టు గాయానికి ఆసుపత్రిలో చికిత్సచేయడం జరిగింది. స్థానిక కాంగ్రెస్(ఐ) నాయకులు షోభ్యర్థులంతో హత్య జరిగినట్లు అనుమానించడం జరిగింది. శ్రీ లక్ష్మయ్య నాయుడు పేరు ప్రఖ్యాతులు కలిగిన టి.డి.పి. నాయకుడు అయినందున అక్కడ ఎక్కువ సంఖ్యలో గుమిగూడిన ఆయన అనుచరులలో వెంటనే ఉద్రేకం పెల్లుబుకి, కాంగ్రెస్-ఐ పార్టీ అనుచరులుగా భావించిన పలువురు ప్రజల ఆస్తులపై దాడులుచేయడం ప్రారంభించారు. క్రొన్ని గృహ దహనాలు జరిగాయి. ఆస్తులకు నష్టం కలుగజేయడం, దుకాణాలను ధ్వంసుచేయడం. మోటారు వాహనాలు మొదలైన వాటికి నష్టం కలుగజేయడం జరిగింది. ఈ దాడులలో దాదాపుగా రూ.75 లక్షల నష్టం జరిగినట్లు అంచనా వేయడం జరిగింది. దాడులలో ఎక్కువ భాగం రోడ్డుపక్కన దుకాణాలు(35), బడ్డి దుకాణాలు, (25) రోడ్డు పక్క పార్కు చేసిన వాహనాలపైన జరిగాయి. ఈ ప్రతీకార హింసాత్మక సంఘటనలు దాదాపుగా వెంటనే జరిగాయి. ఆ రోజున పోలీసులు తక్కువగా వుండటం కూడ ఇందుకు కారణమయింది. కందుకూరు పట్టణంలోని పోలీసు అధికార్లందరు దాదాపుగా కందుకూరు పట్టణం నుండి సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రదేశాలలో బందోబస్తు డ్యూటీలో నియమించడమైనది. ఒక పోలీసు ఎస్.ఐ. తన క్రింద్రిమంది సిబ్బందితో తక్షణమే పరిస్థితిని అదుపులోకి తీసుకొని ఆస్తులను మరింత ధ్వంసం కాకుండా నివారించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసు సూపరింటెండెంటు లభ్యంగావున్న సిబ్బందితో కందుకూరుకు చేరుకొని అల్లరి మూకలు మరింత విధ్వంసానికి పాల్పడకుండా నిరోధించారు. పోలీసులపై రాళ్ళ విసరగా వారు కాల్పులు జరిపారు. మంటలను ఆర్పడానికి తగిన చర్యలు తీసుకున్నారు. ఘర్షణలను నివారించడానికి సి.ఆర్.పి.ఎఫ్. ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సుతోపాటు అదనపు పోలీసు బలగాలను కూడా తరలించడమైనది.

శ్రీ లక్ష్మయ్యనాయుడు హత్యకేసును సి.బి.సి.ఐ.డి.కి అప్పగించడమైనది. దహనాలు, ఆస్తుల నష్టానికి సంబంధించి 57 కేసులను రిజిస్టరుచేయడమైనది. ఈ కేసులు జిల్లా పోలీసు అధికారుల దర్యాప్తులో వున్నాయి. ఈ దాడులలో పాల్గొన్న క్రొంతమంది వ్యక్తులను గుర్తించడమైనది. ఇప్పటివరకు 8 మందిని అరెస్టు చేయడమైనది. శ్రీ లక్ష్మయ్య నాయుడు హత్యకు సంబంధించి ఎవరిని అరెస్టు చేయలేదు.

గౌరవసభ్యులు జనార్ధనరెడ్డిగారు, బాల్‌రెడ్డిగారు, వెంకటరెడ్డిగారు వివిధ విషయాల మీద చెప్పడం జరిగింది. హత్యజరిగిన సందర్భంలో ఎవరిపైద అనుమానం వున్నదనే విషయం చెప్పడమే కాకుండా, ఆ సందర్భంగా కాంగ్రెస్‌వారి ఆస్తులపైద, రోడ్డుపక్కన ఉన్న దుకాణాలపైద జరిగిన దాడులు, అగ్నినష్టం గురించి కూడా వివరంగా చెప్పడం జరిగింది. అందులో చాలామంది పేదవారు, ఆర్థికంగా వెనుకబడిన వారు ఉన్నారు. వారికి ఆర్థిక సహాయం చేయాలనే ఆలోచనతో రెండవరోజే ప్రభుత్వం 32 మందికి ఒక్కొక్కరికి రు.1,000 చొప్పున ఎక్స్‌గ్రేషియాగా క్రొంతడబ్బు యివ్వడం జరిగింది. వారు మరల వ్యాపారం చేసుక్రోవడంకోసం, లోన్స్ యివ్వడానికి తగువర్యలు తీసుకుంటాము. క్రొందరికి లోన్స్ యిచ్చాము. మిగతా 20మందిని అడిషనల్‌గా ఐడెంటిఫైచేసి, వారికి కూడా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, ఐ.ఆర్.డి.పి., డి.ఆర్.డి.ఎ. మొదలగు పథకాల ద్వారా రుణాలు యిప్పి వారు వ్యాపారం చేసుక్రోవడం క్రొరకు ప్రభుత్వపరంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

హత్యకు సంబంధించి సిఐడి దర్యాప్తుక్రొరకు యిచ్చాము. నిందితులను గుర్తించి తగు చర్యలు తీసుకుంటాము. ఆస్తులు ధ్వంసం అయిన సంఘటనకు సంబంధించి క్రొందరిని అరెస్టుచేశాము. మిగతావారిమీద చర్యలు తీసుక్రోవడం జరుగుతుంది. నేను అక్కడికి వెళ్ళిన సందర్భంలో లక్ష్మయ్యనాయుడుగారి గ్రామానికి వెళ్ళాను. కందుకూరు గ్రామంలో రెండు స్థలాల్లో ఆగేను. ఆస్తుల ధ్వంసాన్ని నేను చూడడం జరిగింది. నేను ఒంగోలుకు వచ్చిన

తరువాత, కాంగ్రెస్‌పార్టీ నాయకులు నన్ను కలిశారు. రిప్రజంటేషన్స్ కూడా యిచ్చారు. హత్యజరిగిన తరువాత జరిగిన ఆస్తుల నష్టం గురించి నేను చూడడం జరిగింది. అని నేను వారికి చెప్పాను. ఆస్తుల ధ్వంసం విషయంలో వాస్తవాలను ఒప్పుకోవడం జరిగింది. జరగ లేదని చెప్పడం లేదు. ఏదిఏమైనప్పటికీ హోం మినిస్టర్‌గా నాపైద బాధ్యత ఉంది. అందువల్ల రెండు స్కాల్స్‌లో అది, జరిగిన సంఘటనలను మాశాను. సంబంధిత కాంగ్రెసీ నాయకులతో వర్నించడం జరిగింది. ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేస్తున్నాను.

11-50 ఉ. Sri Gade Venkat Reddy:- Sir, our main demand is that you assess the damage that is caused to the people, send one I.A.S. Officers' team and assess the damage, secondly judicial enquiry should be conducted into the murder, looting and arson and thirdly those who are responsible for this should be arrested. These are our three demands, Sir. 87 కేసులు బుక్ అయితే కేవలం 32 మందికి ఏదో వెయ్యేసి రూపాయలిచ్చామన్నారు. అది అంత సమర్థనీయం కాదు. అందువల్ల వేల రూపాయలు నష్టపోయిన చిన్న, చిన్న షాపోళ్ళకు కూడ 5, 10 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వండి ఇంటిరిమ్ రిలీఫ్ ఇప్పి వారిని ఆదుకోవలసిందిగానే. రెస్పాన్సిబుల్ పర్సన్స్‌ను అరెస్టు చేయవలసిందిగాను కోరుతున్నాను. అదేవిధంగా జుడీషియల్ ఎంక్వయిరీకి ఆర్డర్ చేయండి. నిజానిజాలు బయట పడతాయి. ఆ సంఘటనకు కాంగ్రెస్‌వాళ్ళే బాధ్యులని అవతల వాళ్లు చెప్పడం, కాదు జనశక్తి వాళ్ళ ప్రమేయం అని ఇంకొంత మంది ఈ రకంగా పరస్పర విరుద్ధమైన ప్రకటనలు వస్తున్నాయి. నిజం బయట పడాలంటే జుడీషియల్ ఎంక్వయిరీ చేయండి. లక్ష్మయ్యనాయుడి హత్య తరువాత దళిత సంఘాలు కూడ ఆందోళన చేశారు. ఆ ఆందోళన ఎంతవరకు పోయిందంటే, అంబేద్కర్ విగ్రహం చేయికూడ కొట్టేసంత వరకు వచ్చింది. ఆ విధంగా విధ్వంస కాండ కందుకూరులో జరిగింది. దాన్ని గురించి ఆందోళన చేయమని కోరుతున్నాను. జుడీషియల్ ఎంక్వయిరీ చేయండి. నష్టపరిహారం ఇవ్వండి. రెస్పాన్సిబుల్ పర్సన్స్‌ను కూడ అరెస్టు చేయాలని మరొకసారి ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

డాక్టర్ డి. శివరాం (కందుకూరు):- అధ్యక్షా, ఇప్పుడు ఒక దురదృష్టకరమైన సంఘటన గురించి జవార్ఘన్‌రెడ్డిగారూ, వెంకటరెడ్డిగారూ, బాల్‌రెడ్డిగారూ కొన్ని ప్రస్తావనలు చేశారు. నేను అంత పెద్దగా వాళ్లను డిస్‌ప్యూట్ చేసేవాడిని కాదు. కాకపోతే నన్ను పర్సనల్‌గా నిందించారు కాబట్టి ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడానికి మీ పర్మిషన్ తీసుకొన్నాను.

కందుకూరులో హత్య చేయబడిన లక్ష్మయ్యనాయుడు నా మేనల్లుడు. ఆయన మండల పరిషత్ అధ్యక్షుడు. చాల అఫ్-కమింగ్ యంగ్ ఫెలో. హత్య కేసు బుక్ చేసేది జవార్ఘన్‌రెడ్డిగారో, పోలీసువాళ్లో తెలియదు కాని....

(శ్రీ గాదె వెంకటరెడ్డి నుండి అంతరాయం)

వెంకటరెడ్డిగారూ నన్ను చెప్పనీయండి. లక్ష్మయ్యనాయుడు చాలా ప్రజాభిమానం కల్గిన మనిషి. ఆరోజు సాయంత్రం ఆరున్నర గంటలకు ఆయన, నేను, మా కుటుంబ సభ్యులం శ్రీశైలం నుండి వచ్చాం. తరువాత 7 గంటలవరకు మా ఇంట్లోనే ఉన్నాడు. ఆ తర్వాత అతను, అతని స్నేహితులు బయటకు వెళ్లి, బజాజ్ షోరూమ్ ముందు ఉండగా, అతన్ని అక్కడ మర్డర్‌చేయడం జరిగింది. అక్కడి నుండి అతన్ని హాస్పిటల్‌కు తీసుకొని వెళ్తూ, దారిలో మా ఇల్లు ఉండడంవల్ల నన్ను కూడ రమ్మని చెప్పడంతో అందరం

కలసి హాస్పిటల్‌కు వెళ్లడం జరిగింది. నేను కూడ స్వయంగా ఒక పర్యటన్ అయినందున, అక్కడి డాక్టరుతో కలిసి పరీక్షించిన తరువాత అతను పనిచేయనట్లుగా నేను డిక్లేర్ చేయడం జరిగింది. కాంగ్రెస్‌వాళ్లకు తెలియని విషయం ఒకటి ఉంది. నేను స్వయంగా డాక్టర్‌ని. కాబట్టి నేను ప్రాణాలు పోయడం తప్ప, క్షీయడం తెలియనివాడిని. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం చేసే అలవాటు నాకు ఏనాడు లేదు. ఇదేదో కాంగ్రెస్ నాయకులు – ఇక్కడ ఉన్న నాయకులు ఏదో చెపుతారు. కావాలని చెప్పినా చెపుతారు. కాని మా ఊరుకి వచ్చి కాంగ్రెస్‌కు ఓటువేసిన వాళ్లను వచ్చి అడిగినా నిజం తెలుస్తుంది. ఆ విధంగా కాంగ్రెస్‌కు ఓటువేసిన వాళ్లు నన్ను అన్నా భరిస్తాను కాని, ఇక్కడ కూర్చొన్న నాయకులు ఆరోపిస్తే భరించలేను. మేము కూడ హత్య తరువాత జరిగిన సంఘటనలకు బాధపడ్డాం. లక్ష్మయ్యనాయుడు నా స్వంత అల్లుడు. నాకు కావలసిన అతి ముఖ్య నాయకుడు. మేమంతా ఆ రాత్రి 11 గంటల వరకు హాస్పిటల్‌లోనే ఉన్నాం. రాత్రి 11 గంటలకు ఒంగోలు డిస్పెన్సరీ హాస్పిటల్ నుండి ఫోన్ వచ్చింది. ఇంకొక బులెట్ ఇంజూర్ అయినా పేషెంట్‌ను ఒంగోలునుండి గుంటూరుకు షిఫ్ట్ చేయాలని చెప్పడంతో రాత్రి 11 గంటలకు మళ్లీ హాస్పిటల్‌కి వెళ్లి పేషెంట్‌ను గుంటూరుకు తీసుకొని వెళ్లడం జరిగింది. అప్పుడే కరణం బలరామకృష్ణమూర్తి, మిగతా తెలుగుదేశం నాయకులు వచ్చి మమ్మల్ని పరామర్శించడం జరిగింది. మేము అక్కడ ఉండగానే జాయింట్ కలెక్టర్ మాకు ఫోన్‌చేసి, కలెక్టరు శ్రీశైలంలో ఉన్నారు. మీరు వెంటనే పోయి (కందుకూరుకు) అక్కడ జరుగుతున్న గొడవలను దయచేసి పోలీసుల సహాయంతో ఆపవలసిందిగా కోరడం జరిగింది. వెంటనే నేను, మా కరణం బలరామకృష్ణమూర్తి ముందుగా ఎస్.పి. ఇంటికి వెళ్లడం జరిగింది. అయితే మేము కందుకూరుకు చేరుకొనే లోపలే మొత్తం విధ్వంసకాండ జరిగిపోయింది. మేము వెళ్లిన తరువాత కూడ కొంత విధ్వంసకాండ జరిగితే, దానిని అదుపు చేయడం జరిగింది. ఇదంతా కూడ పోలీసులముందే జరిగింది. జాయింట్‌కలెక్టరు కోరిక మేరకే ఆ సంఘటన స్థలానికి పోవడం జరిగింది. అక్కడ ఉన్న ప్రతి ఒకవాళ్లకు చెప్పడం జరిగింది. మేము ఉన్నాం. భయపడవద్దు అని ధైర్యం ఇచ్చాం.

కందుకూరు, జనార్దన్‌రెడ్డి, వెంకటరెడ్డిల స్వంత ఊరు కాదు. అది నా స్వంత ఊరు. తెల్లారి లేస్తే మేము ఒకరి మొఖాలు ఒకరం చూసుకోవాలి. ఏ పార్టీకి చెందిన వారైన, లక్ష్మయ్యనాయుడు ప్రజాభిమానం కల్గిన ఒక నాయకుడు. ఇక్కడ జనార్దన్ రెడ్డికి ఎంత ప్రజాభిమానం ఉందో, రాజీవ్‌గాంధీకి దేశంలో ఎంత ప్రజాభిమానం ఉందో అంతే ప్రజాభిమానం పొందినవాడు లక్ష్మయ్యనాయుడు. నెక్స్ డే పొద్దునే సి.ఎం.గారికి ఫోన్‌చేసి జరిగిన విధ్వంసకాండ గురించి చెప్పి నష్టపోయిన వారందరికి సహాయం చేయమని కోరడం జరిగింది. నేను కూడ బాధ్యతగల ప్రజా నాయకుడిని. ఇలాంటి విధానాలను నేను ఏనాడు ప్రోత్సహించడం కాని, చేయడం కాని అసలే లేదు. కావాలంటే మా నియోజక వర్గ ప్రజలను అడిగి తెలుసుకోండి. నేను ఒక్కటే విన్నవించుకొంటున్నాను- హత్యచేసి వెళ్లిపోతూ జనశక్తి జిందాబాద్ అని అరచుకొంటూ వెళ్లారని చెప్పారు. అయితే కాంగ్రెస్

జిందాబాద్ అని అరిచినట్లుగా కూడ నాకు చెప్పారు· ఎవరు చేశారో Government should look into this. సిఐసిఐడి ఎంక్వయిరీ జరుగుతున్నది· దోషులు ఎవరో బయట పడతారు· 16వ తేదీన మా పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి శ్రీనివాస్‌రెడ్డి ఒక పబ్లిక్ స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది· అన్ని న్యూస్‌పేపర్స్‌లోనూ వచ్చింది····

శ్రీ పి· జనార్దన్‌రెడ్డి:– అయన (శ్రీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి) పేరు ఇక్కడ ఎందుకు సార్? ఆయన పేరు తేసినందుకు మాకు కూడ అవకాశం ఇవ్వాలి····

శ్రీ డి· శివరాం:– మేము అయన (శ్రీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి) స్టేటమెంట్‌ను పెద్దస్థీరియస్‌గా కూడ తీసుకోలేదు· ఆ ప్రాంతంలో···

శ్రీ పి· జనార్దన్‌రెడ్డి:– సార్, ఇదేమి పక్షపాతం?

శ్రీ డి· శివరాం: శ్రీనివాస్‌రెడ్డి అనాడు దయచేసి రెండు మాటలు చెప్పి ముగిస్తాను · మీకు కావాలంటే నా దగ్గర పేపర్ స్టేట్‌మెంట్స్ ఉన్నాయి····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చాలండి···మాధవరెడ్డిగారూ చెప్పండి·

శ్రీ డి· శివరాం:– మీరు నాకు అవకాశం ఇవ్వాలి సార్···

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చాలసేపు చెప్పారండి· ప్లీజ్ మాధవరెడ్డిగారూ···· చెప్పురా?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– ఒకటి, రెండు సెంటెన్స్‌లతో ముగిస్తాడంటా సార్·

శ్రీ డి· ఆంజనేయులు:– సార్, నా గురించి కూడ చెప్పారు· రిప్లయ్ ఇచ్చేందుకు నాకు కూడ అవకాశం ఇవ్వాలి· మీరు నాకు పర్మిషన్ ఇవ్వాలి·

శ్రీ డి· శివరాం:– సార్,····

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుండి అంతరాయం)

12-00 మ·

శ్రీ డి· ఆంజనేయులు:– అధ్యక్షా,····

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా,····

డా· డి· శివరామ్:– అధ్యక్షా,····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కూర్చోండి· ప్లీడ్, ప్లీజ్···

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, ఈ సంఘటన మీద నేను చాలా వివరంగా వాస్తవాలు జరిగినవి జరిగినట్లు చెప్పాను·

(డా· డి· శివరామ్ స్పీకర్ పోడియం వద్దకు రాగానే ఒక గౌరవసభ్యుడు వారిని తిరిగి వెనుకకు తీసుకుని వెళ్ళారు·)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మాధవరెడ్డిగారూ మాట్లాడతారా లేక హౌసును అడ్జర్న్ చేయమంటారా? (డా· డి· శివరామ్‌ను ఉద్దేశించి) ప్లీడ్, కూర్చోండి· క్లారిఫికేషన్స్ అడగ మంటే స్పీచ్‌యిస్తే ఎట్లా? నో··· ప్లీడ్, కూర్చోండి·

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నేను ఈ సంఘటన మీద వివరంగా వాస్తవాలు చెప్పాను. దానిమీద, తీసుకున్న చర్యలు కూడా వివరించాను. లక్ష్మయ్యనాయుడుగారి మర్డరు కేసు సి.ఐ.డి.కి యిచ్చాము. ఆ తర్వాత జరిగిన సంఘటనలలో కూడా కేసులు బుక్‌చేశాము. కొందరిని అరెస్టు కూడా చేశాము. మిగతా వారిని ఐడెంటిఫై చేసి చర్యలు తీసుకోమని చెప్పాం. ఎవరైతే నష్టపోయారో, వారికి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వపరంగా అక్కడ కలెక్టరు తగు చర్యలు తీసుకుంటున్నారు.

(డా. డి. శివరామ్, శ్రీ సి. కృష్ణాయాదవ్ తమ స్థానాలలో నిలబడి మాట్లాడటానికి ప్రయత్నించారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏమిటిది? క్లారిఫికేషన్ అడగాలి గాని స్పీచ్ యిస్తారా? ఇది పద్ధతి కాదు. మీరేమీ నాకు చెప్పనవసరం లేదు. ప్లీజ్, కూర్చోండి. ప్లీజ్.

(శ్రీ ఎం. కాశిరెడ్డి, శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి, శ్రీ టి. భద్రయ్య కూడా లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు).

ప్లీజ్ కూర్చోండి. శివరామ్‌గారూ, మీరు సిగ్నేచర్ కాకపోయినా అవకాశం యిచ్చాను మీకు. చాలాసేపు మాట్లాడేరు. అభియోగం వచ్చిందని అడిగితే అవకాశం యిచ్చాను. చంద్రశేఖరరెడ్డిగారూ, ప్రశ్నదానిక్ మీరు రిక్వెస్టు చేయాల్సిన అవసరం లేదు. ప్లీజ్, చాలాసేపు అయన మాట్లాడేరు. ఏం చెబుతారు? చెప్పండి ఏం చెబుతారో.

డా. డి. శివరామ్:- అధ్యక్షా, వీళ్లు అక్కడ దుష్ప్రచారం జరిగేక అక్కడకు వచ్చి, శవాలమీద డబ్బులు ఏరుకోవడానికి వచ్చి, ఈ రాజకీయనాయకులు మమ్మల్ని బ్లేమ్ చేస్తే ఎట్లా భరించాలి? రండి, ఎలాంటి ఎంక్వయిరీకైనా సిద్ధంగా ఉన్నాం. అప్పుడే చేప్తాం. జనార్ధన్‌రెడ్డిగారు, గాదె వెంకటరెడ్డిగారు వారు చేసిన దానిమీద మేము కూడా పెడతాం. రేపు మేము కూడా 304 క్రింద నోటీసు యిచ్చాం, మాకు అవకాశం యివ్వండి. ఐదుగురిని హత్యచేశారు ఈ కాంగ్రెస్‌వాళ్లు. గాదె వెంకటరెడ్డిగారు చేశారని నేను చెప్పడం లేదు. ఈ కాంగ్రెస్‌వాళ్లు చేశారు. అది వర్చకి పెట్టండి. పూర్తయిన తర్వాతనే ఎవరి సంస్కృతి ఏమిటో బయట పడుతుంది. ఈ గూండాయిజాన్ని ఖండించడానికి మేము ముందుంటాం. వారు కాదు. దయచేసి, మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. లక్ష్మయ్యనాయుడి హత్యకు కారకులైనవారిని గుర్తించండి. అది కాంగ్రెస్ వారా? వారిని గుర్తించి శిక్షించాలి. ఈనాడు జరిగిన విధ్వంసంలో నష్టపోయిన వారందరికీ ఆస్తులబేధం లేకుండా అందరికీ సహాయం చేయాల్సిందిగా మీద్వారా కోరుకుంటున్నాను. ప్రభుత్వం అలీరెడీ స్పందించింది. ప్రతివారికీ పూర్తి సహాయం చేయాలని కోరుతున్నాను. వారు అభాండాలు వేసే పరిస్థితి మానుకోవాలి.

(కాంగ్రెసు పక్షం గౌ. సభ్యులంతా లేచి నిలబడ్డారు).

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నేను మీద్వారా మనవిచేసేది, ఈ 304 మా పార్టీ తరఫున మేము యివ్వడం జరిగింది. లక్ష్మయ్యనాయుడుగారి మర్డరు ఎవరు

చేశారో గాని, ఆ మర్డరును మేము తీవ్రంగా ఖండిస్తున్నాం· చేసిన వారిని అరెస్టు చేయండి· ఈ ప్రభుత్వం ఏం చేస్తోందీ? నిద్రపోతోందా? గాజులు తొడుక్కుని కూర్చుందా; చేతకాకపోతే కూర్చోవాలి· 5 మర్డర్లు చేశారంటున్నారు మరి మీ ప్రభుత్వం, మీ ముఖ్యమంత్రి వున్నారు· ఇది చేతగాని ప్రభుత్వమా? దమ్ము, ధైర్యం వుంటే ఏమి చేస్తోందీ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- షేమ్ షేమ్ కూర్చోండి·

(అంతరాయం)

The House is adjourned for fifteen minutes for Tea Break.

(Then the House adjourned at 12.10 p.m. for 15 minutes Tea Break).

12·20 ప్ర· (టీ విరామానంతరం శాసనసభను 12·22 నిమిషములకు తిరిగి ప్రారంభమయింది·)

(గౌరవ ఉపసభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు·)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బడ్జెట్ డిస్కషన్ మొదలు పెడదాము·

శ్రీమతి కె· ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- స్పీకర్ సార్, ప్రతి సెషన్‌లోనూ ఇదేమిటి సార్··· సార్···వాళ్లు ఏమి మాట్లాడినా ఊరుకుంటారా సార్?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- సార్, మేము వాకౌట్ చేస్తున్నాము·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వాకౌట్ చేస్తారుట· వారిని మాట్లాడనివ్వండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమిటంటే, హోం మంత్రిగారు ఏమీ చేయలేకపోయారు· మహిళా హోం మినిస్టరు అయినా వేయమని కోరుకొంటున్నాను· అని చెప్పడం జరిగింది· అందుకనే హోం మంత్రి గాజులు పెట్టుకున్నారు అని చెప్పడం జరిగింది· సార్, కందుకూరులో జరిగిన సంఘటనపై ఈ రోజు 304 నిబంధన క్రింద మాట్లాడాము· హోం మంత్రిగారు అక్కడికి వెళ్లి ఎవరినీ కలవలేదు· సెక్రటేరియట్‌లో ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి నాకు ఇన్ఫర్మేషన్ రాలేదని చెప్పారు· నేను ఫోన్ద్వారా మనవిచేసేది··· వారిని కూర్చోమనండి సార్··· ఇట్లా వుంటే ఎట్లా మాట్లాడుతాము·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతిభాభారతిగారూ, వాళ్లు వాకౌట్ చేస్తున్నారు· ఫోరు అడ్జర్నమెంటే ఎట్లా? కానివ్వండి·

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, సంఘటన జరిగి ఇప్పటికి నెలరోజులు అయింది కానీ ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. గవర్నమెంట్ నిద్రపోతుందా? మాధవరెడ్డిగారికి చేతకాకపోతే మహిళా హోంమంత్రిని పెట్టమని చెప్పడం జరిగింది. ఈ సంఘటన విషయంలో ప్రభుత్వం పక్షపాత వైఖరి అవలంభిస్తున్నది. వెంటనే వారికి 5 కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి. దీనిపై జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. ఈ ప్రభుత్వం, కాంగ్రెస్ కార్యకర్తలను, పార్టీకి ఓటువేసిన వారి ఇండ్లు తగులబెట్టడం జరిగింది. దీనిపై ప్రభుత్వం ఎవరినీ అరెస్టు చేయలేదు. వెంటనే అక్కడి ఎం.ఎల్.ఏ. శ్రీ డి. శివరాంను అరెస్టుచేయాలి. ఇందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.)

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, ప్రతి సెషన్‌లోనూ మీరు గమనించండి సార్. ఎప్పుడు చూసినా మహిళలను కించపరిచే విధంగా, మహిళలను ఏదోరకంగా, ఉద్దేశ పూర్వకంగా న్యూనతపరిచే విధంగా జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతున్నారు. జనాభాలో సగానికి పైగా మన రాష్ట్రంలో మహిళలు ఉన్నారు. వారి ఓట్లతో తను ఎన్నికలలో గెలిచి ఈ విధంగా మాట్లాడడం దారుణం. దీనికి మహిళలు బుద్ధి చెప్పి శిక్షిస్తారని తెలియ జేస్తున్నాను. ఎంత దారుణం అంటే ఫ్రస్ట్రేటెడ్‌గా వుండి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం – ఈ సందర్భంలో ఒకవేళ అపాలజీ చెప్పవలసి వస్తుందని వాకౌట్ చేశారు.

(అంతరాయం)

ఇంతకంటే సిగ్గుచేటు ఇంకేమయినా ఉందా? దీనికి మహిళలు బుద్ధిచెబుతారు, చెప్పి తీరుతారు. వారు ఈ హౌస్‌లోకి వస్తే మీరు అపాలజీ చెప్పించండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో, అదంతా వద్దు. మీరు దయచేసి కూర్చోండి. గవర్నమెంట్ బిల్స్‌మీద డిస్కషన్ జరగాలా వద్దా?

Sri P. Ashok Gajapathi Raju:- We would like to see that the discussions on Budget goes on. బడ్జెట్‌పైన డిస్కషన్ ఉంది. మోషన్ అండర్ రూల్స్ గురించి కూడా తమరు ఎట్లా డైరెక్షన్ ఇస్తే అట్లా చేస్తాము సార్, Whichever way, the Government is not coming in the way of the House.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు బడ్జెట్ డిస్కషన్ ప్రారంభిద్దాం.

(గౌరవ సభ్యుడు శ్రీ యస్ యతిరాజారావు లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు).

యతిరాజారావుగారూ, మీరు నోటీస్ ఆఫ్ మోషన్ ఇచ్చారు. ఇప్పుడు బడ్జెట్‌మీద డిస్కషన్ చేయాలని స్పీకర్‌గారు చెప్పారు. మీకు రేపు అవకాశం ఇస్తాను. దయచేసి కూర్చోండి.

1998-99 సంవత్సరపు బడ్జెట్‌పై సాధారణ చర్చ
(మొదటిరోజు)

12.30 మ.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఈ నెల 20వ తేదీన ఫైనాన్స్ మినిస్టరుగారు శాసనసభలో 1998-99 సంవత్సరానికి రు.238.45 కోట్ల లోటుతో బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఆంగ్లంలో ఉన్న 74 పేజీల తన ప్రసంగాన్ని ఒక గంట 43 నిమిషాలసేపు అనర్గళంగా, విషయాలను వారికి ఆంగ్లంలో వున్న భాషా ప్రావీణ్యతతో చదివి వినిపించారు.

తెలంగాణాలోఒక సామెత ఉన్నది. "మూసి మురవాలి, చెప్పుకు ఏడవాలి" అని. ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అశోక్‌గజపతిరాజుగారిని చూసి తప్పకుండా మురవాలి. వారి ఆకారం కాని, లేకపోతే, వారికి ఆంగ్లంలో వున్న భాషా ప్రావీణ్యత కాని లేకపోతే మాటిమాటికి వారు శాసనసభలో, కౌల్ అండ్ పగ్దర్ పుస్తకంలో వున్న అంశాలను చదివి వినిపించడం గాని, లేక వారికి గల సుదీర్ఘమైన రాజకీయానుభవం కాని, ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ కాని - ఇవన్నీ చూసి తప్పకుండా మురవాలి. కాని ఈ 74 పేజీల బడ్జెట్‌ను చూస్తే ఏడ్వక తప్పదు.

(అంతరాయం)

అధ్యక్షా, శాసనసభలో వున్న ప్రతిపక్ష పార్టీలు కాని, లేకపోతే ఆ ప్రక్కన ఉన్న అధికారపార్టీ శాసనసభ్యులు కాని, లేకపోతే ఆంధ్రారాష్ట్ర ప్రజానీకం కాని, అందరూ ఈ బడ్జెట్ కొరకు చాలా ఆదుర్దాగా ఎదురు చూస్తారు. కొత్త విషయాలు చాలా వుంటాయి. ప్రజలకు చాలా రాయితీలు ఇస్తారు. ఈ ప్రభుత్వం అన్న ప్రకారంగానే విజన్-2020 వంటి అంశాలుంటాయని ఆశించారు. "విజన్-2020 అంటే అసలు మీకు తెలుసా" అని ముఖ్యమంత్రిగారు మొన్న ఒక సందర్భంలో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలను ప్రశ్నించడం జరిగింది. ఈ విజన్ 2020 అంటే 2020 సంవత్సరం నాటికి ఆంధ్రారాష్ట్ర ప్రజల భవిష్యత్తును వారి కోరికలను దృష్టిలో పెట్టుకుని ఈ విజన్-2020 ప్రకారం మా అంచానాలు కాని, మా కార్యక్రమాలు కాని వుంటాయని చాలా గొప్పగా ఈ ప్రసంగంలో చెప్పడం జరిగింది.

అంతేకాకుండా మరొక విషయం గురించి కూడా ప్రజలంతా చాలా ఎదురుచూశారు. అదేమిటంటే, మొన్న దేశంలో మధ్యంతర ఎన్నికలు లోక్‌సభకు జరిగాయి. మధ్యంతర ఎన్నికల సందర్భంగా ఈ రాష్ట్ర ప్రభుత్వమూ, ఈ రాష్ట్రాన్ని పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి, ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఎన్నో విషయాలు చెప్పడం జరిగింది. మా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. అందుకు ఓటు వేయమని చెప్పడం జరిగింది. అంతేకాకుండా, మా ప్రభుత్వానికి, మా పార్టీకి కూడా సెక్యులర్ సిద్ధాంతాలు వున్నాయి. ఈ రెండున్నర సంవత్సరాల పరిపాలన తీరును చూసి ఓటు వేయమని అడిగారు. ఈ రెండూ దృష్టిలో పెట్టుకుంటే, విజన్-2020 కాని, ప్రజా తీర్పును కాని దృష్టిలో పెట్టుకుని కనక బడ్జెట్ ప్రజాశీకలు తయారు చేసివుంటే ఈ బడ్జెట్ ప్రసంగం ఈ విధంగా వుండేది కాదని నేను మనవిచేస్తున్నాను. ఈ రెండింటిని కూడా ప్రక్కన పెట్టి కేవలం విజన్-2020 గురించి

గొప్పగా మాట్లాడి, అన్నిటికంటే ముఖ్యంగా ప్రజా క్షేర్మును ప్రక్కన పెట్టి ఈ బడ్జెట్ ప్రణాళికలను తయారుచేశారు. ప్రజాభిప్రాయం ఇందులో ఏ మాత్రమూ ప్రస్ఫుటం కాలేదని, ప్రజాభిప్రాయం ప్రకారం ఈ బడ్జెట్ తయారు కాలేదనే మాట నేను గట్టిగా మా పార్టీ తరపున మనవిచేస్తున్నాను.

అంతే కాదు, అశోక్‌గజపతిరాజుగారు 1994లో ఫైనాన్స్ మినిస్టర్‌గా పదవీ బాధ్యతలను చేపట్టిన తరువాత తొలి బడ్జెట్ సమావేశాల సందర్భంలో ఒక మాట అన్నారు. "ఇక ముందు బడ్జెట్ ప్రణాళికలు సెక్రటేరియట్‌లో తయారుకావు. ప్రజలకు ఏమి అవసరమవుతాయో, ఏది కోరుకుంటున్నారో వాటికి అనుగుణంగానే మా ప్రణాళికలు తయారవుతాయనే" మాట చెప్పి, ఆ మాటకు నిలబడలేదు. కట్టుబడలేదు అనే మాటను మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్ ప్రసంగం అంతా కూడా, ఈ బడ్జెట్‌లో వున్న అంకెలు అన్నీ కూడా ప్రజల అభిప్రాయం మేరకు తయారు చేయలేదు. ప్రజల అవసరాలు ఒక రకంగా వుంటే మీరు మరొకరకంగా అంచనాలను తయారుచేశారు అనే మాటను చెప్పక తప్పదు. ఈ రు.238.00 కోట్ల లోటు బడ్జెట్‌నూ ఏ విధంగా భర్తీ చేయబోతున్నారనే మాట కూడా ఇక్కడ స్పష్టం చెయ్యలేదు.

ఎందుకంటే, నేను ఒక మాట మనవిచేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం 1994లో అధికారంలోకి వచ్చినప్పుడు చెప్పిన మాటలు అనేకం వున్నాయి. ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలు అనేకం వున్నాయి. అధికారానికి వచ్చిన తరువాత వాటికి భిన్నంగా సుమారు రు.5,000 కోట్ల మేరకు నూతనంగా, అదనంగా పన్నుల భారం వేసింది. కాబట్టి ఈ రు.238.00 కోట్ల లోటు బడ్జెట్ భర్తీ చేసుకునేందుకు మళ్ళీ 2వ సారి పన్నులను వేసే అవకాశం వున్నదనే మాటకు ప్రజలు చాలా భయపడుతున్నారు.

అశోక్‌గజపతిరాజుగారు చాలా క్లేలకమైన మాట తన ప్రసంగంలో చెప్పడం జరిగింది. బడ్జెట్ ప్రసంగంలో, 5వ అంశంలో "కేంద్ర ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో గత సంవత్సరం స్వచ్ఛంద ఆదాయ వెల్లడి పథకం – అంటే వి.డి.ఐ.ఎస్. క్రింద వచ్చిన నిధులలో 77.5 శాతం రాష్ట్రాలకు క్షేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ పథకం క్రింద మన రాష్ట్రవాటాకు సుమారు రు.650.00 కోట్ల మేరకు వస్తుందని లెక్కలు వేసుకోవడం జరిగింది. స్వచ్ఛంద ఆదాయ పథకం క్రింద రావలసిన మన వాటాను వెంటనే విడుదల చేయాలని పలుమార్లు క్షోరినా కేంద్రం ఇంతవరకూ ఆ నిధులను విడుదల చేయలేదు."

ఇక్కడ ఒక ఆశను ప్రజలకు కల్పించారు. ఈ రు.650.00 కోట్లు ఒక రూపాయో, రెండు రూపాయలో కాదు. ఇది పెద్ద మొత్తం. ఈ ఆశ కూడా ఇక్కడ కల్పించారు.

12-40 మ.

నిరాశతో చాలాసార్లు రిప్రజెంటేషన్స్ చేశాము. విడుదల కాలేదని అన్నారు. ఇక్కడ ఒక మాట ఎలా ఉందని అంటే, "పెళ్ళి సందర్భంగా వరకట్నం ఇస్తున్నాను" అన్నట్లు, అశోక్‌గజపతిరాజుగారికి స్కెకీల్ అవసరం లేదు. వారికి కారు కూడా ఉంది...

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:– కట్నం అనేది చట్టానికి విరుద్ధము. నేను తీసుకుంటే వారంతా నన్ను లోపలికి తోసివేస్తారు. మేము తీసుకోము.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– ఆయన తీసుకోరుకాని, మంత్రివర్గంలో మంత్రులు ఉన్నారు. లాంఛనాలు ఉన్నాయి. పెండ్లి సందర్భంలో వరకట్నం రూపంగా ఫలానా వస్తువు పెడతామన్నారు. పెట్టలేదు. పెళ్లి అయిన తరువాత ఇటువంటి విషయాలు ఎన్నో మనం చూస్తున్నాము. ప్రతిభాభారతీగారు ఇప్పుడు సభలో లేరు. వారు చెప్పాలి. పెళ్లి అయిన తరువాత వరకట్నం మాట నిలబెట్టుకునేందుకు భార్యను ఇబ్బంది పెట్టడం, సదరు కుటుంబాలను ఇబ్బందిపెట్టడం కాకుండా ప్రతిసారి మీ తల్లిగారింటికి వెళ్లి ఏ విధంగా అయినా సామాను తీసుకురమ్మని ఇబ్బందిపెట్టే పరిస్థితి ఉంది. అధికారికంగా వరకట్నం ఆశ మాదిరిగా, రు.650 కోట్లు కేంద్రంనుండి వస్తాయనే ఆశతో ఉన్నారు. ఈ ఆశ ప్రతి ఫలించకపోతే అంటే ఏ విధంగా వరకట్నం తెనట్లయితే ఆ కుటుంబానికి కష్టం కలుగుతుందో, అలాగే ఈ డబ్బు కేంద్రంనుండి రానట్లయితే రాష్ట్ర ప్రజలకు తిప్పలు అని ఇక్కడ స్పష్టంగా కనబడుతోంది. ప్రభుత్వాలు మారిపోయినాయి. యున్నెటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం లేదు. చిదంబరంగారు ఫైనాన్స్ మినిస్టర్‌గా లేరు. ప్రధానమంత్రి మారిపోయారు. షీరు కూడా ఒక మాట అన్నారు. ముఖ్యమంత్రిగారు, షీరు స్వతహాగా సెక్యులర్ సిద్ధాంతాల గురించి రోజూ మాట్లాడుతూ ఉన్నారు. 1996 పార్లమెంట్ ఎన్నికల తరువాత, చంద్రబాబునాయుడుగారు యున్నెటెడ్ ఫ్రంట్‌లో ఒక కీలకమయిన పదవిలో ఉండి...

(అంతరాయం)

నేను ఇప్పుడు ఎవరిని అనడం లేదు. వాస్తవాలను మాట్లాడుతున్నాను. బడ్జెట్ ప్రసంగం గురించే చెబుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– ఎన్నికల ముందు మాట్లాడిన జైన్ కమీషన్ గురించి చెప్పలేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– జైన్ కమీషన్ విషయం మాట్లాడుతాను. బోఫోర్స్ విషయంలో, వీరు ఎన్నిసార్లు అన్నారో, అది చెబుతాను. నేను మాట్లాడేటప్పుడు ఏమయినా అభ్యంతరకరమయిన విషయాలు ఉంటే తప్పకుండా లేచి మాట్లాడమనండి.

(అంతరాయం)

ఒక సిద్ధాంతపరంగా, కార్యక్రమాల పరంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా చెప్పదలచాను. సిన్నటివరకూ ముఖ్యమంత్రిగారు ఏ విధంగా సెక్యులర్ సిద్ధాంతాల గురించి, సెక్యులర్ పార్టీల ఏకీకరణ గురించి అంటే మిశ్రమ ప్రభుత్వాల విషయంలో ప్రజలకు ఏ విధంగా చెప్పారు. 1996 ఎన్నికల్లో 17 స్థానాలు సంపాదించుకొని, 1998 మధ్యంతర ఎన్నికల్లో 12 స్థానాలకు తగ్గినారు. ఆ సమయంలో చాలా విషయాలు మాట్లాడారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఒకప్రక్క కీలకమయిన నిర్ణయాలు తీసుకుంటూ ఉంటే...

(అంతరాయం)

రు. 650 కోట్లు అని ఈ బడ్జెట్‌లో నమ్మకంగా చెబుతున్నారు. ఏ విధంగా సాధిస్తారో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఏది ఏమయినా, వారి నిర్ణయాలు వారిని తీసుకో. మనండి. కాని ప్రజలకు వారు గట్టిగా చెప్పారు. 'బాబ్రీ మస్జీదు' కూలగొట్టడానికి భారతీయ జనతాపార్టీకి ఓట్లు వేస్తారా అన్నారు. బద్దం బాల్‌రెడ్డిగారి పార్టీ అధ్యక్షులైన బండారు దత్తాత్రేయగారు మాపార్టీ ప్రభుత్వం చేపడితే అవినీతి కార్యకలాపాలపైన ఎంక్వయిరీ వేసి దోషులను జైలుకి పంపిస్తామని అని ఇప్పుడు వారు చేతులు చేతులు కలిపారు. దీని రహస్యం ప్రజలకు తెలియడం లేదు.

(అంతరాయం)

ఇక్కడ ఒక మాట చెప్పదలచాను. 1995-96 బడ్జెట్ ప్రసంగంలో అంజయ్య గారు ఎన్.టి. రామారావుగారి మంత్రివర్గంలో చంద్రబాబునాయుడుగారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జరిగిన బడ్జెట్ ప్రసంగంలోంచి రెండు ప్రధాన విషయాలు సభ్ దృష్టికి తీసుకురాదలచాను. రెండు రూపాయలకు కిలో బియ్యం సరఫరా చేయడానికి సంబంధించింది. మా పథకానికి దేశవ్యాప్తంగా కాక అంతర్జాతీయంగా కూడా ఆమోదం సామర్థ్యము లభించాయి. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎన్నికలనుబట్టి మనకే, రాగల రెండు సంవత్సరాలలో రాజకీయ, ఆర్థిక లక్ష్యాలకుమించి సాంఘికధర్మ విషయానికి ప్రాముఖ్యత....

(అంతరాయం)

మన రాష్ట్రంలో ఈ మహత్తర కార్యక్రమం అమలుచేయడమేకాక దేశంలోని ఇతర ప్రాంతాలలో ఇదే మాదిరి కార్యక్రమాలు కల్పించాలనలేది మాకు అత్యంత సంతృప్తికర మయిన విషయం" అని అన్నారు. రెండురూపాయల కిలో బియ్యం విషయంలో ఆ మాట అన్నారు.

(అంతరాయం)

ఇది డాక్యుమెంట్. ఈ ప్రసంగాన్ని నేను బయటినుండి తెచ్చి చదవడం లేదు. చంద్రబాబు నాయుడుగారు ఆర్థిక శాఖామాత్యులుగా ఉన్నప్పుడు శాసనసభలో చేసిన ప్రసంగం. దానిని నేను ప్రస్తావిస్తున్నాను. రెండవది "ప్రజల శ్రేయస్సుకు అనుగుణంగా మా ప్రభుత్వం సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుపరుస్తుంది. ప్రజాకర్షణకోసం రాజకీయ లబ్ధికోసం కాకుండా ప్రజాస్వామ్య ప్రథమ లక్ష్యం. పేద ప్రజల లక్ష్యం అన్న మా ప్రగాఢ విశ్వాసంతో ఈ నూతన కార్యక్రమం చేపట్టాము. మద్యపాన నిషేధం కోసం అట్టడుగు స్థాయినుండి దీనిని పరిశీలించి, మనందరికి గర్వకారణమయిన ఆంధ్ర మహిళలకు ఈ మద్యపాన నిషేధాన్ని అంకితం చేస్తున్నాము" అని అన్నారు.

12.50 మ. అధ్యక్షా, ఈ రెండూ అతి క్లేశకరమైన, ప్రధానమైన సమస్యలు. మరొక మాట ఏమంటే రైతులకు, విద్యుత్‌వాడకందార్లకు ఎన్నో రాయితీలు నమ్మకంగా ప్రకటించారు. స్టాంప్‌డ్యూటీ పెంచమనిచెప్పి ఎన్నికలైన తరువాత అధికారంలోకి అనేక మార్పులు, చేర్పులు జరిపి సుమారు 5వేల కోట్ల రూపాయలమేర రాష్ట్ర ప్రజలపైన

పన్నులభారం మోపారు. విద్యుచ్ఛక్తి విషయానికి వస్తే, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత....

(అంతరాయం)

ఈ విద్యుచ్ఛక్తి రంగంలో ఏ విధంగా నిర్ణయాలు తీసుకొన్నారన్న దానికి కొన్ని అంకెలు మీ దృష్టికి తీసుకొస్తున్నాను. 1994 నుండి 97 వరకు ఈ ప్రభుత్వం విద్యుత్ రంగానికి కేటాయించిన కేటాయింపులు చాలా తక్కువ. కేవలం 2500 కోట్ల రూపాయలు మాత్రమే ఈ ప్రభుత్వం ఒక్క పవర్ ప్రాజెక్టు సంపాదించడానికి గానీ, నిర్ణయాలు చేయడానికి గానీ, అదనంగా విద్యుత్ ఉత్పాదన చేయడానికి గానీ ప్రయత్నించ లేదు. నూతనంగా సబ్‌స్టేషన్స్ నిర్మాణం చేయడానికి కూడా ప్రయత్నించలేదన్న విషయం మీకందరకు బాగాతెలుసు. మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మేము 75 రూపాయలకు ఒక హెచ్.పి. స్టాబ్ రేటున ఇస్తే మీరు అధికారంలోకి వచ్చి 250 నుండి 450 రూపాయలకు పెంచి మోయలేని బరువుని రైతులపై వేశారు. రైతులు ఎప్పుడైనా ట్రాన్స్‌ఫారంలు కాలిపోయిన ఇబ్బందిపడితే మా ప్రభుత్వం ఉన్నప్పుడు ఉచితంగా ఇవ్వడానికి ప్రయత్నం చేసింది. ఇలాగే ఈ ప్రభుత్వం చేయాల్సిందిపోయి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సగం ధర రైతు చెల్లించాలని అమలు చేసింది. గతంలో ఏ ప్రభుత్వం ఇలా చేయలేదని తెలియజేస్తున్నాను. నూతనంగా ఒక్క కొత్త కనెక్షన్ కూడా ఇవ్వలేదు. ఎన్నికలముందు 50హెచ్ పీ విద్యుత్ కనెక్షన్స్ ఇస్తామని ఈ ప్రభుత్వం ప్రకటించి తత్ సంబంధిత ఆదేశాలు ఇంతవరకు అధికారులకు అందజేయలేదని చెపుతున్నాను. క్రీ. శే. నందమూరి తారకరామారావుగారి ఆదర్శాల పేరకు, నిర్ణయాల మేరకు అయిననే ఆదర్శంగా పెట్టుకొని వెళతానని చాలా సందర్భాలలో అన్నారు. కానీ ఏమీ చేస్తున్నారని అడుగుతున్నాను. శ్రీ ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తొలి రోజుల్లోనని ప్రసంగం మాస్తే "ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరిపైనా పైసా పన్ను వేయకుండా రైతులకు18 గంటల పేపు కరెంటు ఇస్తామని" చెప్పారు. ఈ రోజు వారి ఆదర్శాలతో పని చేస్తామని కంటున్న మీరు రోజుకి రైతాంగానికి కనీసం 9 గంటలు అయినా ఇస్తున్నారా? అవి ప్రశ్నిస్తున్నాను. నాలుగు గంటల పేపైనా కరెంటు రైతులకు ఇవ్వడం లేదు. రైతాంగాన్ని అవమానపరిచే విధంగా దొంగ కనెక్షన్స్ పెట్టుకొంటున్నారని, దొంగతనంగా విద్యుత్ వినియోగిస్తున్నారని వారిపైన కేసులు పెట్టి వారిని నానా ఇబ్బందులను పెట్టి, కంక్షలు పెట్టి అపరాధ రుసుము వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. శ్రీ ఎన్.టి.రామారావు ఈనాడు రైతాంగం గురించి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా రైతుల బాలాకు నీరు లభ్యమౌతోందా? విత్తనాలు, ఎరువులు, విద్యుచ్ఛక్తిని ఈ కాంగ్రెస్‌పార్టీ అందజేస్తోందా? అని ప్రశ్నించారు. కానీ ఇప్పటి పరిస్థితి ఏమిటి? పన్నుల భారం మోపుతున్నారని తెలియజేస్తున్నాను.

(బెల్) .....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– అరగంటన్నర మాట్లాడారు. తొందరగా ముగించండి.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– అధ్యక్షా, విద్యుత్ విషయానికి వస్తే ఒక కవి ఏమన్నాడంటే

अंधेरे में लेटे हो
खजाना बेचकर आये
समझ में कुछ नहीं आता
अजीब किस्म करते हो

ఈ భావం మీకర్థమయింది అనుకొంటున్నాను. రాష్ట్రప్రజలను అంధకారంలోముంచి రాష్ట్రప్రజలపైన, సమస్యలపైనా వ్యాపారము చేసుకొంటున్నారు. ఇది కవి హృదయమని ఇక్కడ సవినయంగా మనవిచేస్తున్నాను. కాంగ్రెస్‌పార్టీ ఆనాడు అధికారంలో ఉన్నరోజుల్లో 1989-94 వరకు 3115 కోట్ల రూపాయలు ఖర్చుచేయడమేకాకుండా ఎన్నికలకు వెళ్లేముందు బడ్జెట్‌లో 2085 కోట్ల రూపాయలు పవర్ సప్లయికి కేటాయించడం జరిగింది. మొత్తం మీద 5 వేల 2 వందల కోట్ల రూపాయలు మేము పవర్ సప్లయికి నిధులు కేటాయించాము. కేంద్రం 6 పవర్ ప్రాజక్టులను దేశంలో మంజూరు చేస్తే శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండి అప్పటి ప్రధానమంత్రి అయిన శ్రీ పి.వి. నరసింహారావుగారితో మాట్లాడి రాష్ట్రానికి అదనంగా సహాయం చేయమని అర్థించి మూడు పవర్ ప్రాజక్టులు మనరాష్ట్రానికి తెప్పించారు. అంటే సగం ప్రాజక్టులు మనరాష్ట్రం దక్కించుకొంది. వాటి నిర్మాణం జరిపేప్పుడు అగ్రిమెంట్ల విషయంలో షీరు ప్రతిపక్షంలో ఉండి ఏమేమి మాట్లాడారో, ఎంత దుమారం రేపారో, మరచిపోలేదని చెపుతున్నాను. కేంద్రప్రభుత్వం, కృష్ణపట్టణం, కొత్తగూడెం, రామగుండం, ముద్దనూరు పవర్ సేంషన్స్‌కి క్లోలింకేజి ఏర్పాటు చేసుకొన్నాము. 250 కె.వి. సబ్‌స్టేషన్స్ 25, 132 కె.వి. సబ్‌స్టేషన్స్ 72, 32 కె.వి. సబ్‌స్టేషన్స్ 247 ఆ విధంగా నిర్మయం జరిగింది. రైతులకు ఆనాడు స్కీరేటు 75 రూపాయలుగా ఉండేది.

(అంతరాయం)

నన్ను మాట్లాడనివ్వండి. షీరు నాకు 3 గంటలపాటు మాట్లాడనిస్తే షేడీలు, సెకన్లు, వారములతో సహా అన్ని వివరాలు చెపుతాను. నా దగ్గర పూర్తిస్థాయిలో సమాచారం ఉంది. షీరు ఈ విధంగా మధ్యలో మాట్లాడడం మంచిది కాదు. అనాడురైతులకు 75 రూపాయలకే కరెంటు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా 18 గంటలసేపు ఇచ్చామని తెలియజేస్తున్నాను. మేము ట్రాన్స్‌ఫార్మర్లు ఉచితంగా ఇచ్చాము. రైతులవద్ద నుండి ఒక్కపైసా తీసుకోలేదని తెలియజేస్తున్నాను. చిన్న, సన్నకారు రైతులకు ప్రతి సంవత్సరము ఒక లక్ష ఏభైవేల కనెక్షన్స్ ఇచ్చి సప్లయి చేసిన సందర్భాలు ఉన్నాయి.

1.00 మ. | ఈ మధ్య మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ ఈ పవర్ జనరేషన్, డిస్ట్రిబ్యూషన్ విషయంలో, ఎలక్ట్రిసిటీ బోర్డును సమర్థవంతంగా నడపడానికి ప్రయత్నం చేస్తున్నామని, చాలా సందర్భాలలో అన్నారు; ఈ విషయమై మా అభిప్రాయాలను కూడా చాలా సందర్భాలలో చాలా స్పష్టంగా చెప్పాము. షీరు అవలంబిస్తున్న పద్ధతి మంచిది కాదనికూడా చెప్పాము ఎలక్ట్రిసిటీ బోర్డును ముక్కలు చెక్కలు చేయకండని కూడా చెప్పాము. అందువల్ల చాలా యిబ్బందులు ఏర్పడతాయని కూడా చెప్పాము. మా మాటలను ఈ ప్రభుత్వం ఖాతరు చేయలేదు. అందువల్ల ఆడిట్ జనరల్ ఆఫ్ ఇండియా యిచ్చిన రిపోర్టును ఒకసారి షీకు చదివి వినిపిస్తాను. దానిద్వారా అక్కడ జరిగిన అవకతవకలు అవి ఏ విధంగా జరిగాయో షీకు తెలుస్తాయి. రాష్ట్రప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడంవల్ల రాష్ట్ర ఖజానాకు, ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఏవిధమైన నష్టాలు జరిగాయో తెలుసుకోవచ్చు.

Sir, I refer to Vol. No. II of Comptroller and Auditor-General of India Report. 'The Andhra Pradesh Gas Power Corporation - Private licence - under the Act is jointly owned by the A.P. State Electricity Board, some public sector undertakings and 13 Private Industrial units. The Company collected an amount of Rs.8.67 crores from 1991-92 to 1995-96 towards electricity duty on the energy supplied to private industrial units who are its share-holders. But, they neither failed to return the dues nor remitted the duty to the Government. The failure to inspect the books of accounts of the licence resulted in non-raising demand of Rs.8.76 crores and financial accommodation in the form of interest foregone of Rs.3.80 crores collected at 16% per annum." 'The case was reported to Government in the month of June, 1997 but their reply has not been received till November, 1997.' మేము ఏడ్చేతే చాలా బాధ్యతతో ఈ పవర్ సప్లయ్ విషయంలో, జనరేషన్ విషయంలో, ఎలక్ట్రిసిటీ బోర్డు విషయంలో మీరు తీసుకుంటున్న నిర్ణయాలు యిబ్బందులపాలు చేస్తాయని చెపుతున్నప్పటికీ మా మాటలను ఖాతరు చేయకుండా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేయడంవల్ల, ఏ విధంగా నష్టం జరుగుతున్నదో చెప్పడానికి ఈ నివేదిను యిక్కడ పెట్టాను. ఇంతేకాకుండా వాల్యూం నెం.2లో కూడా ఇక్కడ సలహా యివ్వబడింది. 'Keeping in view the long ranging financial interests of the Board to buy power at an economic rate of same terms and conditions of PPA need to be re-negotiated and re-determined. The Board may also keep a role for itself in the project operation and maintenance to ensure economic generating of Power. మేము పవర్ ప్రాజెక్టుల విషయంలో చాలా సందర్భాలలో, మీరు చేసిన అగ్రిమెంటు, దానిలో వున్న అవకతవకల గూర్చి, మీరు పాటిస్తున్న లాపాదేవీల గురించి స్పష్టంగా ప్రభుత్వం ముందుకు తీసుకు వచ్చాము. మేమిచ్చిన సలహాలను వేటినీ మీరు పాటించలేదు. వాటిని ఒప్పుకోకపోగా మొండిపట్టుదలకి అవలంభించారు. అందువల్ల ఈనాడు రాష్ట్రంలో విద్యుత్‌రంగం ఇంత దీనమ్మైన పరిస్థితికి తీసుకురాబడింది. అందుకు మీరే కారణమని చెప్పడానికి నేను ఈ రిపోర్టును తమద్వారా తెలియజేయడం జరిగింది.

ఇకపోతే రైతాంగం గురించి మాట్లాడే ఈ ప్రభుత్వం వారిపట్ల కూడా చాలా నిర్లక్ష్యధోరణి అవలంభిస్తున్నది. రైతులపై పన్నుల భారం వేసింది. విద్యుత్ టారిఫ్ పెంచి, నీటి తీరువా పెంచి, 135 కోట్ల రూపాయల అదనపు భారం రైతులపైన మోపింది.

ట్రాన్స్‌ఫార్మర్‌ను రైతునే కొనుక్కోమన్నది. ఎరువుల ధరలను పంటకాలానికి రెండుసార్లు పెంచింది. ఎస్.వి. సుబ్బారెడ్డిగారు సభలో లేరు. వారు అగ్రికల్చర్ మినిస్టరుగా వున్నప్పుడు ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. వారు రైతులపై పన్నులభారం వేశారు. నిజానికి ఉత్పత్తిదారులతో మాట్లాడి భారం తగ్గించవలసివుండగా అలాచేయకపోవడం శోచనీయం. మేము ప్రత్యేకించి రైతులపై భారం వేయకుండా చూడాలని సలహా యిచ్చినప్పటికీ, మీరు రైతులపై ఒకే పంటకాలంలో రెండుసార్లు ధరలు ఎరువులపై పెంచారు. 50 కిలోల బస్తాకు 50 రూపాయలు పెంచారు. ఇక క్రిమిసంహారక మందులు, విత్తనాల విషయంలో ధరలు పెంచిన దాఖలాలు ఉన్నాయి. సుమారుగా డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఈ రోజు కూడా పేపరును చూసినట్లయితే ఇద్దరు రైతులు చనిపోయినట్లుగా వార్తలు మనకు కనిపిస్తున్నాయి. రైతాంగం విషయంలో ఇదివరలో ఏ ప్రభుత్వం కూడా ఇలా రెండుసార్లు ఒకే పంటకాలంలో ఎరువుల ధరలు పెంచలేదు. దేశంలో అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ కాకుండా, ఇతర ప్రభుత్వాలు కూడా పరిపాలన చేస్తున్నాయి. అవన్నీ రైతుల విషయంలో చాలా శ్రద్ధగా ఆలోచించాయి. ఈ రాష్ట్రంలో కూడా ఇదివరలో రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైతే రైతులకు ప్రత్యేకించి అవసరమైతే వారికి రాయితీలు యిచ్చింది. వారిపై భారం పడకుండా చూసింది. కానీ ఈ విధంగా విద్యుత్ సరఫరా, ఎరువులు, క్రిమి సంహారక మందులు, నీటి తీరువ మొదలైన అన్ని విధాలా రైతాంగంపై పన్నులభారం మోపలేదు. ఒకవేళ వేసినా తగ్గించడానికి ప్రయత్నం చేయకపోవడం చేయలేదు.

1-10 మ. రైతు ఇబ్బంది పడుతూ ఉంటే, కష్టపడుతూ ఉంటే ప్రభుత్వానికి తెలిసి కూడా కాంగ్రెస్‌పార్టీ ఎన్నిసార్లు సలహా ఇచ్చినా కూడా ఇది న్యాయం కాదు. మంచిది కాదు అని చెప్పినా మీరు వినలేదు. మీరు ఎన్నికల ముందు చెప్పిన మాట నెలబెట్టుకోండి అనేమాట ఎప్పటికప్పుడు గుర్తుచేసినా కూడా ఎసేమిరా అని మా మార్గంలో మేము ప్రయాణం చేస్తాము, మేము ఖజానా నింపుకోవడం మా ధ్యేయం తప్పిస్తే రైతాంగం విషయం ప్రక్కన పెట్టండి అనే పద్ధతిలో మీరు ప్రయత్నం చేశారు. దురదృష్టం ఏమిటంటే క్రోస్తా, ఆంధ్రలో రెండుసార్లు తుఫానులు వచ్చాయి. రాయలసీమలో అధికవర్షాలు పడ్డాయి. కుంటలు, చెరువులు ఎక్కడ పడితే అక్కడ తెగిపోయాయి. భూములు ఇసుకమేట వేసి పంటలు పండించడానికి నిరుపయోగంగా తయారుఅయినాయి. తెలంగాణా ప్రాంతానికి వస్తే రెండుసార్లు వడగళ్లవాన, కరువు గతంలో ఎప్పుడూ కూడా లేదు. మీరు ఏ సమయంలో ప్రమాణ స్వీకారం చేసినారో నాకు అర్థం కాదు కాని ప్రకృతి వికటాట్టహాసం చేసినందువల్ల మూడు ప్రాంతాలు కూడా తీవ్రమైన నష్టానికి గురి అయినాయి. 1100 పైచిలుకు మండలాలు వుంటే కరతువు ప్రకటన చేయండి రైతాంగాన్ని ఆదుకోండి అని మేము ఎన్నిసార్లు చెప్పినా, ప్రయత్నం చేసినా శాసనసభలో మాట్లాడినప్పుడు మేము ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి సూచనలు ఇస్తున్నా, సమయం దాట వేయడానికి ఎప్పుడు ప్రయత్నం చేసినారు, తప్పిస్తే రైతాంగాన్ని ఆదుకోడానికి ప్రయత్నం చేయలేదు. తెలంగాణా జిల్లాలోనే కాకుండా మొత్తం ఆంధ్రరాష్ట్రంలోనే 16 జిల్లాల్లో తీవ్రమైన కరువుతోబాటు రైతు వేసిన పంటలకు పురుగుతగిలి నష్టం జరిగింది ప్రభుత్వం వేసిన పన్నుల భారం, ప్రభుత్వం దగ్గర తీసుకొన్న అప్పులే కాకుండా, బ్యాంకుల దగ్గర నుంచి తీసుకున్న అప్పులు ప్రయివేటు వాళ్ల దగ్గర నుంచి తీసుకొన్న అప్పులు ఏవిధంగా అయినా కష్టపడి పంటపండించి ఈ రాష్ట్ర ప్రజలను ఆదుకోవడానికి రైతు ప్రయత్నం చేస్తే

మీరు హర్షించలేరు. మీరు నమ్మకంగా రైతు భుజం తట్టి మేము ఉన్నాము మీరు భయపడకండి మీరు అదనంగా ఉత్పత్తి చేయండి అని చెప్పలేదు. అప్పుడు భారం మీపైన ఉంటే మేము తప్పకుండా దాని విషయంలో మాఫీ చేయడానికి ప్రభుత్వం ఉన్నదని చెప్పలేదు. కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ చతురానన్ మిశ్రాగారు హైదరాబాదు వచ్చినప్పుడు గెస్ట్‌హౌసులో కలసి అయ్యా కరువు ప్రాంతాలను తిరగండి. చూడండి, పరిశీలన చేయండి, యదార్థం తెలుసుకోండి అని చెప్పి మెమోరాండం ఇచ్చి 500 కోట్ల రూపాయలు మాకు ఆర్థికంగా సహాయపడండి అని చెప్పి కోరడంకూడా జరిగింది. మీరు కూడా ప్రయత్నం చేసినారు, మేము కాదనడం లేదు. మీరు విఫలం అయినారు. కేంద్ర ప్రభుత్వం 42కోట్ల రూపాయలు ఒకవిడతగా నిధులుఇస్తే, ఆ నిధులు అన్నీ దుర్వినియోగం చేయబడ్డాయి. రైతులకు అందలేదు ప్రత్తి, కంది కమర్షియల్ క్రాప్సు ఎవర్నైతే వేసినారో ఆ రైతుకు అందలేదు. రేపో, మాపో ఈ లెక్కలు పెట్టవలసిన బాధ్యత మీపైన ఉన్నది. మొన్న రైతుల సమస్యలమీద మాట్లాడుతున్నప్పుడు జనార్ధన్‌రెడ్డిగారు, బద్ధం బాల్‌రెడ్డిగారు, నేను మాట్లాడుతున్నప్పుడు రైతుల సమస్యల ఎడల అవగాహన కల్గి అర్థం చేసుకొని మాట్లాడే ప్రయత్నం చేశాము. ముఖ్యమంత్రిగారు ఏరకంగా అర్థం చేసుకొన్నారో జనార్ధనరెడ్డిగారు, బాల్‌రెడ్డిగారు, కోదండరెడ్డిగారు హైదరాబాదులో ఉన్న నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వారికి రైతుల సమస్యల గురించి తెలియదు అనే పద్ధతిలో మాట్లాడినారు. మేము ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు డైరెక్టుగా తిరుపతి యూనివర్సిటీ నుంచి అసెంబ్లీకి రాలేదు. మేము అందరం కూడా పశువులను తోలిన వాళ్లం నాగలి దున్నిన వాళ్లం వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లం. అంతే కాకుండా మా తండ్రులు, తాతలు సంపాదించిన భూమి, భూదాన ఉద్యమాలు వస్తే, మేము భూములను పంచిపెట్టినట్లు దాఖలాలు, రికార్డులు ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు సభలో లేరు మీరు, అశోక్‌గజపతిరాజుగారు స్పీకర్ వారికి చెప్పమని కోరుతున్నాను. చంద్రబాబు నాయుడుగారిని మేము అవమానపరచడమా, మరోలా మాట్లాడడం భావ్యంగా తలచుకోవడం లేదు. అనుకోవడం కూడా లేదు. వారు కూడా రైతు కుటుంబంనుంచి వచ్చిన వాళ్లే. వారికి భూమి ఉన్నది వారి తాతలు కాని తండ్రులు కాని వ్యవసాయం చేసినవాళ్లే. బాధ్యత కల్గిన ముఖ్యమంత్రిగా ప్రభుత్వం నడుపుతున్నప్పుడు విషయాలు తెలియకపోయినా తెలుసుకోవాలి. ప్రయత్నం చేయాలి. విషయాలు చెబితే వినాలి. దానికి పరిష్కార మార్గం ఆలోచించాలి. అంతేకాని ఎత్తిపొడుపుల మాటలతో నేను సరిదిద్దుతాను అనుకొంటే అది భావ్యం కాదు. ఈ ప్రభుత్వానికి, ఈ ముఖ్యమంత్రిగారికి రైతుల ఎడల ఏమాత్రం అవగాహన లేదు. రైతులపట్ల అవగాహన ఉంటే మీ కంప్యూటర్ నిజం పలికినట్లయితే నిజంగా ఆలోచనవుంటే అన్ని మాసాలనుంచి మేము నిరంతరం రైతుల గురించి మాట్లాడుతూవుంటే రైతుల సమస్యల పరిష్కారం గురించి మాట్లాడుతూవుంటే నేను అధికారాన్ని ధ్యేయంగా పెట్టుకొని అధికారాన్ని కాపాడుకోవడానికి కేంద్రప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉండి రైతులను నిర్లక్ష్యం చేసినావు. రైతులను ఆదుకోలేదు. ఆంధ్రరాష్ట్ర చరిత్రలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్నడూ లేని విధంగా 142 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. వేలాది కుటుంబాలు రుణభారాన్ని తట్టుకోలేక భిక్షారున పడ్డారు. దీనికి అంతటికి మీరే బాధ్యులు. ఈ ఉసురు, శిక్ష మీకు తప్పకుండా రాబోయే రోజుల్లో

ఈ రాష్ట్ర రెవెన్యూ లోటు పెరిగిపోతున్నదనే మాట నేను మనవిచేస్తున్నాను. జన్మభూమి

1.20 మ. | కార్యక్రమం విషయంలో మేము మా అభిప్రాయాన్ని చాలా స్పష్టంగా, కేటగారికల్‌గా చెప్పాము. మీరు మొట్టమొదట శ్రమదానం పేరుతో గానీ, ప్రజలవద్దకుపాలన పేరుతో గాని తరువాత తరువాత మాట మార్చి జన్మభూమి పేరుతో గాని, నిర్దిష్టమైన కార్యక్రమాలతో ముందుకు వచ్చినప్పుడు మేము వెల్‌కమ్ చేశాము. జన్మభూమి గురించి మీరు మొట్టమొదట మాట్లాడినప్పుడు మేము ఒప్పుకున్నాము. మొదట కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులము సమీక్షా సమావేశాలలోకూడా మీతోపాటు పాల్గొన్నాము. తరువాతి కాలంలో ఈ ప్రభుత్వం ఈ జన్మభూమి కార్యక్రమాన్ని కేవలం పార్టీ ప్రచారానికి ముఖ్యమంత్రి ప్రతిష్ట పెంచుకోవటానికి పనికివచ్చే విధంగా దీనిని ఉపయోగించుకుందని, మనవిచేస్తున్నాను. ఈ జన్మభూమి కార్యక్రమం పేరు చాలా పాతపేరు. ఈ పాత పేరును మీరు ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారో చెప్పక తప్పటంలేదు. మీరు, మీ ముఖ్యమంత్రి గారూ ఈ కార్యక్రమం మేము క్రియేట్ చేసినదని అనుకోవచ్చు. ఇది చాలా పాతది. గతంలో మహాత్మాగాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఎంతోమంది మహానుభావులు కలిసి ఒక ఆదర్శంతో ముందుకువచ్చి హరిజన, గిరిజనవాడలలో శ్రమదానంచేసి వారికి చేదోడు వాదోడుగా ఉంటూ వారికొరకు పాటుపడ్డారు. దీనిని ఆదర్శంగా తీసుకోమని వారు చెప్పారు. మీలాగా కెమేరాలు, టి.వి.లు, ప్రెస్‌ను ఈ ప్రచారానికి తీసుకెళ్లాలని వారెప్పుడూ తాపత్రయపడలేదు. జన్మభూమి కార్యక్రమం పేరుతో మీలాగా ఎన్నికలలో గెలవడానికి, అధికారానికి రావడానికి ప్రయత్నం చేయలేదు. ఈ కార్యక్రమం పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను భాగస్వామ్యులను చేసి అక్కడి పేదల, బడుగువర్గాల అవసరాలు తీర్చడానికి చేయూత ఇస్తాయని మీరు గొప్పగా చెప్పినదానికి భిన్నంగా కార్యక్రమాలు జరిగాయి. చాలా ఆధారాలు కూడా ఉన్నాయి. ఏవిధంగా నిధులు దుర్వినియోగం చేయబడిందో చెప్పటానికి కొన్ని ఉదాహరణలు కూడా ఉన్నాయి. గుంటూరు – నరసరావుపేట రహదారిలో రోడ్డు ప్రక్కన ఉన్న పనికిరాదని వదిలేసిన చెరువు కొరకు రూ.55 లక్షలు ఖర్చుచేశారు. ఆ ప్రాంత ప్రజలు ప్రభుత్వ దృష్టికి ఈ విషయాన్ని తీసుకురావటానికి చాలాసార్లు ప్రయత్నం చేశారు. కాని మీరు దానిని ఎప్పుడూ ఒప్పుకోరు. మీరు ఏమైనా దీనిలో నమ్మకం ఉంటే, ప్రజల సొమ్ము దుర్వినియోగం అవుతుందని దానిని ఆపాలని అనుకుంటే మేము చెప్పే విషయాలలో విచారణ పెట్టండి. రాజమండ్రిలో ఒక చెరువు బ్యూటిఫికేషన్ కోసమని రు.60 లక్షలు ఖర్చుచేయటం జరిగింది. ఎక్కడైనా చెరువును బ్యూటిఫికేషన్ చేస్తారా? అదేవిధంగా సత్యవీడు మరియు శ్రీకాళహస్తిలో జరిగిన రూ.20 కోట్ల అవకతవకల గురించి అసెంబ్లీలో చర్చించడం జరిగింది. జన్మభూమి కార్యక్రమం క్రింద దుర్వినియోగం జరగిన ధనంలో ప్రజల సొమ్ము కొంత ఉంది. ప్రభుత్వం సొమ్ము కొంత ఉంది. కొన్ని సందర్భాలలో 50 శాతం ప్రజల సొమ్ము, 50 శాతం ప్రభుత్వం సొమ్ము ఉంటే మరికొన్ని సందర్భాలలో 15 శాతం ప్రజల సొమ్ము, 85 శాతం ప్రభుత్వం సొమ్ము ఉంది. ఈ కార్యక్రమం మొదటి దశలో మీరు రూ.200 కోట్ల నిధులు ఇందుకొరకు కేటాయిస్తామని అన్నారు. రెండవదశలో నిధులకు కొరత లేదని, ఎంతైనా కేటాయిస్తామని అన్నారు. ఇందులో ఒక్క చిన్న డిమ్మిక్కు ఏమంటే కేంద్రంనుంచి అనేక కార్యక్రమాల కొరకు వచ్చే నిధులను మీరు ఈ జన్మభూమి కార్యక్రమం కొరకు ఉపయోగించి మీ ప్రతిష్ట పెంచుకోవడానికి, మీ పార్టీ కార్యకర్తలు ఆర్థికంగా

పుంజుకోవడానికి తెలుగుదేశం పార్టీనాయకులు ఇంకా బలంగా పెరగటానికి కృషిచేశారు. ఈ కార్యక్రమం కొరకు మహాత్మాగాంధీ ప్రవచించిన ఉద్దేశ్యాలను ఆదర్శములను ఆదర్శంగా తీసుకోలేదు. అందుకే మహాత్మాగాంధీ ఆత్మ క్షోభిస్తోంది. కావున మీకు ఏమైనా చిత్తశుద్ధి వుండివుంటే ఈ జన్మభూమి కార్యక్రమం మొదలుపెట్టినప్పటి నుండి నిజంగా ఫలితాలు అందవలసిన వారికి అందాయో లేదో తెలుసుకోవటానికి సి.బి.ఐ. విచారణ జరిపించాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. భారతీయ జనతాపార్టీ సభ్యులు బద్దం బాల్‌రెడ్డిగారు, రామస్వామిగారు మరియు కాంగ్రెస్‌పార్టీ వారు గుంటూరులో ఒక సమావేశం నిర్వహించినప్పుడు సంక్షిప్తమైన సమాచారాన్ని ప్రజలకు తెలియచెప్పటానికి జన్మభూమి కార్యక్రమంలోని అవకతవకలపై ఒక పుస్తకం ముద్రించాలని అన్నాము. దీనిపై సి.బి.ఐ.చే సమగ్రమైన విచారణ జరిపించాలని మేము అనాడే చెప్పాము.

అధ్యక్షా,, తెలంగాణా, రాయలసీమ మరియు కోస్తా జిల్లాలలోని వెనుకబడ్డ ప్రాంతాలకొరకు ఒక సంపూర్ణమైన ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని చేపట్టాలని మేము పలు సందర్భాలలో ఫైనాన్స్ మినిస్టర్‌గారి దృష్టికి తీసుకువచ్చాము. గ్రామాన్ని ఒక యూనిట్‌గా, మండలాన్ని ఒక యూనిట్‌గా చేయాలని వారు గతంలో అన్నారు. వెనుకబడ్డ ప్రాంతాల ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. అనేక రాజకీయ పార్టీల నాయకులు దీనిని రాజకీయంగా వాడుకోవటానికి ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై ప్రజలలో కూడా అనేక అనుమానాలు ఉన్నాయి. ఈ సందర్భంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన అభిప్రాయాన్ని ప్రజలముందు పెట్టాలి. బి.జె.పి. అధికారంలోకి రాకముందే చిన్న రాష్ట్రాల గురించి, వారి అభివృద్ధి గురించి మాట్లాడింది. ఫైనాన్స్ మినిస్టర్‌గారు చాలా సింపుల్‌గా ఈ విషయాన్ని తీసుకున్నారు. రాష్ట్రంలోనే వెనుకబడిన, మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రతి నివాస ప్రాంతానికి త్రాగునీటి సౌకర్యం కల్పించి, సమీప గ్రామాలతో రవాదారులు కలుపుతూ రోడ్డు నిర్మించటంతోపాటు విద్య, ఆరోగ్యం సౌకర్యాలు పెంపొందించాలని ప్రభుత్వం కృషిచేస్తోందని, రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతాలవారి కొరకు 1998-99 సంవత్సరానికిగాను రూ.21 కోట్లు మేము కేటాయిస్తున్నామని ఫైనాన్స్ మినిస్టర్‌గారు అన్నారు.

1.30 మ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కోదండరెడ్డిగారూ, త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సార్, చాలా సున్నితమైన సమస్యలున్నాయి. తమరు దయచేసి అనుమతివ్వాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- సార్, 74 పేజీలు గంటిన్నరలో చదివారు ఫైనాన్స్ మినిస్టర్‌గారు. మమ్మల్ని మాట్లాడనివ్వకపోతే ఎలా?

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- ఎవరికి ఎంత టైం ఇస్తారో అది తమరి ఇష్టం అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వీ.జీ.కోదండరెడ్డిగారూ, చాలమంది ఉన్నారు. మీరు త్వరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ ఎం· కోదండరెడ్డి:- అధ్యక్షా, ప్రజలలో అనుమానాలు వున్నాయి· 1959-60వ సంవత్సరంలో ఆనాడు కే·శే· కె· బ్రహ్మానందరెడ్డిగారు ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్న రోజులలో శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెడుతూ అన్న మాటలు గుర్తు చేస్తున్నాను· తెలంగాణా డెవలప్‌మెంట్ విషయానికి వచ్చినప్పుడు "The - gilt-edged and other securities which accrued to Andhra Pradesh as Telangana share in the investments of Hyderabad State have not been diverted for any purpose. They are intact though the Government felt at one time that these securities could be sold and the proceeds utilised for the development of Telangana. I reiterate the assurance given by my predecessor that Telangana money would be utilised only for the development of Telangana". అని అన్నారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- తెలుగులో చెబితే బాగుంటుంది కదా·

శ్రీ ఎం·కోదండరెడ్డి:- ఆనాడు 1959-60వ సంవత్సరంలోనే, రెండు ఉద్యమాలు జరగకముందే ఇటువంటివి పసిగట్టి చెప్పారు· 1989లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత తొలి బడ్జెట్ సమావేశంలో శ్రీ రోశయ్యగారు బడ్జెట్ ప్రసంగం చదివినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కే· శే· డాక్టర్ చెన్నారెడ్డిగారు తెలంగాణా అభివృద్ధిని కాంక్షించే వారు కాబట్టి ఒక మాట చెప్పారు· 1990-91 ప్రణాళికా పెట్టుబడిని రు·1445 కోట్లుగా నిర్ధారించి రు·65 కోట్లు వెనుకబడ్డ ప్రాంతాలు, ఎక్కడ గిరిజన ప్రాంతాలున్నాయో, ఎక్కడయితే వెనుకబడ్డ ప్రాంతాలున్నాయో ఆ ప్రాంతాలకు ఖర్చు పెట్టడానికి కేంద్రాన్ని, ప్రణాళికా సంఘాన్ని ఒప్పించడం జరిగింది· మొత్తం సంవత్సర ఖర్చుకుగాను 1990-91 బడ్జెట్‌లోరు·23 కోట్లు కేటాయిస్తున్నానని చెప్పారు· అందువల్ల ఫైనాన్స్ మినిస్టర్‌గారికి మీరు వెనుకబడ్డ ప్రాంతాల విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని మీద్వారా మనవి చేస్తున్నాను·

ఇక సివిల్ సప్లయిస్ విషయానికి వస్తే మీరు ఒక సమగ్రమయిన సప్లయ్ పద్ధతిని అమలుజరపకపోతే లబ్ధిదారులకు ఎవరికయితే రేషన్‌కార్డులద్వారా బియ్యం గాని, మరి గాని, మరొక వస్తువు గాని సప్లయ్ చేస్తున్నారో వాటి విషయంలో స్పష్టమైన అభిప్రాయం బడ్జెట్ ప్రసంగంలో చెప్పలేదు· మీరు అధికారానికి వచ్చినప్పుడు రాష్ట్రంలో అనేకమందికి రేషన్‌కార్డులు లభించలేదో వారందరికీ మేము అదనంగా ఇస్తామనే మాట మమ్మకంగా చెప్పడం జరిగింది· కాని ఇక్కడ సప్లయ్ విషయంలో అదనంగా రేషన్ కార్డులివ్వడానికి ఎన్ని అప్లికేషన్లు పిల్లలవారీగా పెండింగ్‌లో ఉన్నాయో, ఎప్పుడు ఇస్తారో, అదాయ పరిమితి ఏమిటో అనే విషయాలు చెప్పలేదు···

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అప్పల సూర్యనారాయణగారూ, మాట్లాడండి·

శ్రీ ఎం· కోదండరెడ్డి:- ఇంకా పూర్తికాలేదు సార్·

శ్రీ కె. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):– అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్‌గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను మేము అన్నివిధాలా బలపరుస్తున్నాము. మొట్టమొదటిసారిగా...

(అంతరాయం)

ఫైనాన్స్ మినిస్టర్‌గారు రాష్ట్రం తాలూకు అన్ని సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఏవిధంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సుదీర్ఘంగా అన్ని విషయాలు...

(అంతరాయం)

వర్ణించడం చాలా బాగుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– కోదండరెడ్డిగారిని కంక్లూడ్ చేయనివ్వండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కోదండరెడ్డిగారూ, ప్లీజ్... చాలసేపు మాట్లాడారు. ఐదు నిమిషాల్లో ముగించండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, ఇంకా చాల విషయాలపై మాట్లాడాలి. సభ ఎడ్జర్న్ అయ్యేవరకు నాకు మాట్లాడడానికి అవకాశమివ్వండి. రేపు మీగతా వారికివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కోదండరెడ్డిగారూ, ప్లీజ్ ఐదు నిమిషాల్లో ముగించండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, ప్రొహిబిషన్ విషయంలో ఈ ప్రభుత్వం ఎంతో కృతనిశ్చయంతో ఉందని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అప్పటి ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు స్త్రీల విషయంలో, స్త్రీ, శిశు సంక్షేమ విషయంలో, బలహీన వర్గాల విషయంలో ఆయా కుటుంబాల విషయంలో ఎంతో గొప్పగా, ఎంతో విశ్వాసంగా, ఎంతో నమ్మకంగా ఈ రాష్ట్ర ప్రజలకు వాగ్దానం చేశారు. దానికి భిన్నంగా మద్యపాన నిషేధాన్ని ఎత్తివేయడానికి చేసిన ప్రయత్నాలు, జరిగిన పరిణామాలు మొదల్నైన వాటి గురించి వాస్తవమ్మైన విషయాలు, పబ్లిసిటీలు ఇదే సభలో పెట్టడం జరిగింది. విపేదిక కూడా పెట్టడం జరిగింది. ఇక్కడ ఒకమాట మనవిచేయదలచుకున్నాను. ప్రొహిబిషన్ ఎత్తివేయడానికి మీరు చేసిన ప్రయత్నాలను ఒప్పుకోడానికి మేము తయారుగా లేము. మేము తప్పుడే చెప్పాము. మా పాలసీవరకువస్తే ప్రొహిబిషన్‌ను విధించినప్పుడే జాగ్రత్తగా, ఆలోచించి చేయమని చెప్పాము. మీరు రాజకీయ లబ్ధి పొందాలని ఆనాడు ప్రొహిబిషన్ అమలుచేశారు.

1-40 మ. అధ్యక్షా, మీరు అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే దీన్ని నీరు కార్చడానికి ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి ఆ ప్రయత్నాలు ఎవరు చేశారన్న మాట స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది. ప్రొహిబిషన్ అమలులో వున్న రోజుల్లో మంక్కుల కార్చు వాడుకోవడం కాని ఎన్నోసార్లు స్మగ్లింగ్ చేస్తున్న లారీలు దొరకడం కాని, ఎ.ఎం.ఎఫ్.ఎల్. డూప్లికేట్స్‌ద్వారా అధికారంలో వున్న మీ సహకారంతో

విచ్ఛలవిడిగా ఎక్కడపడితే అక్కడ రాష్ట్రప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగే విధంగా మేరు ప్రయత్నం చేశారు. అధికారంలో వున్న కొంతమంది ఈ విధంగా చేస్తున్నారని ప్రజలు కూడా చెప్పడం జరిగింది. ప్రొహిబిషన్ ఎత్తివేసిన తర్వాత దొంగసారాను తయారుచేసి, తద్వారా ఆర్థికంగా బలపడడానికి, తద్వారా గ్రూపులను పెంచుకోవడానికి, దానివల్ల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి మీరు ఎన్ని ప్రయత్నాలు చేశారో, ఆ ప్రయత్నాలన్నింటినీ నిజాయితీపరులైన కొంతమంది అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా వాటి గురించి పట్టించుకోలేదు. ఈనాటికీ యంత్రాంగంలో నిజాయితీ గల అధికారులు కొంతమంది ఉన్నారు. దొంగసారాను తయారుచేయడంలో, బూట్‌లెగ్గింగ్ చేయడంలో ఫలానా ఫలానా వారి సహాయసహకారాలున్నాయి. వారిమీద చర్యలు తీసుకొని దాని న్ అరికట్టమని నిజాయితీపరులైన అధికారులు ఎన్నిసార్లు మీకు నివేదికలను పంపినా మీరు పట్టించుకోకుండా వాటిని ప్రక్కకు పెట్టడం జరిగింది. ఈ వాస్తవం ప్రజానీకానికి తెలియజేయాలనే ఉద్దేశంతో విషయాలను వార్తాపత్రికలలో ప్రకటించడం జరిగింది. అదే సందర్భంలో మన శాసనసభ సమావేశాలుకూడా జరుగుతున్నాయి. శాసనసభలో ఆ విషయాన్ని ప్రస్తావనకు తీసుకువచ్చి దాన్ని రాజకీయంగా చేసుకోవడానికి మేము ప్రయత్నించలేదు. మేము ఒక్కటే మాట అన్నాం. ఏమండీ దీనిమూలంగా రాష్ట్ర ఖజానాకు రు.15 వందల నుంచి రెండువేల కోట్ల వరకు నష్టం వాటిల్లుతోంది. ఈ యిల్లీసిట్ లిక్కర్‌ను మార్కెట్‌లో బాహాటంగా అమ్ముతున్నారు. దీనికంతా అధికార పక్ష నాయకులు మద్దతును యిస్తున్నారు. ఆ చిట్టా ఏమిటి ఆ నివేదిక ఏమిటి, ఎవరెవరు అందులో వున్నారో బయటపెట్టమని మేము ముఖ్యమంత్రిగారిని అడిగితే, ఆయనకు వాస్తవాలు, రాష్ట్ర ప్రయోజనాలు పట్టవు. ముఖ్యమంత్రిగారు ఎప్పుడయినా ఎవరి మనస్సు నొప్పించరు. తాను ముఖ్యమంత్రిగా వుంటే చాలని అనుకుంటారు. నిజాయితీపరులైన అధికారులు ఒక చిట్టాను బయటపెడితే, ఎవరిపై కూడా చర్యలు తీసుకోకపోగా, వారిని పెద్ద మనుషులను చేసి ఢిల్లీకి పంపించడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రొహిబిషన్ విషయంలో ఏ ఏ కార్యక్రమాలు, దేనిక్కింద ఏమేమి చేస్తుందో వివరించినా, సామాన్య ప్రజలకు, ప్రత్యేకంగా మహిళలకు యిచ్చిన మాటమీద నిలబడలేక పోయింది. మద్యనిషేధం రాష్ట్రంలో అమలులో వున్నప్పటికీ, లేనప్పటికీ ఈ విధంగా చేయడం వల్ల అనేక అనర్థాలు చోటు చేసుకోవడమే గాకుండా, రాజకీయ పార్టీలన్నా, శాసనసభ్యులన్నా, ప్రజాప్రతినిధులన్నా సమాజంలో గౌరవం లేకుండా పోయింది. రాష్ట్ర ఖజానాకు ఎంతో నష్టం వాటిల్లుతోందనే మాట యిక్కడ నేను మరొకసారి మనవి చేస్తున్నాను.

ఇంకొక మాట యిప్పుడు ఉదాహరణగా చెబుతాను అధ్యక్షా. ఈ ఖజానా విషయంలో ఆడిట్ రిపోర్టులో కూడా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. రెవెన్యూ విషయాలకు వస్తే, అది ఎక్సైజ్‌గాని, లేదా అటవీశాఖకు సంబంధించినది గానీ, కమర్షియల్ ట్యాక్స్‌కు సంబంధించినది గాని, లేదా ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించినది గానీ, స్టాంప్స్ అండ్ డ్యూటీస్‌కు సంబంధించినది గానీ, దాదాపు రూ. 12 వందల కోట్లు ప్రజల వద్దనుంచి రావలసిన రెవెన్యూను ప్రభుత్వం నష్టపోయింది. ప్రభుత్వం నిర్లక్ష్యంవల్ల, ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ నష్టం జరిగిందనే విషయంలో రిపోర్టులో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రభుత్వ అసమర్థత వల్ల ఈ విషయంపై అనేకసార్లు నివేదికలు పంపించినా చర్యలు తీసుకోలేదు.

ఇక్కడ ఒక మాట చెబుతాను. ఐటీసీ ఆగ్రోటెక్ లిమిటెడ్ అన్నసంస్థ ఒక్కటి ఉంది. దీని ప్రాపర్టీ యాక్చువల్ వర్త్‌రూ.112 కోట్లు. దీన్ని రిడిస్ట్రిబ్యూషన్ వ్యాల్యూ తక్కువ చేసి రూ.13 కోట్లకు కుదించడం వల్ల రాష్ట్ర ఖజానాకు రూ.5 కోట్లు నష్టం జరిగింది. రిపోర్టు నా దగ్గర ఉంది. కె. భాస్కరరావు, డెప్యూటీ కలెక్టర్, ప్లానింగ్ స్క్వాడ్, కర్నూలు, కమీషనర్‌గార్కి ఒక రిపోర్టును పంపించారు.

i.e., vide Lr.No. FA/Kurnool/96, dated 27th March, 1997.

i.e.,"Subject: Conducting of Super Check on document No.829/96 of SRO/Kosagi/Kurnool Dist., of I.T.C., Agro Technology Limited - Submissison of a detailed reports with facts and circumstances-Regarding"

అందులో రాష్ట్రప్రభుత్వ ఖజానాకు పెద్ద ఎత్తున నష్టం వచ్చిందని వివరించడం జరిగింది. దీనికంటే మించి ఉదాహరణ అవసరం లేదు. యిపుడు దాన్ని మీకు పంపిస్తున్నాను. మీరు పరిశీలన చేయవలసిన అవసరం ఉంది.

(రిపోర్టు కాపీని గౌరవ ఉపసభాపతికి సమర్పించడం జరిగింది.)

స్టేపేరుదల విషయానికి వస్తే, యిరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాలలో ఈ రాష్ట్ర ప్రజలను నమ్మించడానికి, యిరిగేషన్ ప్రాజెక్టులను తొందరగా పూర్తిచేయడానికి ప్రయత్నిస్తున్నాం, మీరంతా సహకరించండని చాలా సందర్భాలలో చెప్పారు. దానికి మేము అన్ని సందర్భాలలో సహకరించడమేగాకుండా, ఏవాడు కూడా రాజకీయత లబ్ధికోసం ఆలోచించకుండా, ఏదయినా రాష్ట్రప్రజల ప్రయోజనాలకు కాపాడడానికేకదా అని మేము సహకరిస్తే, ఒక్క కొత్త ప్రాజెక్టు గాని, ఏ ప్రాజెక్టును గాని పూర్తిచేయలేదు. ఈ మూడు సంవత్సరాలలో ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకపోగా, అనాడు మేము ప్రతిపక్షంలో వున్నాం. మీరు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నారు. అందుకు మీరే బాధ్యులని యిపుడు అంటున్నారు. ప్రజలను తప్పుదారి పట్టించడానికి వారు ప్రయత్నిస్తున్నారు. 15 మాసాలు యునైటెడ్ ఫ్రంట్ అధికారంలో వున్నా, మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారంలో వుంటున్నా, యిరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిచేయడంలో నిర్లక్ష్యం చేశారు. అంతేగాకుండా బాండ్స్ రూపంలో డబ్బులను ప్రజలనుంచి వసూలు చేస్తున్నారు.

కర్నాటక ప్రభుత్వం అలమట్టి డ్యాంను నిర్మించతలపెట్టినప్పుడుగాని, డ్యాం ఎత్తును పెంచుతున్నప్పుడుగాని, కేంద్రంలో అధికారంలో వున్న యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థి దేవెగౌడగారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు, వారి నాయకత్వాన్ని సమర్థించారే తప్ప, ఆ అలమట్టి డ్యాం గురించి రాష్ట్రప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. అలమట్టి డ్యాం ఎత్తు పెంచడంవల్ల సేద్యపు నీటికి యిబ్బంది ఏర్పడడమేగాకుండా, త్రాగునీటికి, తవర్ జనరేషన్‌కు తీవ్రమయిన నష్టం ఏర్పడింది. భవిష్యత్తులో రాష్ట్రప్రజలు ఈ ప్రభుత్వాన్ని గాని, ఈ పార్టీని గాని క్షమించరని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. వాగారు,వసాగర్ కాల్వలను బాగుచేయండని డబ్బు కేటాయించడం జరిగినా, దాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవడం జరిగింది. రాయలసీమ ప్రాజెక్టులయిన తెలుగుగంగ

హంద్రీ-నీవా ప్రాజెక్టుల విషయంలో శ్రద్ధ చూపడం లేదని యిక్కడ నేను మనవిచేస్తున్నాను. తెలంగాణ ప్రాంతంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, ఫ్లడ్‌ఫ్లోకెనాల్ గాని, యితర ప్రాజెక్టు విషయంలో మీకు అవగాహన లోపమో, లేకపోతే పరిపాలనా దక్షత లేకపోవడం వల్లో మాకు అర్థం కావడం లేదుగాని, మీరు మూడు సంవత్సరాలనుంచి యిరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తున్నారనే విషయాన్ని యిక్కడ నేను మనవి చేస్తున్నాను.

1.50 మ. ఇరిగేషన్ విషయంలో నిర్లక్ష్యం చేశారని, వాటి గురించి మీరు ఏమి ప్రయత్నాలు చేయలేదని, నీటి తీరువాలో ప్రజలను చాలా ఇబ్బంది పెడుతున్నారని ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేయడానికి ప్రయత్నాలు చేయడం లేదని మనవిచేస్తున్నాను. రాయలసీమ, తెలంగాణా, కోస్తా, ఆంధ్రలో కొన్ని జిల్లాలలో ఇప్పటికే నీటిసమస్య తీవ్రంగా ఉందని, పశువులకు కూడ నీరు లేదని, త్రాగడానికి కూడ నీరు సరిగా లేదని, మరియు పంటలు పండించటానికి కరెంటు లేక రైతులు నానా యాతనలు పడుతున్నారని మనవిచేస్తున్నాను. ఆంధ్ర రాష్ట్ర రైతాంగానికి మీరు సేద్యపు నీరు సరిగా అందించే ప్రయత్నాలు చేయడం లేదని మీ బడ్జెట్ కేటాయింపులు చెప్పకనే చెబుతున్నాయి.

సంక్షేమ కార్యక్రమాల విషయానికి వస్తే అవి అంటే మీకు ఏమాత్రం పడడం లేదు. వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా వికలాంగులకు ఉపాధి కల్పించడానికి, వారికి ఆర్థికంగా పరిపుష్టి కల్పించడానికి అనాడు కాంగ్రెసు ప్రయత్నం చేస్తే ఈ రోజు మీరు వారికి ఆర్థికసహాయం చేయకపోగా, వారికి వచ్చే ఉద్యోగాలలో అవకాశాలు ఇవ్వలేక పోతున్నారు. ఆ కార్పొరేషన్ డబ్బు లేక వారంతా కొన్ని మాసాలనుండి ఇందిరా పార్కు దగ్గర టెంటువేసుకుని సమ్మెచేస్తూ ఉంటే మీరు పట్టించుకోవడం లేదు. కాని విజన్-2020 గురించి మాట్లాడుతున్నారని, ప్రజలవద్దకు వెళ్లినప్పుడు జన్మభూమి కార్యక్రమంలో మీరు వికలాంగుల గురించి వినలేదా? వికలాంగుల గురించి ఈ బడ్జెటులో చాలా తక్కువ కేటాయించారని చాలా బాధాకరంగా ఉందని తెలియజేస్తున్నాను.

గిరిజనుల హక్కులు - గిరిజన ప్రాంతాల ప్రజలు వారి అవసరాల గురించి యాక్ట్ 1/70 విషయంలో చాలా ఆందోళనతో, బాధతో ఉన్నారు. మనం ఈ శాసనసభలో చాలా సందర్భాలలో గిరిజనుల గురించి చర్చించుకుని, వారిని న్యాయం కలుగచేయాలని అనుకున్నాము. కొన్ని పర్యటనలలో వారికి జరిగిన అన్యాయం గురించి చెప్పారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రయత్నాలు చేయకపోగా, ఇక్కడెక్కడ కూడా వారి ప్రస్తావన చేయలేదు. ఇది చాలా బాధాకరమైన విషయం. గిరిజనులను నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పడానికి ఇంతకంటే ఉదాహరణ మరొకటి లేదు.

ముప్పై సంవత్సరాలనుంచి సంవత్సరానికి 30 రూపాయలు వృద్ధులకు, విడోస్‌కు, వికలాంగులకు పెన్షన్ ఇస్తూ ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దానిని 75/- రు.లకు పెంచింది. దానిని కొన్ని మాసాలుగా వారికి చెల్లించడంలేదు. వారికి రావాల్సిన డబ్బు అది. ఆ డబ్బు రాష్ట్రప్రభుత్వానికి కాదు. అది కేంద్రం ఇస్తున్నది. మీరు న్యాయంగా వారికి అందచేయడం లేదు. హైదరాబాదులో ఎమ్.ఆర్.ఓ. ఆఫీసుల దగ్గర వారు క్యూలు కట్టి ఉంటున్నారు. పుట్టిన ఆడపిల్లకు ఐదువేలు ఇస్తామని, ఎన్నికల సందర్భంగా అన్నారు. గర్భిణీ స్త్రీలకు కొంత ఆర్థికసహాయం చేయాలని

ఎన్· జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక పథకాన్ని పెట్టారు· ఆ విధంగా వారికి డబ్బు అందుతూ ఉండేది· మీరు ఆ పథకాన్ని కొన్ని రోజుల తరువాత పట్టించుకోక పోగా దానిని ప్రచారంలో మాత్రం వాడుకున్నారు· మీ హయాంలో సంక్షేమ కార్యక్రమాలు సరిగా అమలు జరగడంలేదు·

పరిశ్రమల విషయానికి వస్తే ఆంధ్రరాష్ట్రంలో నూతనంగా పరిశ్రమలు పెట్టడానికి ఆసక్తి ఉన్నవారికి, ఇతర రాష్ట్రాలవారు మనరాష్ట్రంలో పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వచ్చే వారికి, ఇతర దేశాలలో ఉన్నవారికి మనదేశంలో పరిశ్రమలు నెలకొల్పాలనే ఉద్దేశ్యం ఉన్నవారికి ప్రోత్సహకాలు కల్పించవలసింది పోయి, వారికి ఏ విధమైన ప్రోత్సాహం ఇవ్వడానికి మీరు చర్యలు తీసుకోవడం లేదు· రాష్ట్రప్రభుత్వ ఖజానాకు ఐదుకోట్ల రూపాయలు నష్టం కలిగింది· ఏ పారిశ్రామికవేత్త అయితే అలా చేశాడో అతనికే లాభం కలిగే విధంగా రాష్ట్రప్రభుత్వం వ్యవహరించింది· ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి కాని, నీటికొరత కాని, కరెంటుకోత కాని, పన్నుల విధింపు కాని చూసి ఏ పారిశ్రామికవేత్త, ఏ పరిశ్రమ పెట్టడానికి ముందుకు రావడం లేదు· మీ విధానంలో మార్పు రావాలి· ఎన్నికల సందర్భంగా మాటలు చెప్పడం తప్ప, వారితో ఫొటోలు దిగడం, సింగపూర్, లండన్ వెళ్లడం తప్ప ఏమిచేయడం లేదు·

ఆనాడు నిజాం కాలంలో రాష్ట్రప్రయోజనాలు కాపాడడానికి, ఉత్పత్తి పెంచడానికి ఆల్విన్ ఫ్యాక్టరీ పెడితే ఇప్పుడు దానిని మూసివేశారు· ఇదిన్యాయం కాదని అడిగాము· అదే విధంగా రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ మరియు నిన్న మొన్న చాలా కంపెనీలు మూసివేయాలని నిర్ణయం తీసుకున్నారు· మీరు తీసుకునే నిర్ణయాలు మంచివి కావు ఈ డిక్టేటర్‌షిప్ మంచిది కాదు· కార్మికులకు పని కల్పించేలా కర్మాగారాలను పెంచడానికి ప్రయత్నాలు చేయాలి కాని ఉన్న పరిశ్రమలను మూసివేసి, ఏదో రేటు ఆధారంగా ల్యాండ్ వాల్యూ పెరిగితే, ఆ భూములను మీ చుట్టపక్కాలకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలియ చేస్తున్నాను·

చేనేత పరిశ్రమల విషయంలో బడ్జెట్‌లో ఒక్కమాట కూడ లేదు· చేనేత కార్మికులుకాని వారిని ఆదుకోవడంలో కాని, మరమగ్గాల విషయంలో కాని, ఉత్పత్తి పెంచడంలో కాని, నేసిన బట్టలు గురించి కాని, ఆప్కో గురించి కాని, వాటి అధికారాల గురించి కాని లేనే లేదు· ఇక్కడ 15 పేజీల రిపోర్టు ఉంది· ఈ రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఎన్నో కార్యక్రమాలు చేయవలసిన అవసరం ఉంది· వీరికి కొత్త పనులలో మంచిగా తర్ఫీదు ఇచ్చి ఈ పరిశ్రమను పెంచవలసిన అవసరం ఉన్నది·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- స్పీకర్ సర్, నిజంగా మిమ్ములను అభినందించాలి· ప్రభుత్వ పరంగా ఆర్థిక శాఖామాత్యులు సుధీర్ఘ ఉపన్యాసం ప్రవేశపెట్టారు· దానికనుగుణంగా ప్రతిపక్షనాయకులైన కోదండరెడ్డిగారుకూడ బడ్జెటుపైన సుధీర్ఘమైన చర్చ చేసేందుకు అనుమతినిచ్చినందుకు కూడ మిమ్ములను అభినందిస్తున్నాను·

2.00 మ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నన్ను ఏమి చేయమంటారు? ఒక్కొక్కరు గంట, రెండు గంటలు మాట్లాడుతున్నారు. ప్లీజ్ కంక్లూడ్ చేయండి?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అనేక శాఖలకు సంబంధించిన పద్దులు ఉన్నాయి. సమయాభావం వల్ల వివరకు ఒక మాట చెపుతున్నాను. వైద్యం, ఆరోగ్యం విషయంలో యీ ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం చేసింది. చాలా అవకతవకలు ఉన్నాయి. మెడికల్ కాలేజీల విషయం - కొందరు విద్యార్థులు ఇప్పటివరకు ఎక్కడకి పోవాలో, ఎక్కడ చదవాలో తెలియని అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నారు. వైద్యం అందించే విషయంలో మండల స్థాయిలో హాస్పిటల్స్ సరిగా పనిచేయటం లేదు. చివరకు క్యాపిటల్ సిటీ అయిన హైదరాబాదులో కూడా ప్రభుత్వ హాస్పిటల్‌లో ఒక్క పేదవాడికి కూడా మందులు దొరకడం లేదు. సదుపాయాలు లేవు. అనేక విషయాల్లో వైద్యం ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేస్తుంది యీ ప్రభుత్వం అన్నమాట యీ సందర్భంగా మనవిచేస్తున్నాను. అధ్యక్ష, చివరగా, విద్యారంగంలో విద్యార్థులు అల్లాడుతున్నారు. వారికి అర్థం కావడం లేదు. తల్లిదండ్రులకు అర్థం కావడం లేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కంక్లూడ్....

శ్రీ ఎం. కోదండరెడ్డి:- విద్యారంగంలో అనేక మార్పులు చేసి ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఈ పెనుమార్పులు వల్ల విద్యార్థుల్లోగాని, లేకపోతే తల్లిదండ్రుల్లోగాని అనేకమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీని విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని ఎక్కడా అవలంభించడం లేదు. లేకేజీల వల్ల ఇబ్బందులు పడుతున్నారు. హెల్తకాఫ్టరీలో పరీక్షాపత్రాలు చేరవేస్తున్నారు. ఇట్లాంటివి అన్ని కూడా చేయకుండా షీరుచేసిన ఒక గంట 43 నిమిషాల 74 పేజీల ప్రసంగంలో పసలేదు. ప్రజా ఉపయోగం లేని నిస్సారమైన బడ్జెట్ ప్రజలకు అందించారు. విజన్-2020 గాని, లేక మీరు ఏ విధంగా అయితే మొన్న మధ్యంతరం ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా బడ్జెట్ లేదు. ఆ తీర్పువల్ల మీకు బడ్జెట్ ప్రవేశపెట్టే నైతిక హక్కు లేదని మేము మొదలే చెప్పాము. ప్రజల దగ్గరికి పోయి, ప్రజలతీర్పు పొందడం తప్పిస్తే మరొక మార్గం లేదని యీ సందర్భంగా యీ ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాను. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు లేకుండా మీరు బడ్జెట్‌లో 'మసిబూసి మారేడు కాయ'ను చేసే ప్రయత్నం చేశారు. కాని మరొకరకంగా ప్రజలపై పన్నులు వేసే ప్రయత్నం చేశారు. మీరు ఒక్క క్షణంలో కూడా అధికారంలో వుండడానికి అధికారం లేదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker:- The House is adjourned to meet again tomorrow at 9.00 A.M.

(The House then adjourned at 2.03 P.M. to meet again on Tuesday, the 24th March, 1998 at 9.00 A.M.)

పేజీ నెం.

7. సభా సమక్షములో ఉంచిన పత్రములు ..510

8. గిరిజన సంక్షేమ సమితి నివేదిక సమర్పణ. ..510

9. ప్రకటన:

కోత తీర్మానముల ప్రతిపాదన గురించి. ..511

10. రూలు-304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము ప్రకాశంజిల్లా, కందుకూరులో జరిగిన దహనకాండ, లూటీల గురించి. .. 511

11. 1998-99 సంవత్సరము బడ్జెట్‌పై సాధారణ చర్చ (మొదటి రోజు) .. 528

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."